




www.voodayam.com

Estd :1999

# వుదయం

శుక్రవారం, నవంబర్ 28 , 2025 | గుంటూరు | సంపుటి : 12 | సంచిక : 278 | వెల : రూ. 3.00 | పేజీలు : 12

VOODAYAM TELUGU DAILY

/VOODAYAM

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal







## విద్యార్థుల మాక్ అసెంబ్లీ చూసి జగన్ నేర్చుకోవాలి

- మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు



వుదయం, అమరావతి

విద్యార్థుల మాక్ అసెంబ్లీలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడుహితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తుచేశారు. కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి సభ నడిపిన విషయం తెలిసిందే.

## డీకే సీఎం అయినా.. ఇష్టమే..



సిద్ధరామయ్య సన్నిహితుడు,
కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర కీలక వ్యాఖ్యలు
నాక్కూ డ ముఖ్యమంత్రి అవ్వాలనే ఆకాంక్ష ఉంది

బెంగళూరు

కర్ణాటక లో 'సీఎం మార్పు'పై పోరు ఇంకా కొనసాగుతుంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు అత్యంత సన్నిహితుడు, కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర కీలక వ్యాఖ్యలు చేశారు. నాయకత్వ మార్పునకు అధిష్ఠానం అంగీకరించిన క్రమంలో.. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సీఎం అయ్యేందుకు తాను పూర్తిగా మద్దతిస్తానని తెలిపారు. ఓ మీడియాతో మాట్లాడుతూ పరమేశ్వర ఈ వ్యాఖ్యలు చేశారు. 'సీఎం ఆకాంక్షల గురించి ఎవరైనా అడిగితే.. నేను రేసులో ఉన్నానని చెబుతుంటా. కానీ, అధికార మార్పిడి జరిగి.. డీకేకు సీఎం బాధ్యతలు అప్పగించినా మేము దానికి అంగీకరిస్తాం' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా తనకు కూడా ముఖ్యమంత్రి అవ్వాలనే ఆకాంక్ష ఉందన్నారు. పార్టీ కోసం తాను చేసిన కృషి గురించి హైకమాండ్‌కు పూర్తిగా తెలుసని, తుది నిర్ణయం వారిదేనన్నారు. ఆ క్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కర్ణాటక సీఎం పదవికి తగిన వ్యక్తి అన్నారు. అయితే, సిద్ధూ, డీకేల మధ్య ఎలాంటి ఒప్పందం జరిగిందనే విషయం తనకు తెలియదన్నారు.

రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ఇంకా తెరపడలేదు. సీఎం సీటు కోసం సిద్ధూ, డీకేల మధ్య కోల్డ్‌వార్ కొనసాగుతుంది. ఈ క్రమంలో సిద్ధూ శిబిరం నుంచి ఇలాంటి ఓ ప్రకటన రావడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాగా.. ఈ సమస్యను పరిష్కరించేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రంగంలోకి దిగారు. త్వరలోనే అధిష్ఠానం దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి.



## రాబోయే రోజులు మనవే

- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ • ముగిసిన పులివెందుల పర్యటన | 12

## మొక్కజొన్న రైతుల కోసం ప్రత్యేక చర్యలు



మంత్రి అచ్చెన్నాయుడు

12లో..

## పౌరసత్వానికి ఆధార్ అధికారికం కాదు

చొరబాటు దారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన

**చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే.. వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా? అని ప్రశ్నించింది. ఓటర్ల జాబితాలకు ప్రత్యేకసమగ్ర సవరణ (సర్)పై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.**

వుదయం, ఢిల్లీ



తమిళ నాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లలో 'సర్' కసరత్తుపై ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయాన్నిసవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చి ధర్మాసనం గురువారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా పౌరసత్వానికి ఆధార్ ప్రూఫ్ కాదని స్పష్టం చేసింది. 'ఆధార్ సామాజిక సంక్షేమ ప్రయోజనాలు అందరికీ చేరేలా చూసుకోవడానికి ఏర్పాటు చేసింది మాత్రమే. రేషన్ కోసం ఆధార్ పొందిన వ్యక్తిని.. ఓటర్‌ను చేయాలా? విదేశాలకు చెందినవారు ఇక్కడ కార్మికుడిగా పనిచేస్తే.. వారికి కూడా ఓటు హక్కు కల్పించాలా?' అని ధర్మాసనం ప్రశ్నించింది. ఓటరు నమోదు ఫారం–6లో పేర్కొన్న వివరాలు సరైనవో, కావో నిర్ధరించుకునే అధికారం ఈసీకి ఉందని తేల్చి చెప్పింది. కొంతమంది పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. సర్ ప్రక్రియ సాధారణ పౌరులపై రాజ్యాంగ విరుద్ధమైన భారాన్ని మోపుతుందన్నారు. వారిలో అనేక మంది నిరక్షరాస్యులు ఉన్నారన్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్రజాస్వామ్యాన్ని ప్రభావితం చేస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇక, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్‌లో సర్ నిర్వహించడాన్ని ప్రత్యేకంగా సవాల్ చేసిన పిటిషన్ల విచారణకు సుప్రీం షెడ్యూల్ చేసింది. డిసెంబరు 1లోపు వీటిపై స్పందన తెలియజేయాలని ఈసీని కోరింది.



- మంత్రి కందుల దుర్గేష్
- తాడిపర్రులో 'రైతన్నా మీ కోసం'

## రైతన్నా మేమున్నాం..

నిడదవోలు, వుదయం ప్రతినిధి

అన్నదాతల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.నవంబర్ 24 నుండి డిసెంబర్ 2 వరకు ప్రభుత్వం రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ శనివారం నిడదవోలు నియోజకవర్గంలోని తాడిపర్రు గ్రామానికి వెళ్లి అన్నదాతలను స్వయంగా కలిశారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రైతులతో కలిసి పాల్గొన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుకున్నారు. అన్నదాతలకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో సాంకేతికత, ఆహార శుద్ధి, ప్రభుత్వ మద్దతు, పాడి రైతులకు అండ, ప్రకృతి సేద్యం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పటిష్టమైన పంచ సూత్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ– పీఎం కిసాన్ క్రింద అందిస్తున్న ఆర్థిక సాయం, ధాన్యం సేకరించిన 4 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ, గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు విడుదల, ప్రకృతి విపత్తులకు..

మిగతా 12లో..

## దేవతల రాజధాని ఎలా ఉంటుందో.. అదే నమూనాతో ఏపీ రాజధాని

అమరావతిలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు భూమిపూజ

అమరావతిలోని వెంకటపాలెంలో వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణకు సీఎం చంద్రబాబు గురువారం భూమిపూజ చేశారు. రూ.260 కోట్లతో రెండు దశల్లో పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాకారం, మహారాజగోపురం, ఆంజనేయస్వామి ఆలయాలు నిర్మించనున్నారు. మాడవీధులు, అన్నదాన కాంప్లెక్స్ నిర్మాణాలకు సీఎం శంకుస్థాపన చేశారు.

వుదయం, అమరావతి

దేవతల రాజధాని ఎలా ఉంటుందో.. అదే నమూనాతో ఏపీ రాజధాని అమరావతి ఉంటుందని సీఎం చంద్రబాబు అన్నారు. రాజధాని కోసం రైతులు 33వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారని, పవిత్ర కార్యక్రమానికి రైతులు సహకరించారని అభినందించారు. మొదటి దశలో రూ.140 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో రూ.92 కోట్లతో ఆలయం చుట్టూ ప్రాకారాన్ని నిర్మిస్తారు. రూ.48 కోట్లతో ఏడంతస్తుల మహారాజగోపురం, ఆర్జిత సేవా మండపం, వాహన మండపం, రథ మండపం, పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహం, పుష్కరిణి, కట్ స్టోన్ ఫ్లోరింగ్ నిర్మిస్తారు. రెండో దశలో శ్రీవారి ఆలయ మాడ వీధులు, అప్రోచ్‌రోడ్డు, అన్నదానం కాంప్లెక్స్, యాత్రికులకు విశ్రాంతి భవనం, అర్చకులు, సిబ్బంది క్వార్టర్స్, రెస్ట్ హౌస్, పరిపాలన భవనం, ధ్యాన మందిరం, వాహనాల పార్కింగ్ వంటి పనుల్ని చేపడతారు. వీటికి రూ.120 కోట్ల వ్యయం కానుంది. 2014–19 మధ్య తెదేపా ప్రభుత్వం శ్రీవారి ఆలయాన్ని రూ. 185 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయగా 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా.. దానిని రూ.36 కోట్లకు కుదించిం ది. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి.. ఆలయాన్ని 2014–19 నాటి ప్రణాళికను మించి సకల హంగులతో అభివృద్ధి చేసేందుకు అడుగు ముందుకేసింది.





- డిఫాల్ట్ బెయిల్‌ను రద్దు చేసిన హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు లొంగిపోవాల్సిన అవసరం లేదని వెల్లడి
- నిందితులను కస్టడీలో ఉంచి ఏం సాధిస్తారని ప్రశ్నించిన ధర్మాసనం
- కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వానికి నోటీసులు

## ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు సుప్రీంలో ఊరట

అమరావతి, వుదయం ప్రతినిధి :

ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న కె ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. వారికి ట్రయల్ కోర్టు మంజూరు చేసిన డిఫాల్ట్ బెయిల్‌ను ఏపీ హైకోర్టు.. మిగతా 12లో..



## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం

- ప్రజా ఆరోగ్యం కోసం జగన్ ఎంతో తపించారు
- అందుకే మెడికల్ కాలేజీల తీసుకొచ్చారు..
- వాటిని చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని ప్లాన్
- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

వుదయం, తాడేపల్లి :

ప్రజా ఆరోగ్యం కోసం వైఎస్ జగన్ ఎంతో తపించి మెడికల్ కాలేజీల తీసుకొస్తే.. వాటిని చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టాలని చూస్తున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ బొత్స నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ బృందం గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం తాడేపల్లి పార్టీ కేంద్రకార్యాలయంలో బొత్స ఈ అంశంపై మాట్లాడారు. కోవిడ్ సమయంలో అనేక ఇబ్బందులు పడ్డాం. జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలనే ఆలోచనతో ముందుకు వెళ్లాం. పేదలకు మేలు జరగాలనే వైఎస్ జగన్ మెడికల్ కాలేజీలు తీసుకొచ్చారు. వైద్య రంగాన్ని వైఎస్ జగన్ అభివృద్ధి చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం వైద్య రంగానికి నిధులు కేటాయించారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజా సమస్యలపై పోరాడుతున్నాం. చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కాలేజీలను పెట్టాలని చూస్తున్నారు. ఐదు కాలేజీలు మా హయాంలో పూర్తయ్యాయి. మిగతావి క్రమబద్ధంగా పనులు జరుగుతున్నాయి. జగన్‌కు మంచి పేరు రాకూడదనే ప్రైవేటీకరణకు వెళ్తున్నారు. అవి పూర్తయితే జగన్‌కు పేరు వస్తుందని కూటమి ప్రభుత్వం కుట్ర పన్నింది.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నాం. అన్ని ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్య వాదులు మద్దతు తెలుపుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మెడికల్ కాలేజీలు ప్రైవేట్ వాళ్ల చేతుల్లో ఉండకూడదు. అన్ని విషయాలు గవర్నర్‌కు వివరించాం. దీనిపై ఒక కమిటీని పంపించి ర్యాండమ్ చెకింగ్ చేయమని కోరాం. ప్రైవేట్ వాళ్లు ప్రజలకు ఎందుకు సేవ చేస్తారు?. లాభాపేక్షతో వ్యాపారం చేస్తే ప్రజల పరిస్థితి ఏంటి?. పేద పిల్లలు వైద్య విద్యని ఎలా చదవగలరు?. పీపీపీని..

మిగతా 12లో..

## డిజిటల్ ముఠా గుట్టురట్టు

- 13 మంది అరెస్టు
- రూ.78 లక్షలను కాజేసిన నేరగాళ్లు
- రూ.42 లక్షలు రికవరీ
- బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.19 లక్షలు స్థంభింపజేసిన అధికారులు

వుదయం, భీమవరం

పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నామ్ నయీమ్ అస్మి




అంతర్జాతీయ డిజిటల్ అరెస్టు ముఠా గుట్టును భీమవరం పోలీసులు రట్టు చేశారు. ఇటీవల విశ్రాంత ప్రొఫెసర్ శర్మ నుంచి సైబర్ నేరగాళ్లు రూ.78 లక్షలు దోచుకున్నారు. సిమ్ కార్డు వచ్చిందని, సీబీఐ అధికారులమంటూ ఆయనకు ఫోన్ చేశారు. సిమ్ కార్డులో తేడా ఉందని తాము సరిచేస్తామని పేర్కొన్నారు. అనంతరం డిజిటల్ అరెస్టు చేస్తున్నట్లు బెదిరించారు. ఈక్రమంలో శర్మ ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలను ముఠాకు తెలిపారు. 13 రోజుల వ్యవధిలో ఆయన ఖాతాలో ఉన్న రూ.78 లక్షలను నేరగాళ్లు కాజేశారు. దీంతో బాధితుడు క్రైమ్ బ్రాంచ్ పోలీసులను ఆశ్రయించాడు. భీమవరం రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 7 బృందాలుగా వేట మొదలుపెట్టారు. మొత్తం 14 మందిని నిందితులుగా గుర్తించి 13 మందిని అరెస్టు చేశారు. ముంబయికి చెందిన ప్రధాన సూత్రధారి రహాతే జె నయన్ పరారీలో ఉన్నాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నామ్ నయీమ్ అస్మి వెల్లడించారు. ఇలాంటి కేసుల్లో బాధితులు ఎక్కువగా విశ్రాంత ఉద్యోగులు, ఒంటరి వాళ్లే ఉంటున్నారని చెప్పారు. బాధితుడికి బెంగుళూరు నుంచి సిమ్ కార్డు పేరుతో ఫోన్ వచ్చిందని చెప్పారు. " 14 మంది నిందితుల్లో ఏడుగురు గతంలో కంబోడియా దేశంలో పనిచేశారు. రూ.78 లక్షల్లో రూ.42 లక్షలు రికవరీ చేశాం. వివిధ బ్యాంకు ఖాతాల్లో ఉన్న రూ.19 లక్షలు ఫ్రీజ్ చేశాం. ఇలాంటి కేసుల్లో ఇంత మొత్తంలో నగదు రికవరీ చేయడం ఇదే మొదటిసారి. నిందితులు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో ఉన్నారు. వీరిలో కొంతమంది టెకీలు సైతం ఉన్నారు. ఒకరు ప్రముఖ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. డిజిటల్ అరెస్టు అంటూ ఏదీ ఉండదు. డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్లు వస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలి" అని ఎస్పీ తెలిపారు.

## ఎట్టకేలకు ఊరట

- 2015 గ్రూప్–2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట
- ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నపుడు
- పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమే..తేల్చిచెప్పిన కోర్టు

వుదయం, హైదరాబాద్

తెలంగాణలో 2015 గ్రూప్–2 ర్యాంకర్లకు హైకోర్టులో ఊరట లభించింది. గ్రూప్–2పై సింగిల్ బెంచ్ ఉత్తర్వులను సీజే ధర్మాసనం సస్పెండ్ చేసింది. ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సింగిల్ బెంచ్ తీర్పును టీజీపీఎస్సీ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేయగా.. విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2015–16 గ్రూప్–2ను రద్దు చేస్తూ ఇటీవల హైకోర్టు సంచలన తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. నాటి ఎంపిక జాబితాను కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం, తుడిపివేతలున్న పార్ట్–బి పత్రాలను పునర్ మూల్యాంకనం చేయడం చెల్లదని పేర్కొంది. హైకోర్టు తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేదని తేల్చి చెప్పింది. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నపుడు వాటిని పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేనని తేల్చి చెప్పింది. 2019 అక్టోబరు 24న ఇచ్చిన ఫలితాలు ఏకపక్షమని, చట్టవిరుద్ధమని వాటిని రద్దు చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులు, హైకోర్టు తీర్పునకు అనుగుణంగా తిరిగి మూల్యాంకనం నిర్వహించి అర్హుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని, ఈ ప్రక్రియను 8 వారాల్లో పూర్తి చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది.



## ఇమ్రాన్ ఖాన్ క్షేమం

పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు.. | 12

మృతి వార్తలను ఖండించిన జైలు అధికారులు

# అంది వచ్చిన అవకాశాలతో అభివృద్ధి దిశగా దివ్యాంగులు

♦ కలెక్టర్ చడలవాడ నాగరాణి



భీమవరం,నవంబర్ 27 (వృదయం ప్రతినిధి): దివ్యాంగులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుకు రావాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి తెలిపారు. డిసెంబర్ 3న జరగనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా, జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో డిఎన్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో గురువారం పారా క్రీడల పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ అవగాహన నడకను ప్రారంభించి, బధిర విద్యార్థులతో కలిసి ముందుకు సాగారు. అనంతరం క్రికెట్ ఆడుతూ విద్యార్థులను ప్రోత్సహించారు. బ్యాటింగ్, బౌలింగ్ చేసారు. నాగరాణి మాట్లాడుతూ దివ్యాంగులు ఏ రంగంలోనైనా తక్కువతనంగా భావించకూడదన్నారు. మీరు ఇతరుల కంటే ఎక్కువ సామర్థ్యం కలిగివుంటారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాల ద్వారా దివ్యాంగుల అభివృద్ధికి సహాయం చేస్తున్నాయని తెలిపారు. పారా క్రీడల లక్ష్యం దివ్యాంగుల హక్కులు, శ్రేయస్సును ప్రచారం చేయడం, సమాజంలో సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడం కాగా పోటీలలో బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్, క్రికెట్, 100 మీటర్ల పరుగు, షాట్ పుట్ ఉన్నాయి. వివిధ బధిర పాఠశాలల నుండి సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎం.మోహన్ దాస్, డిఎన్ఆర్ కళాశాల విసీ గోకరాజు పాండురంగరాజు, సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ, రామకృష్ణంరాజు, పిడి బి.వి నరసింహారాజు, పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.

# సంఘటన్ సుజన్ అభియాన్ కమిటీ జిల్లా పర్యటన ప్రారంభం




మైదుకూరు, నవంబర్ 27, (వృదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం సరైన నాయకత్వం కలిగిన డిసిసి అధ్యక్షులను ఎన్నుకోవడానికి సంఘటన్ సుజన్ అభియాన్ కమిటీ జిల్లా కు రావడం జరిగింది . జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి సరైన నాయకత్వాన్ని ఎన్నుకుంటారు . ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ కన్యాకుమారి పార్లమెంటు సభ్యులు విజయ్ వసంత్ గారి ఆధ్వర్యంలో జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ కమిటీలో ఏపీసీసీ నుండి లీగల్ చైర్మన్ సోమశేఖర్, ఉపాధ్యక్షులు నరసింహులు సభ్యులు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు అనగా మైదుకూరులో కడప రోడ్లో ఉన్న షాదీఖానా లో సమావేశం నిర్వహించడం అయినది. ఏఐసీసీ అబ్జర్వర్ కన్యాకుమారి పార్లమెంట్ సభ్యులు విజయ్ వసంత్ గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది రాజ్యాంగం ప్రసాదించిన హక్కులను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ సారథంలోనే సాధ్యమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు విజయ జ్యోతి పాల్గొన్నారు. డిసిసి మాజీ అధ్యక్షులు జి శ్రీరాములు మరియు అన్ని మండలాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపండి

– డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఆది శేషారెడ్డి



చాపాడు, నవంబర్ 27,(వృదయం ప్రతినిధి) :చాపాడు మండలంలోని మండల వ్యవసాయ శాఖాధికారి ఆధ్వర్యంలో జరుగుతున్న రైతన్న – మీకోసం కార్యక్రమంలో భాగంగా గురువారం అల్లాడుపల్లి గ్రామంలో జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.అది శేషారెడ్డి మరియు చాపాడు ఎంపీడీఓ వీరకిశోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డ్వామా పీడీ మాట్లాడుతూ రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తద్వారా నేల ఆరోగ్యమే కాకుండా సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుందన్నారు , పంట మార్పిడి చేపడుతూ డిమాండ్ ఆధారిత పంటల వైపు మొగ్గు చూపాలని , ఎప్పటికప్పుడు వ్యవసాయంలో నూతన విధానాలు అవలంబిస్తూ రైతులు అభివృద్ధి చెందాలని, విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని రైతులకు సూచించారు. మండల వ్యవసాయ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతుల కోసం ఏపిఏఐఎంఎస్ ఫార్మర్ యాప్ తీసుకురావడం జరిగిందని అందులో పొందుపరిచిన సేవల గురించి వివరించి. వాటి వాడకం గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.రానున్న ఐదు సంవత్సరాలలో వ్యవసాయ కార్యచరణ అమలు చేయుటకు ప్రభుత్వ చేపట్టుతున్న ఐదు విధానాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ మరియు ప్రభుత్వం నుంచి మద్దతు గురించి వివరించడం జరిగింది. ఎంపీడీఓ వీరకిశోర్ మాట్లాడుతూ ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ పథకం కింద 100% ఉచితంగా పండ్లతోటల పెంపకం పథకాన్ని చిన్న,సన్న కారు రైతులు ఉపయోగించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి.విమాత, పంచాయతీ సెక్రెటరీ లక్ష్మీప్రసన్న, గ్రామ రెవెన్యూ అధికారులు రాజ్ కుమార్ మరియు రైతులు పాల్గొన్నారు.

# టిడ్కో లబ్ధిదారులకు ఫైనాన్స్ ద్వారా లోన్ మేళా

– కమిషనర్ శ్రావణ్ కుమార్



కావలి ,నవంబర్ 27 (వృదయం ప్రతినిధి): కావలి మద్దూరుపాడు టిడ్కో లబ్ధిదారులకు ఈజీ హెూం ఫైనాన్స్ ద్వారా లోన్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. నెల్లూరు జిల్లా కావలి మున్సిపాలిటీ పరిధిలోని టిట్కో లబ్ధిదారులకు ఈజీ హెూం ఫైనాన్స్ ద్వారా లోన్ మేళా నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ గురువారం తెలిపారు. సిబిల్, వయస్సు పైబడిన వారు, తదితర కారణాల వలన బ్యాంకు వారు రుణ మంజూరుకు నిరాకరించగా వారి సొంత ఇల్లు కల నెరవేర్చుకోలేని వారికోసం కూటమి ప్రభుత్వం ఈజీ హెూం ఫైనాన్స్ ద్వారా రుణ మంజూరు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయానికి రాని లబ్ధిదారులు కోసం, 29వ తేదీ శనివారం తిరిగి లోన్ మేళ నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. కనుక లబ్ధిదారులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, ఏటీఎం కార్డు, ఒరిజినల్ ఇంటి పట్టా, అలాగే తమ కుటుంబ సభ్యులలో ఒకరిని సంయుక్త లబ్ధిదారునిగా చేర్చి, వారి ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పుస్తకము, తీసుకొని రావలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు కమిషనర్ జి శ్రావణ్ కుమార్, డి సి ఓ రామ సుబ్బారావు, ఈజీ హెూమ్ ఫైనాన్స్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, సీఎం భారతి, సి.ఓ లు కొండయ్య, విజయ ప్రతాప్, అరుణకుమారి, ప్రసన్న, సునీత, సి ఎల్ టి సి జనార్ధన్, ఆర్పిలు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధునికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ అంత్యక్రియలు



ప్రొద్దుటూరు, నవంబర్ 27, (వృదయం ప్రతినిధి):స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు మల్లెల నారాయణ అనే వృద్ధుడు మరణించగా అంతిమ సంస్కరణలు చేయుడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, కృప అగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటలక్షుమ్మ, సుమన్ బాబు, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

సీఐ రమణా రెడ్డి



మైదుకూరు, నవంబర్ 27, (వృదయం ప్రతినిధి): మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మైదుకూరు అర్బన్ సిఐ కె.రమణారెడ్డి తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు డీఎస్పీ జి. రాజేంద్ర ప్రసాద్ పర్యవేక్షణలో మైదుకూరు పట్టణం లోని ఎంపీడీవో ఆఫీస్ నందు గల వెలుగు కార్యాలయం నందు మండల మహిళా సమాఖ్య సంఘాల లీడర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత కోసం ప్రభుత్వం, పోలీసులు చేయబడుతున్న కార్యక్రమాలు, హెల్ప్ లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాయల్ కాపునాడు రాయలసీమ జిల్లాల ప్రధానకార్యదర్శిగా

ప్రొద్దుటూరు వాసి అంగదాల పవన్ కుమార్



ప్రొద్దుటూరు, నవంబర్ 27, (వృదయం ప్రతినిధి): రాయల్ కాపునాడు రాయలసీమ జిల్లాల ప్రధాన కార్యదర్శిగా ప్రొద్దుటూరు వాసి అంగదాల పవన్ కుమార్ నియమితులయ్యారు. రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు ఆయనను అధికారికంగా నియమించారు. తనను రాయల్ రాష్ట్ర కాపునాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షుగా నియమించినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాయల్ కాపునాడు రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు అంగదాల పవన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనను రాయలసీమ జిల్లాల రాయల్ కాపునాడు అధ్యక్షులుగా నియమించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే రాయలసీమ బలిజ సంఘ నాయకులు మరియు కులస్తులను ప్రత్యక్షంగా కలిసి వారి సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని వివరించారు. తనకు ఇచ్చిన ఈగొప్ప బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ సందర్భంగా తనకు ఈబాధ్యతలు అప్పగించడానికి కృషిచేయిన రాయల్ కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు గంగల వీరాంజనేయులు, యూత్ అధ్యక్షుడు కావలి కృష్ణతేజ, రాయలసీమ జిల్లాల యూత్ అధ్యక్షుడు రాచనేని మధు, వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షుడు ఆకుల రవికుమార్, నంద్యాల బలిజ సంఘం యూత్ నాయకుడు జగన్ ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పదవి రావడానికి కృషి చేసిన అన్ని బలిజ సంఘ నాయకులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# వెంకుపల్లె లో ఎస్ బి ఐ- నేచర్ సంస్థ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన శిబిరం



దువ్వూరు, నవంబర్ 27, (వృదయం ప్రతినిధి)ఎస్ బి ఐ- నేచర్ సంస్థ ఆధ్వర్యంలో వెంకుపల్లె గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఆరోగ్య అవగాహన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పిల్లలు, తల్లిదండ్రులు, యువత, వృద్ధులు సహా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈశిబిరంలో ముఖ్యంగా షుగర్ (మధుమేహం), బీపీ (హైపర్‌టెన్షన్)వంటి జీవనశైలి వ్యాధుల కారణాలు, లక్షణాలు, నివారణా చర్యలు, సమయానికి పరీక్షలు చేయించుకోవడం ఎంత అవసరమో విపులంగా వివరించారు మరియూ సరైన ఆహారపు అలవాట్లు, రోజువారీ శారీరక వ్యాయామం, ఉప్పు, చక్కెర పరిమితి, అధిక బరువు తగ్గించుకోవడం వంటి ఆరోగ్య నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పిల్లలకు ప్రత్యేకంగా వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు కడుక్కోవడం, పళ్ళ సంరక్షణ, శుభ్రమైన నీటి ప్రాముఖ్యత, సమయానికి టీకాలు వంటి ఆరోగ్య జాగ్రత్తలపై మార్గదర్శకాలు అందించబడింది. గ్రామ ప్రజలు శిబిరానికి చక్కని స్పందన చూపడం, చర్చల్లో చురుకుగా పాల్గొనడం ప్రశంసనీయమైన విషయం. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ తరుపున కె. బంగారు బాబు, డాక్టర్. కే ఆర్. ప్రభంజన్ ,ఫార్మసిస్ట్ ఎస్. మహేశ్వరి ,ల్యాబ్ టెక్నీషియన్ ఎస్. గౌస్ మొహిద్దిన్ ,స్టాఫ్ నర్స్ పి. దీప్తి, వెహికల్ ఆపరేటర్ మహబూబ్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

## 2029 లో వైకాపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం

## వైకాపా మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షులు వల్లంభాయి హృషికశవరెడ్డి



జమ్మలమడుగు, నవంబర్ 27, (వృదయం ప్రతినిధి): కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని వైకాపా మున్సిపల్ విభాగం జిల్లా అధ్యక్షులు వల్లంభాయి హృషికశవరెడ్డి పేర్కొన్నారు. గురువారం పులివెందులలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లను హృదయపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హృషికశవరెడ్డి మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను కూటమి ప్రభుత్వం అవలంబిస్తుందని కార్మికులందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామన్నారు. నవరత్నాల ద్వారా ఎంతో మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కల్పించిందన్నారు. అధికారమే పరమావధిగా కూటమి ప్రభుత్వం భావించి ప్రజలకు ఎన్నో నెరవేర్చలేని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఎప్పుడు అందిస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. కడప జిల్లాలో జరిగిన మహానాడు వేదికగా చంద్రబాబు నాయుడు ఉక్కు కర్మాగారం పనులు ప్రారంభిస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారా తప్ప ఆచరణ ఎక్కడ ఉక్కు కర్మాగారం నిర్మాణం పనులు చేపట్టలేదన్నారు. కడప జిల్లా అభివృద్ధి పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రద్ధ చూపడం లేదని వాపోయారు. కార్మికులు, కర్షకులు, రైతులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని తెలిపారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎంతో బలపడ్డారని కానీ చంద్రబాబు నాయుడు మాటలను నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. 2029 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పట్టము కట్టేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రైతన్న మీకోసం కార్యక్రమంలో ఏ ఈ ఓ హరి శిల్ప



లింగాల, నవంబర్ 27,(వృదయం ప్రతినిధి): లింగాల మండలంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రారంభించబడింది.కోమనూతల ఆర్బికే పరిధిలోని తాత్రెడ్డి పల్లె గ్రామం, మరియు కే చెర్లోపల్లి గ్రామం లో హరి శిల్ప రైతులతో మాట్లాడుతూ ఏడి ప్రభాకర్ రెడ్డి మరియు ఏవో రమేష్ వారి సహకారాలతో రైతుల వద్దకే వచ్చి రైతులకు అర్థమయ్యేలా వివరించడానికి నవంబర్ 24 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతన్న మీకోసం వారోత్సవాలు జరుగుతున్నాయి. అని ఆమె రైతులకు వివరించారు.రైతులకు అవగాహన కల్పిస్తున్నారు ప్రతి రైతు పదేపదే ఒకే పంట వేయకుండా పంటల మార్పిడి చేయడం వల్ల రైతులకు ఎన్నో లాభాలు చేకూరుతాయని లాభదాయకమైన పంటలను సాగు చేయడంపై దృష్టి పెట్టాలి. అని ఆమె వారికి వివరించారు.వ్యవసాయం ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలి.ఆధునిక సాంకేతికత మోడరన్ టెక్నాలజీ ఆధునిక సాంకేతికతను ఉపయోగించి సాగును మెరుగుపరచుకోవాలి అని రైతులకు వివరించారు. అలాగే రైతులతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమం రైతులకు వ్యవసాయంలో ఎదురవుతున్న సమస్యలను చర్చించడానికి మరియు పరిష్కారాలను కనుగొనడానికి ఒక వేదికను అందిస్తుంది. డిసెంబర్ 3న రైతు సేవా కేంద్రాల వద్ద ప్రత్యేక వర్క్‌షాప్‌లు నిర్వహించబడతాయి. వీఆర్వో మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా రైతులను ఆర్థికంగా ఆదుకోవడానికి రైతన్న మీకోసం అనే కార్యక్రమం ప్రారంభించబడింది. అని ఆయన అన్నారు. రైతుల వద్దకే వచ్చి రైతులకు అర్థమయ్యేలా వివరించడానికి నవంబర్ 24 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా వారోత్సవాలు జరుగుతున్నాయి. ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ వలి భాషా,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఐ సి ఆర్ పి లు హరిత, నాగేంద్రమ్మ, శోభ,ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# హనుమంతుని అనుగ్రహంతో గ్రామం సుభిక్షం

♦ పంచముఖ ఆంజనేయ స్వామి ప్రతిష్టా మహెూత్సవంలో

♦ వైసిపి రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ

♦ సాదర స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు..



వీరపనాయునిపల్లి, నవంబర్ 27, (వృదయం ప్రతినిధి): మండల పరిధిలో ని తాటిమాకులపల్లె గ్రామంలో నూతనంగా నిర్మితమైన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గురువారం వైభవంగా జరిగింది, ప్రతిష్ట మహెూత్సవంలో వైసీపీ రాష్ట్ర ఎస్ఈసి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ ఆలయ కమిటీ సభ్యుల ఆత్మీయ ఆహ్వానం మేరకుగురువారం మధ్యాహ్నం ఆలయాన్ని దర్శించారు, గ్రామానికి విచ్చేసిన సత్య సాయినాథ్ శర్మకు కమిటీ సభ్యులు బాణాసంచ పేల్చుతూ సాదర స్వాగతం పలికారు, ఈ సందర్భంగా స్వామి వారికి పూజలు నిర్వహించిన అనంతరం సత్య సాయినాథ్ శర్మ మాట్లాడుతూ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి యొక్క విశిష్టమైన రూపం, దైవ శక్తి, భక్తులకు ఆలయానికి గ్రామానికి శుభ ఫలితాలు ఇస్తాయన్నారు గ్రామస్తుల ఐక్యమత్యం విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నిర్మించడం చాలా ప్రశంసనీయమన్నారు,ఇలాంటి దేవాలయాలు సనాతన ధర్మ ప్రచారానికి, యువతలో నైతిక విలువల పెంపుకు దోహద పడతాయని పేర్కొన్నారు.గ్రామాల్లో ఆధ్యాత్మిక బావం పెంపొందితే కక్షలు కార్పణ్యాలు నిర్మూలనై శాంతి సౌభాగ్యాలు చేకూరుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు కుంటపల్లె మస్తాన్ రెడ్డి,శివారెడ్డి వెంకటరెడ్డి పాలెం కేశవరెడ్డి శ్రీనివాసులరెడ్డి , బ్రహ్మానందరెడ్డి వీరప నాయన పల్లెకు చెందిన వైసిపి నాయకులు సరోజమ్మ దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిశోధన సంస్థ నాసాకు ప్రాజెక్టు లను సిద్ధం చేసిన వెంకటగిరి శ్రీచైతన్య విద్యార్థులు



వెంకటగిరి, నవంబర్ 27, వృదయం ప్రతినిధి) : తిరుపతి జిల్లా వెంకటగిరి శ్రీ చైతన్య విద్యార్థులు అంతరిక్షంలో ప్రముఖ పరిశోధనా సంస్థ అయిన నాసా కు 7 ప్రాజెక్ట్ లను షోధ, అధిరోహ, సారధి, చిరాయు,ఆకృతి ,లూసెంట్, వ్యోమడాక్స్అనే పేరు లతో ప్రాజెక్టుల ను 61 మంది విద్యార్థులతో రూపొందించిన్నట్లు పాఠశాల వర్గాలు పేర్కొన్నాయి. ఈ ప్రాజెక్టులను నాసాకుపంపనున్న సందర్భంగా వీరిని అభినందిస్తూ డాక్టర్ వైయస్సార్ కృషి విజ్ఞాన విశ్వవిద్యాలయ ప్రధాన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీధర్ విద్యార్థులు అంతరిక్ష పరిశోధనలో నూతన ఆవిష్కరణకు నాంది పలకాలన్నారు. మానవ జీవితం సైన్స్ తో ముసుపడి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేశారు. సైన్సు ద్వారా భవిష్యత్తులో అంతరిక్షంలో మానవ నివాసం ఏర్పాటు తదితర అంశాలు గురించి విద్యార్థులకు కూలంకషంగా వివరించారు. విద్యార్థులు వినూత్న రీతిలో పరిశోధనలు సాగించాలని సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. గత 14 సంవత్సరాలుగా శ్రీ చైతన్య విద్యార్థులు నాసా కు ప్రాజెక్టు తయారు చేసి పంపడం చాలా అభినందనీయమని ఇలాంటి పరిశోధనలు భవిష్యత్తులో చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సమాజానికి ఉపయోగపడే ప్రాజెక్టులు విద్యార్థులు తయారు చేయడం మానవ మునుగుడుకు ఎంతో ఉపయుక్తమన్నారు ఇలాంటి ప్రాజెక్టలను రూపొందించడంలో ఒక్క శ్రీ చైతన్య విద్యార్థులకు సాధ్యమని ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్ తెలిపారు. ప్రాజెక్టు రూపొందించిన విద్యార్థులను అభినందించడం పాటు యాజమాన్యం అందించిన టీ షర్ట్, డైరీ, పెన్ను, మెడల్,బ్యాడ్జ్, మొదలగునవి డాక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీ చైతన్య ప్రిన్సిపల్స్ మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతో పాటు విద్యార్థులకు పరిశోధనా రంగంలో ఆసక్తి కలిగించేందుకు ప్రత్యేకమైనటువంటి కృషిని తోడ్పాటును పరిశోధన ఆసక్తిని మా విద్యార్థులకు మేము కల్పిస్తూ ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జానా పరంధామయ్య, ఆలూరు రాజేంద్రప్రసాద్, శ్రీదేవి, ఐకాన్ ఇంచార్జ్ నిరంజన్, సి బ్యాచ్ ఇంచార్జ్ నరేష్, డీన్ పెంచలరాజా, డీన్ చంద్రశేఖర్, ఏవో రమణ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామగిరి గిరిజన రైతుల పనిముట్లు పై గిరిజనేతరులు కర్కసత్వం తగదులి

**భూ పోరాట కమిటీ సిపిఎం**



వి ఆర్ పురం ,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): విఆర్ పురం మండలంలో గత కొంతకాలంగా శ్రీరామగిరిలో జరుగుతున్న భూ పోరాటాన్ని సహించలేని కొంతమంది గిరిజనేతరులు శ్రీరామగిరి ఆదివాసి రైతు అయినా ఆత్మకూరు కాంతారావు వ్యవసాయ ఇంజన్ గొట్టాలను ఉద్దేశపూర్వకంగానే గుణపంతో పొడిచి పగలగొట్టారు. ఈ సందర్భంగా భూ పోరాట కమిటీ అధ్యక్షులు తోడం రాజు మాట్లాడుతూ స్థానిక ఆదివాసులుగా ప్రభుత్వ భూమి పైన హక్కు మాకు ఉంటుంది వేము పోరాటం చేసేది స్థానికేతర గిరిజనేతరుల పైన స్థానిక గిరిజనేతరుల పైన పైన కాదు . స్థానిక గిరిజనేతరులు వారికి ఏమైనా కోపం ఉంటే చట్ట ప్రకారం చూసుకోవాలి తప్ప ఇలా ఎవరూ లేనప్పుడు వ్యవసాయ పనిముట్లపై మీ ప్రతాపం చూపించడం సరైన పద్ధతి కాదని.

ఇలానే కొనసాగితే ఆదివాసీ సమాజం, భూ పోరాట కమిటీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి భూ పోరాట కమిటీ సభ్యులు మడివి సత్యనారాయణ, కారం రాము, ఎడ్ల సతీష్, చొక్కానపల్లి భూ పోరాట కమిటీ సభ్యులు మరియు మొద్దుల గూడెం ఉపరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ల మ్యాపింగ్ లో పొరపాట్లకు తావివ్వరాదు

- బిఎల్వో లు ఇంటింటికీ వెళ్ళి విచారించాలి
- జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, నవంబర్ 27 వుదయం న్యూస్ ప్రతినిధి :- జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో పొరపాట్లకు తావివ్వరాదని జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి శిక్షణా అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని సునయన ఆడిటోరియంలో కర్నూలు (అర్బన్), పాణ్యం, ఆదోని నియోజకవర్గాల బూత్ లెవెల్ ఆఫీసర్ (బిఎల్ఓ)ల తో ఎస్.ఐ.ఆర్ – 2026 శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కర్నూలు, పాణ్యం ,ఆదోని నియోజకవర్గాలకు సంబంధించిన ఓటర్ల మ్యాపింగ్ వెనుకబడి ఉందన్నారు.. ఈ ప్రక్రియలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ చాలా కీలకమన్నారు.. ఎన్నికల నిర్వహణ బాగా జరగాలంటే పటిష్టమైన ఓటర్ జాబితా ఉండాలన్నారు.. అందులో భాగంగానే ఈ ప్రక్రియ నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. 2002 ఓటర్ల జాబితా, 2025 ఓటర్ ల జాబితా లో ఉన్న ఓటర్లను సరిచూసి ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరుగుతోందని, ముందుగా టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ ను పూర్తి చేసి అనంతరం.బిఎల్వో లు ఇంటింటికీ వెళ్ళి ఓటర్ల గురించి విచారించి, నిర్ణీత ఫారంలలో ఓటర్ వివరాలు సేకరించుకోవాలని, ఆ తర్వాతనే డ్రాఫ్ట్ రోల్ లో పేర్లు ఉంచాలని తెలిపారు. మరణించిన ఓటర్ వివరాలు మరియు అందుబాటులో లేని ఓటర్ల వివరాలు నిర్ణీత ఫారాలలో సేకరించుకొని, నోటీసులు అందజేసి తొలగించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే పది రోజుల్లో అర్బన్ 80 శాతం, రూరల్ 90 శాతం ఓటర్ల మ్యాపింగ్ జరగాలని, ఈ ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ , డిఆర్వో వెంకట నారాయణమ్మ , సంబంధిత నియోజకవర్గాల తహసిల్దార్ లు, ఎన్నికల డిప్యూటీ తహసిల్దారులు పాల్గొన్నారు.

# పోక్సో చట్టంపై శక్తి టీం ప్రత్యేక ప్రచారం

చీరాల నవంబర్ 27( వుదయం పత్రిక ప్రతినిధి): శక్తి యాప్ గురించి బాల బాలికలకు శక్తి టీం బృందం ప్రత్యేక ప్రచారం నిర్వహించారు. ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఐపిఎస్ ఆదేశాల మేరకు, డిఎస్పి మోయిన్ సూచనల మేరకు శక్తి టీం ఎస్సై హరిబాబు ఆధ్వర్యంలో గురువారం వేటపాలెం మండలంలోని నాయనిపల్లి వెస్ట్, ఈస్ట్ మరియు ఓఆర్ఎస్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలలో ప్రచారం నిర్వహించడం జరిగింది. బాల బాలికలకు భద్రతను పెంపొందించేందుకు శక్తి యాప్ వినియోగంపై, మాదక ద్రవ్యాల ప్రమాదాలపై "డ్రగ్స్ వద్దు బ్రో" ప్రచారం, అలాగే పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు విద్యార్థులకు శక్తి యాప్ ఉపయోగం, అత్యవసర సహాయం పొందే విధానం, మహిళలు,బాలికల రక్షణకు ప్రభుత్వం అందిస్తున్న సేవలను తెలియజేశారు. అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల్లో, వేధింపుల్లో, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం కోసం శక్తి యాప్ ఎంత ఉపయుక్తమో విద్యార్థులకు తెలిపారు.అలాగే పోలీసు అధికారులు "డ్రగ్స్ వద్దు బ్రో" పేరిట మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలను చైతన్యపరిచారు. కార్యక్రమంలో పోక్సో చట్టం పై కూడా విద్యార్థులకు విపులంగా అవగాహన కల్పించారు.



బాలలపై లైంగిక నేరాలకు కఠిన శిక్షలు ఉన్నాయని, ఏ రకమైన వేధింపులకు గురైన వెంటనే పోలీసులకు లేదా శిశు సంరక్షణ కమిటీకి ఫోన్ చేసి తెలియజేయాలని సూచించారు. బాలికలు మాత్రమే కాదు, బాలుర రక్షణ కూడా ఈ చట్టం ద్వారా సమానంగా లభిస్తుందని అధికారులు తెలిపారు. డ్రగ్స్ అనే మహమ్మారిని సమాజం నుండి పూర్తిగా తరిమేయాలంటే ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలీసు శాఖ చేపట్టిన మహిళా భద్రత, మాదక ద్రవ్యాల నిర్మూలన, బాలల రక్షణ చట్టాలు సమాజానికి ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కర్ణ. వీరప్రసాద్, టి. శోభాదేవి, ఎం. నిర్మలాదేవి మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి వరకు 8,22,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**నేటి వరకు రైతుల ఖాతాల్లో రూ. 1,713 కోట్లు జమ**

**ధాన్యం కొనుగోలు చేసిన 4-6 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ**

**రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**



విజయవాడ ,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): రైతులు దళారులను నమ్మకుండా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరకు ధాన్యం అమ్మకాలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రైతులకు విజ్ఞప్తి చేశారు. విజయవాడ రూరల్ లోని కానూరు సివిల్ సప్లైస్ భవన్ లో గురువారం ధాన్యం కొనుగోళ్లపై ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... రైతులు రూపాయి నష్టం పోకుండా ధాన్యం కల్లాల్లో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వారి ఖాతాల్లో 4-6 గంటల్లో నగదు జమ వేస్తున్నామన్నారు.. గత ప్రభుత్వంలో 2022-2023 లో 394 లారీలను నమోదు చేసుకున్నారన్నారు. 2023-24 లో 455 లారీలు మాత్రమే నమోదు చేసుకున్నారన్నారు. 7 కోట్ల 53 లక్షల గోనె సంచులను రైతు సేవా కేంద్రాల్లో ఏర్పాటు చేయగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో వీటికి అదనంగా లక్ష గోనె సంచులను రైతు సేవా కేంద్రాల్లో అదనంగా సిద్ధం చేసి రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియ వాతవరణంలో వచ్చిన మార్పులతో రైతుల ఆందోళనను గుర్తించి ముందే ధాన్యం సేకరిస్తున్నామన్నారు..ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఇచ్చే సూచనలు, ప్రోత్సాహం వల్లే కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దళారులు రైతులను మాయ మాటలతో మోసం చేసేలా వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 75 కిలోల బస్తాకు రూ. 1792 రూపాయలు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో 30 వ తేదీ వరకు మనకు వర్షాలు లేవన్నారు.. ఆ తర్వాత ఐదు జిల్లాల్లో వర్ష సూచనలు ఉన్నాయి కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో ఒకటో తేదీ నుంచి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని, దళారులు చేసే మోసాలు నమ్మవద్దన్నారు.. 24 వేల లారీలు ధాన్యం తరలింపుకు జీపీయస్ తో సిద్ధంగా ఉన్నాయన్నారు. వర్షాల నుంచి కౌలు రైతులను ఆదుకునేందుకు టార్పాలిన్ పట్టాలు పూర్తిగా సిద్దంగా ఉంచామన్నారు. దళారీల అబద్దాలు నమ్మి రైతులు తక్కువ రేటుకు ధాన్యం అమ్ముకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సివిల్ సప్లయిస్ శాఖ రైతుల కోసం ఎంతో చిత్తశుద్దితో పని చేస్తుందన్నారు. క్యాబినెట్ సమావేశం తర్వాత కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మరోసారి పర్యటించి రైతులకు భరోసా కల్పిస్తామన్నారు. రైతులను తప్పుదోవ పట్టించేలా కొంతమంది అబద్దాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ క్రాప్ నమోదు అయిన పొలంలో వచ్చే దిగుబడిని పూర్తిగా కొనేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. పైన్ క్వాలిటీ రైస్ కు ప్రాధాన్యత ఇచ్చి.. మధ్యాహ్న భోజన పథకానికి వాడుతున్నామని, ఆ పంట ఎక్కడ ఉన్నా.. ప్రతి బస్తా కొనుగోలు చేయాలని అధికారులకు చెప్పామన్నారు. రాజకీయంగా అసత్యాలు ప్రచారం చేస్తున్న వారికి రైతులే సమాధానం చెప్పాలన్నారు.

# శిల్పారామంలో కుక్కల బెడద

**పర్యాటకులలో భయం**



కడప, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి) : కడప శిల్పారామం పరిసరాల్లో వీధి కుక్కల సంచారం పెరగడంతో పర్యాటకులు భయాందోళనకు గురవుతున్నారు.శిల్పారామం లోపలే కుక్కలు గుంపులుగా తిరుగుతూ అకస్మాత్తుగా అరుస్తుండటంతో కుటుంబ సభ్యులతో వచ్చే సందర్శకులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు.సెలవు రోజుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఆస్వాదించాలనే ఉద్దేశంతో వచ్చే కుటుంబాలు కూడా కుక్కలు ఎప్పుడు ఎదురుపడతాయో? ఎక్కడ కరిస్తాయో? అనే భయంతో వెనుతిరుగుతున్నట్టుగా తెలుస్తోంది.కుక్కల గోలతో శిల్పారామం అంతటా భయందోళనలు నెలకొంటున్నాయని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పర్యాటక స్థలం కావడంతో ఇక్కడ కుక్కల సంఖ్య నియంత్రణలో ఉండాలని పలువురు సందర్శకులు సూచిస్తున్నారు.కుక్కల బెడదపై ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరైన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖలు స్పందించి, శిల్పారామాన్ని కుక్కల సంచారం నుండి పూర్తిగా విముక్తం చేసి పర్యాటకుల భద్రతను కాపాడాలంటూ పర్యాటకులు కోరుతున్నారు.

# వై.వీ.యూ...లో మొదలైన పీజీ పరీక్షలు

**వైవీయూ.హోసీ.ఈ.తనిఖీ**



పెండ్లిమర్రి, నవంబర్ 27, (వుదయం ప్రతినిధి): యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ తృతీయ సెమిస్టర్ పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. 450 మంది విద్యార్థులు.ఈ పరీక్షలకు హాజరు కాగా 40 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ కె ఎస్ వి కృష్ణారావు పరీక్షా కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు సీ.ఈ తెలిపారు. పరీక్షల చీఫ్ సూపరింటిండెంట్ ప్రొఫెసర్ కాత్యాయని మార్గ దర్శకంలో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అబ్జర్వర్ డా.కె.మృత్యుంజయ రావు పర్యవేక్షించారు. పరీక్షలు నిర్వహణలో అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ముని కుమారి, సిబ్బంది, చంద్రమౌళి ఉన్నారు.సిబ్బంది చంద్రమౌళి ఉన్నారు.

# 'కృష్ణార్జున ఫౌండేషన్' ఆధ్వర్యంలో వృద్ధులకు బియ్యం, సబ్బులు వితరణ



వి ఆర్ పురం ,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం, చూచిరేవులగూడెం గ్రామంలో 'శ్రీ స్వామి వివేకానంద స్కూల్ 'నందు 'కృష్ణార్జున ఫౌండేషన్' అధ్యక్షుడు "కాకునూరు కృష్ణార్జునరావు' వృద్ధులకు బియ్యం,సబ్బులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కాకునూరు కృష్ణార్జునరావు మాట్లాడుతూ... గత 13 సంవత్సరాల నుంచి ప్రతినెల వృద్ధులకి.. బియ్యం, కూరగాయలు, సబ్బులు, నూనె మొదలైన నిత్యవసర సరుకులు ఇవ్వడం జరుగుతుంది. నడవలేని పరిస్థితిలో ఉన్న వృద్ధులకి... నేనే స్వయంగా ఇంటికి వెళ్లి నిత్యవసర సరుకులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల వెంకన్న,విద్యార్థులు మొదలైన వారు పాల్గొన్నారు

# ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బీఈడీ కాలేజీల అనుమతులు రద్దు చేయాలి

**డి వై ఎఫ్ ఐ**

**బీఈడీ కాలేజీలలో జరుగుతున్న మాఫియాను అరికట్టి నాణ్యమైన విద్యను అందించాలి**




కర్నూలు నవంబర్ 27 (వుదయం ప్రతినిధి: కర్నూలు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధన లకు విరుద్ధంగా నడుపుతున్న కాలేజీల గుర్తింపు రద్దు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈరోజు (గురువారం)డివైఎఫ్ జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం జరిగింది. కాలేజీలలో ఎటువంటి తరగతులు నిర్వహించకుండా నేరుగా సెమిస్టర్ ఎగ్జామ్లు రాయిస్తున్నారన్నారు. ఒకే బిల్డింగ్ లో రెండు మూడు కాలేజీల పేర్లు పెట్టి నిర్వహిస్తున్నారని,అక్కడ ఫ్యాకల్టీ గాని ఇతర ఇన్ఫ్రాస్ట్రక్చర్ గాని ఏమీ లేకపోయినా యూనివర్సిటీ అధికారులు ఏరకంగా అలాంటి కాలేజీలకు అనుమతులు ఇచ్చారని ప్రశ్నించారు. అదేవిధంగా మూడో సెమిస్టర్ లో బ్లాక్ టీచింగ్ ప్రాక్టికల్స్ తర్వాత థియరీ ఎగ్జామ్స్ కి అనుమతి ఇవ్వాలని కానీ ప్రాక్టికల్లు బ్లాక్ టీచింగ్ చేయించకుండా టీచర్ వృత్తికే అవమానం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఒక్కొక్క సీటు లక్ష నుండి లక్ష యాభై వేల దాకా అమ్ముకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. డబ్బే దేయంగా నడిపిస్తున్న బీఈడీ కాలేజీల పైన యూనివర్సిటీ అధికారులు దృష్టి సారించి వాటి పైన చర్యలు తీసుకోవాలని మొద్దు నిద్ర వయిస్తున్న రాయలసీమ యూనివర్సిటీ పై ప్రభుత్వ%శీ% స్పందించాలని డిమాండ్ చేశారు.లేకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**ఉచిత వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్**



కడప, నవంబర్ 27, (వుదయం ప్రతినిధి): నిరంతరం విధుల్లో ఉండే పోలీసు సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ సూచించారు. గురువారం నగరంలోని జిల్లా పోలీస్ సంక్షేమ ఆస్పత్రిలో హైదరాబాద్ కు చెందిన చిరంజీవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ చిరంజీవి హాస్పిటల్స్ కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బంది కి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల పోలీస్ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు సిబ్బంది ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని, వారు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలరని ఎస్పీ అన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా రక్తపోటు, మధుమేహం, గుండె సంబంధిత సమస్యలు, కంటి చూపు సమస్యలు వంటివి ముందుగానే గుర్తించవచ్చని, ఇది సకాలంలో చికిత్స అందించడానికి, సమస్యలు తీవ్రతరం కాకుండా నిరోధించడానికి సహాయపడుతుందన్నారు. పోలీస్ కుటుంబాలు, రిటైరైన పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ వంతు సామాజిక బాధ్యతగా పోలీస్ సిబ్బంది కి వైద్య సేవలందించే అవకాశం కల్పించినందుకు హాస్పిటల్ వైద్యులు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఇందులో గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం ఇ.సి.జి, 2 డి ఇకో, వెరికోసిస్ సమస్యలకు సంబంధించిన డాప్లర్ స్కానింగ్, అలాగే నరాల సంబంధిత సమస్యలను గుర్తించడానికి ఎ.బి.ఐ, టి.బి.ఐ వంటి అత్యాధునిక పరీక్షలు నిపుణులైన వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. స్కిన్, ఆర్థో పెడిక్స్, జనరల్ సర్జరీ, ఎండోవాస్క్యులర్ సర్జన్ తదితర స్పెషలిస్ట్ వైద్యులు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. డా.కె.సంజీవ రావు(జనరల్, వెరికోస్ సర్జన్), డా. శిల్ప పొన్నాడ( డెర్మటాలజి), డా.కె.కృష్ణవంశీ(ఆర్థో), డా.జి.జయశ్రీ(జనరల్ సర్జన్), డా.సిద్దార్థ రెడ్డి (జనరల్ సర్జన్) శిబిరం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఎ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఎ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు, పోలీస్ యూనిట్ డాక్టర్ డా.రేష్మ, ఆర్.ఐ శ్రీశైల రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డా.సుధాకుమారి సేవలు ఉత్తమం



కర్నూలు నవంబర్ 27 వుదయం ప్రతినిధి :అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ సుధా కుమారి సేవలు అత్యుత్తమమని తన విభాగాన్ని సజావుగా గా ఎటువంటి ఇబ్బందులు రానివ్వకుండా తన పదవీకాలంలో చక్కగా నడిపించించారని అడ్మినిస్ట్రేటర్ కు ఉండాల్సిన ఒక మంచి లక్షణం అని ఏడీయం.ఇ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా చిట్టి నరసమ్మ ఆమె సేవలు గురించి కొనియాడారు. గురువారం కర్నూల్ మెడికల్ కాలేజీలోని కమ్యూనిటీ మెడిసిన్ విభాగ అధిపతి ప్రొఫెసర్ సుధా కుమారి ఈనెల 30న పదవీ విరమణ సందర్భంగా కాలేజి యందు కమ్యూనిటీ మెడిసిన్ విభాగము, ఏపీ జి డి ఏ లు వేరువేరుగా వీడ్కోలు సమావేశాలు ఏర్పాటు చేసి డాక్టర్ సుధా కుమారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డా.సుధాకమారి మంచి అడ్మినిస్ట్రేటర్ అని ఎవరిని నొప్పించకుండా అందరికీ అనుకూలంగా యున్నారని విద్యార్థులతో కూడా ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని మెచ్చుకున్నారు. ఏ.డి.యం.ఇ %డ% హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ సుధాకుమారి మంచి సేవలందించారని వారి విభాగం ఆధ్వర్యంలో వెల్నెస్ క్లినిక్ చక్కగా పనిచేస్తుందని పని విషయంలో ఎప్పుడు అడిగినా ముందుండి సహాయసహకారాలు అందించారని కొనియాడారు. ఏపీజీడి ఏ అధ్యక్షులు డాక్టర్ బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ ఏపీ జి డి ఏ కు గుర్తింపు లభించినందుకు ప్రభుత్వానికి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. వైద్యుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తామని ఎటువంటి సమస్యలు ఉన్న ముందుకు రావాలని కోరారు. సన్మాన గ్రహీత కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధి పతి డాక్టర్ సుధా కుమారి మాట్లాడుతూ 38 సం. రాల ప్రభుత్వ సర్వీసు చాలా సంతృప్తిరస్తుందని కర్నూల్ మెడికల్ కాలేజీలో పనిచేసిన మూడు సంవత్సరాల కాలం ఎప్పటికీ గుర్తుంటుందని తన విభాగం తరఫున అనేక సర్వేలు, ప్రాజెక్టులు చేపట్టామని తన విభాగంలోని ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు,డిప్యూటీ సర్జన్ ఉపారామెడికల్ సిబ్బంది పూర్తిగా సహకరించాలని సంతోషంగా వుందని అందరినీ అభినందించారు. కమ్యూనికేషన్ విభాగము మరియు ఏపీ జి.డి ఏ ఆధ్వర్యంలలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్స్ సిందియా శుభప్రద, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ విజయ్ ఆనంద్ బాబు, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ డా.రేణుక, ఏపీ.జి.డి.ఏ నాయకులు డాక్టర్ మాధవి శ్యామల డాక్టర్ ధమ్మమ్ శ్రీనివాసులు, డాక్టర్ శ్రీరాములు, డిప్యూటీ సూపరిండెంట్ డా .శ్రీలక్ష్మి, డి. సి. యస్ లు డా. రాధ, డా. వెంకటరమణ, డా. స్వర్ణకుమారి అసిస్టెంట్ ఆఫీసర్లు డాక్టర్ రవి నాయక్ డాక్టర్ పుష్పలత డాక్టర్ ప్రవీణ డా. ప్రసన్న రాణి,డాక్టర్ నాగరాజు, డా. వైష్ణవి, డా. శైలజ డా.కీర్తి, డా రంగ తులసీ, లెక్చరర్ లు సురేష్ కుమార్, భవాని ప్రసాద్,సరిత, ఇంజనీర్ రాజశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ షణ్ముఖుడు,హెల్త్ సూపర్వైజర్లు సాయిరాం, మాధవరాజు, నాగేశ్వరమ్మ, సుభాషిని, సీనియర్ అసిస్టెంట్ డాక్టర్, యాస్మిన్, డా. సుమ కీర్తన ఐశ్వర్య మెర్సి, డాక్టర్ కార్తీక్, నర్మద, మౌనిక, అపర్ణ, సబిహా, నక్షత్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

# బీపీఎస్ ఎల్ఆర్యస్ అమలు వేగవంతం చేయాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సూచనలు**



కర్నూలు నవంబర్ 27 వుదయం న్యూస్ ప్రతినిధి: బిల్డింగ్ పీనలైజేషన్ పథకం (బీపీఎస్), లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకం (ఎల్ఆర్యస్) అమలు కర్నూలు నగరంలో వేగవంతంగా జరగాలని, ఈ రెండు పథకాల ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్, ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులు సంజీవ్ కుమార్ సూచించారు. గురువారం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని క్రెడాయ్ కార్యాలయ సమావేశ భవనంలో కమిషనర్, ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులతో కలిసి బిల్డర్లు, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. అనుమతులు లేకుండా నిర్మించిన భవనాలు, అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని ప్రజలు పూర్తిగా వినియోగించుకునేందుకు అధికార సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను గుర్తించాలని సూచించారు. సంబంధితులకి నోటీసులు జారీ చేసి బీపీఎస్, ఎల్ఆర్యస్ పథకాల ద్వారా తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేయాలని తెలిపారు. వచ్చే జనవరి 23 వరకు ఎల్ఆర్యస్, మార్చి 11 వరకు బీపీఎస్ గడువు కొనసాగుతుందని, అప్పటి వరకు ప్రక్రియను పూర్తి చేయాల్సిందిగా సూచించారు. అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాలకు నిర్మాణ విస్తీర్ణం, స్థల యోజన, భద్రత హామీ పత్రం, రహదారి విస్తరణ సమ్మతి పత్రం, అర్హత కలిగిన నిర్మాణ ఇంజినీర్ అందించే స్థిరత్వ ధృవీకరణ పత్రం తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములు, వివాదాస్పద యాజమాన్యభూములు, చెరువులు, వాగులు, కాలువలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలు, తీరప్రాంత నియంత్రణ మండలి నియమాలకు విరుద్ధంగా ఉండే నిర్మాణాలకు బీపీఎస్ వర్తించదని స్పష్టం చేశారు. అనధికార లేఅవుట్ల విషయంలో తక్షణమే నోటీసులు జారీ చేసి, క్రమబద్ధీకరణకు ప్రజలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. పథకాల ద్వారా క్రమబద్ధీకరణ చేయనివారిపై చట్టపరమైన చర్యల్లో ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు. ఎల్ఆర్యస్ పథకానికి ఇప్పటివరకు రెండు విడతల్లో మొత్తం 1,988 దరఖాస్తులు అందాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా సూచించారు. ప్రాంతీయ పట్టణ ప్రణాళిక ఉప సంచాలకులు మాట్లాడుతూ..120 రోజుల్లోగా %షుషు.ఎజూం.ఖజూ.స్త్రశీజ.ఱఅ% ద్వారా లైసెన్స్ టెక్నికల్ పర్సన్లు (ఎల్టీపీ) దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. 1986 జనవరి 1 నుంచీ 2025 ఆగస్టు 31 వరకు నిర్మించబడిన భవనాలకు బీపీఎస్ వర్తిస్తుందని చెప్పారు. సమావేశంలో ఇన్ఛార్జి సిటీ ప్లానర్ వెంకటరమణ, జిల్లా పట్టణ నిర్మాణ అధికారి శశిలత, కుడా సహాయ ప్రణాళికాధికారి హయాత్ మొద్దిన్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, క్రెడాయ్ నిర్వాహక సభ్యులు, సాంకేతిక నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## నితీశ్ ప్రభుత్వ సుస్థిర మనుగడ సాధ్యమా?

ఇరవైఏళ్ళ ప్రభుత్వ వ్యతిరేకతతో, వయస్సు పైబడి అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న నితీశ్‌కుమార్ మరోసారి బీహార్‌లో గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయడం అసంభవం అని ఎన్నికల ముందు చాలామంది అంచనా వేశారు. అయితే ఎవ్వరూ ఊహించని రీతిలో ఘనవిజయం సాధించడమే కాకుండా, ప్రతిపక్షాల ఉనికిని ప్రశ్నార్థకం కావించారు. 2025 బీహార్ ఎన్నికల పోరాటంలో నితీశ్ నాయకత్వానికి ప్రధాని నరేంద్ర మోడీ గతంలో ఎన్నడూలేని విధంగా సంపూర్ణ మద్దతు అందించారు. ఎందుకంటే ఎన్నికల ఫలితాలు కేవలం నితీశ్ రాజకీయ భవిష్యత్‌ను మాత్రమే కాకుండా తన రాజకీయ భవిష్యత్‌పై సైతం కీలక ప్రభావం చూపే అవకాశం ఉంది. బహుశా నితీశ్‌కు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు. ఫలితాలు రాగానే ప్రధానితో కనిపించిన ఉత్సాహం, మిత్రపక్షాలకు ధన్యవాదాలు తెలిపిన విధానం చూస్తే గతంలో ఆయన ఆ విధంగా వ్యవహరించలేదని గుర్తింపవచ్చు. గత ఏడాది లోక్‌సభ ఎన్నికలలో బిజెపికి 400 సీట్లు గెలిపించబోతున్నట్లు దేశమంతా ప్రచారం చేసుకుంటే, 240కు మించి సీట్ల సాధించలేకపోయారు. మోడీ 'ప్రజాకర్షణ' ఓవిధంగా మసకబారింది. ఆ తర్వాత హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీలలో బిజెపి ఘనవిజయాలు సాధించినా అందుకు ఆర్‌ఎస్‌ఎస్ క్షేత్రస్థాయిలో అమలు చేసిన వ్యూహాలే ఎక్కువ కారణంగా అందరూ భావించారు. బీహార్‌లో గెలుపు సాధింపలేకపోతే ఇక ఓటర్లపై 'మోడీ ఆకర్షణ' ప్రభావం ఉండబోదనే నిర్ణయానికి దేశంలో అందరూ వచ్చే ప్రమాదం ఉంది. ముందుగానే ఈ ప్రమాదం గుర్తించడంతో, గత ఎన్నికలలో చిరాగ్ పాశ్వాన్‌ని చీల్చి, నితీశ్ పార్టీ పోటీచేస్తున్న సీట్లలో అభ్యర్థులను నిలబెట్టి ఆ పార్టీ అతి తక్కువ సీట్లు గెలుపొందేటట్లు చేశారు. ఈసారి కూడా ప్రశాంత్ కిషోర్‌తో జట్టుకట్టి నితీశ్‌ను ఓడించేందుకు చిరాగ్ సిద్ధమవుతున్న సమయంలో బిజెపి కట్టడిచేసింది. గతంలో ఎన్‌డిఎ నుండి విడిపోయిన వారిని తిరిగి తీసుకొచ్చి అభేద్యమైన కూటమిని ఏర్పాటు చేసి, చెల్లాచెదురైన ఇండియా కూటమిని చిత్తు చేయడంలో బిజెపి ప్రత్యేక శ్రద్ధ చూపింది. గతంలో మాదిరిగా జెడి(యు)ను మరింత బలహీనంగా చేస్తే మోడీ నాయకత్వంకే ముప్పు అని భయపడ్డారు. దానితో ఆ పార్టీ స్థానాల సంఖ్య రెట్టింపు అయింది (2020లో 43 సీట్ల నుండి 2025లో 85 సీట్లకు). బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించినా ఆ పార్టీ స్థానాల సంఖ్య 74 నుండి 89కి మాత్రమే పెరిగాయి. మహిళలు, ఇబిసిలు, మహాదళితులలో నితీశ్ ఇప్పటికీ ఎదురులేని మద్దతు పొందుతూ ఉండడంతో ఆయన నాయకత్వానికి మద్దతు ఇస్తూ, ఆయనను ముఖ్యమంత్రిగా కొనసాగించక తప్పని పరిస్థితులు బిజెపికి ఏర్పడ్డాయి.

2014 ఎన్నికల ముందు కేవలం మోడీ నాయకత్వానికి మద్దతు ఇవ్వలేకనే ఎన్‌డిఎకు దూరమైన నితీశ్ కుమార్, ఇప్పుడు మోడీ నాయకత్వం జాతీయ స్థాయిలో బలపడేందుకు కీలకమైన వ్యక్తిగా మారారు. గత ఏడాది జనవరిలో లోక్‌సభ ఎన్నికల ముందు కూడా ఇండియా కూటమి నుండి నితీశ్ ఎన్‌డిఏ కూటమిలోకి మారకపోయి ఉంటే, మోడీ మూడోసారి అధికారంలోకి రావడం ప్రశ్నార్థకంగా మారి ఉండేదిది. బిజెపి సీట్ల సంఖ్య 240 నుండి మరింతగా తగ్గిపోయి ఉంటే ప్రధాన మంత్రి పదవి చేపట్టేందుకు మోడీ వెనుకడుగు వేసి ఉండేవారని చాలామంది భావిస్తున్నారు. బీహార్ లోని 40 సీట్లలో 30 సీట్లను నితీశ్ రావడంతో ఎన్‌డిఎ గెల్చుకుంది. ఆ విధంగా మోడీని రాజకీయంగా నితీశ్ రెండు సార్లు ఆదుకున్నారని చెప్పవచ్చు. అసలు మోడీకి వ్యతిరేకంగా బిజెపియేతర పక్షాలను ఓ వేదికపైకి తీసుకు వచ్చి, ఇండియా కూటమి ఏర్పాటుకు బలమైన కృషి చేసింది నితీశ్ కావడం గమనార్హం. దానితో సహజంగానే ఆయన ఆ కూటమికి నాయకత్వం వహించాలని ఆశించారు. అయితే, అదే జరిగితే ఆయనే కాబోయే ప్రధాని అభ్యర్థి కాగలరనే భయంతో ఒకవంక రాహుల్ గాంధీ, మరోవంక మమత బెనర్జీ అడ్డుతగలడంతో ఆయనకు ఆ కూటమి నుండి బైటకురాక తప్పలేదు. ఆ విధంగా ప్రధాని అభ్యర్థిగా దాదాపు దశాబ్దంపాటు ప్రచారంలో ఉన్న నితీశ్ తన రాష్ట్రానికి పరిమితం కావలసివచ్చింది. గతంలో సైతం కాబోయే ప్రధానిగా ప్రచారం పొందిన సర్దార్ పటేల్, ఎన్‌డి తివారి, శరద్‌పవర్, ఎల్‌కె అద్వానీ, ప్రణబ్ ముఖర్జీ వంటి వారు రాజకీయంగా ఎదురు దెబ్బలు తినాల్సి వచ్చింది. అయితే నితీశ్ స్వరాష్ట్రంలో తన పట్టును మాత్రం నిలబెట్టుకుంటూ వచ్చారు. నితీశ్‌ను ఇండియా కూటమి నుండి వెళ్లకుండా అడ్డుకోగలిగి ఉంటే బిజెపి సీట్ల సంఖ్య మరింతగా తగ్గిఉండేది. నితీశ్ రాకతో సీట్లు 240కు తగ్గినా, నితీశ్, చంద్రబాబు నాయుడుల కీలక మద్దతుతో మరోసారి మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేయగలిగారు. నితీశ్‌ను కోల్పోయిన కారణంగానే ఇండియా కూటమి బీహార్‌లో సైతం ఘోర పరాజయం ఎదుర్కోవలసి వచ్చింది. తనకు ప్రతికూలంగా మారిన పరిస్థితులను సైతం సానుకూలంగా మార్చుకోవడంలో బిజెపి కొంతకాలంగా రాటుతేలుతుంది. అదే కాంగ్రెస్ నాయకత్వం ఎన్నికల్లో విజయంకోసం కన్నా తమ కుటుంబం పట్టు కాపాడుకొనే ప్రయత్నంలో రాజకీయంగా వరుస పరాజయాలకు గురికావాల్సి వస్తుంది.

బీహార్ ఫలితాలతో ఇండియా కూటమి రాజకీయ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. ఈ కూటమికి ఓ నాయకత్వం గాని, అజెండా గాని, కనీసం తరచూ సమావేశాలు జరుపుతూ ఉండటం గాని లేకుండాపోయింది. చివరకు పార్లమెంట్ సమావేశాల్లో చెప్పుకోదగిన ఉమ్మడి ప్రయత్నాలు కూడా కనిపించడం లేదు. బీహార్ ఎన్నికల ఫలితాలు రాగానే ప్రధాని మోడీ ప్రసంగం వింటే కాంగ్రెస్‌కు, ప్రాంతీయ పార్టీలు మధ్య మరింత అగాధం పెంచేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. బిజెపి కేంద్ర కార్యాలయంలో జరిగిన విజయోత్సవాలలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ ప్రాంతీయ పార్టీలు కాంగ్రెస్ 'ప్రతికూల రాజకీయాల్లో' మునిగిపోవద్దని, దాని నుండి దూరంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ తన మిత్ర పార్టీల ఓటు బ్యాంకులను మింగేసే 'పరాన్నజీవి' అని ఆయన హెచ్చరించారు. కొద్దిరోజులలో కాంగ్రెస్ పార్టీలో మరో చీలిక అనివార్యం అని కూడా ఆయన చెప్పుకొచ్చారు. వచ్చే ఏడాది జరుగబోయే రాష్ట్రాలలో కాంగ్రెస్, –బిజెపియేతర పార్టీలు బలమైన ఉనికి కలిగి ఉండడంతో కాంగ్రెస్ గురించి ప్రాంతీయ పార్టీలను హెచ్చరించే ప్రయత్నం చేశారు. టిఎంసి పాలిత పశ్చిమ బెంగాల్, డిఎంకె పాలిత తమిళనాడు, వామపక్ష పాలిత కేరళలో ఎన్నికలు జరుగబోతున్నాయి. ఇప్పుడు బిజెపి ప్రధానంగా బీహార్ తర్వాత బెంగాల్ పై దృష్టి సారిస్తోంది. అక్కడ టిఎంసితో కాంగ్రెస్ చేతులు కలపకుండా నివారించే ప్రయత్నంచేస్తున్నట్లు స్పష్టం అవుతుంది. మరోవంక, ఇంతటి ఘనమైన విజయం సాధించినా బీహార్‌లో నితీశ్ కుమార్ ప్రభుత్వం సుస్థిరంగా ఉంటుందని భావించలేం. వచ్చే ఐదేళ్లలో అక్కడ ఎన్ని రాజకీయ మార్పులైనా జరిగే అవకాశం లేకపోలేదు. బీహార్‌లో తమ నేత ముఖ్యమంత్రి కావాలని బిజెపి బహిరంగంగానే తమ లక్ష్యాన్ని వెల్లడిస్తూ వస్తుంది. కీలకమైన హోం మంత్రిత్వ శాఖను ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరికి దక్కించుకోవడం ద్వారా కాబోయే ముఖ్యమంత్రిగా ప్రజలలో ఆయనకు గుర్తింపు తీసుకువచ్చే ప్రయత్నం ప్రారంభమైనదని చెప్పవచ్చు. నితీశ్ కుమార్ గెలుపుకు ప్రధానమైన కొన్ని సామాజిక వర్గాలలో ఆయనపట్ల తిరుగులేని నమ్మకం ఏర్పడటంతో పాటు పరిపాలన దక్షుడిగా, 'జంగిల్ రాజ్' లో శాంతిభద్రతలు కొనసాగేటట్లు చేయడం, మహిళల సంక్షేమంపట్ల ప్రత్యేక దృష్టి సారించడం ప్రధాన కారణం అన్నది అందరికీ తెలిసిందే. పైగా, సుదీర్ఘకాలం కులాల సమీకరణలో రాజకీయాలు కేంద్రీకృతం అయిన రాష్ట్రంలో మొదటిసారి మహిళా సంక్షేమం, యువత, ఉద్యోగాలు వాటిని సామాజిక అంశాలను ప్రధాన రాజకీయ అజెండాగా మార్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. ఈ విషయంలో ప్రతిపక్షాల ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ సొంత పార్టీలోనే విశ్వాసం పొందలేకపోయారు. ఇప్పటికే పరిపాలనలో మంచి అనుభవం ఉన్న ఇబిసి వర్గానికి చెందిన సామ్రాట్ చౌదరి హోం మంత్రిగా శాంతిభద్రతల విషయంలో సైతం చెరగని ముద్ర వేసేటట్లు చూడటం ద్వారా బీహార్ ప్రజలలో ప్రజాకర్షణ గల నాయకుడిగా ఎదిగే విధంగా బిజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తున్నది. అది జరిగితే, జెడి(యు)లో చీలిక తీసుకురావడం, నితీశ్ కుమార్ ను ఒంటరి చేయడం పెద్ద కష్టం కాబోదు. ఇప్పటికే జెడి(యు) నాయకులు అనేకమంది బిజెపికి సన్నిహితంగా వ్యవహరిస్తున్నారు. అయితే, ప్రజావ్యతిరేకత రానివిధంగా బీహార్‌లో పాగావేయాలని బిజెపి వ్యూహంగా కనిపిస్తుంది.

# అంగారకుడు ఆవాసానికి అనుకూలమేనా!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

మినియన్ ఏండ్లుగా రాత్రిపూట ఆకాశంలో వెరుంన్తన్న సౌర కుటుంబంలోని నాల్గవ గ్రహం అయిన అంగారకుడిని ఎర్రని రంగును మానవ నేత్రంతో చూస్తున్నాం, అబ్బురపడుతున్నాం. దీనికి ఉన్న రంగు కారణంగా అంగారక గ్రహాన్ని రెడ్ ప్లానెట్ అని పిలుస్తున్నాం. భూమి వాతావరణం కారణంగా నీలి రంగులో కనిపిస్తే, అంగారక గ్రహం ఉపరితలంపై ఫెర్రిక్ ఆక్సైడ్ ఉండడంతో ఎర్రటి రంగు కనిపిస్తున్నది. రోమన్ యుద్ధ దేవుడి పేరు మీద ఉన్న మార్స్, సౌర కుటుంబంలో ఉన్న 4వ అతి పెద్ద గ్రహంగా, భూమిని పోలి ఉంటుంది. అనేక దేశాలు అంతరిక్ష నౌకలను అంగారకుడి వద్దకు పంపించి అన్వేషణలు కొనసాగిస్తూ, 2030 నాటికి మానవులను సహితం పంపేందుకు ప్రయత్నాలు జోరుగా జరుగుతున్నాయి. భూమికి 34 మిలియన్ల మైళ్ల దూరంలో ఉన్న అంగారకుడి ఉపరితలంపై – 191 నుంచి –80 డిగ్రీల ఫారన్‌హీట్ ఉష్ణోగ్రత నమోదు అవుతూ, ఆ వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ అధికంగా ఉన్నట్లు తెలుస్తున్నది. 3 – 4 బిలియన్ ఏండ్ల క్రితం ఏర్పడిన అంగారక (మార్స్) గ్రహం పట్ల పూర్తి శాస్త్రీయా అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 28 నవంబర్ రోజు "ఎర్రటి గ్రహ దినోత్సవం (రెడ్ ప్లానెట్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. 28 నవంబర్ 1964 రోజు అంగారక గ్రహం వైపు నాసా ప్రయోగించిన అంతరిక్ష నౌక "మారినర్ 4 మిషన్"కు గుర్తుగా ప్రతి ఏట 28 నవంబర్ రోజు రెడ్ ప్లానెట్ డే జరుపుకుంటున్నాం. ఈ నౌక 14 జూలై 1965న అంగారక గ్రహానికి 985 కిమీ సమీపానికి చేరుకుంది. ఈ ప్రయోగం ద్వారా అంగారక గ్రహం సమీపం నుంచి 22 క్లోజప్ ఫోటోలు తీయడం, ముఖ్యమైన వివరాలను పంపించడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు అనేక అన్వేషణాత్మక మిషన్లు అంగారక గ్రహానికి పంపడం, విషయ సేకరణ చేయడం కొనసాగుతున్నది. ప్రస్తుతం అంగారక గ్రహం చుట్టు ఐదు అంతరిక్ష నౌకలు భ్రమిస్తున్నాయి, రెండు నౌకలు ఉపరితలంపై ఉన్నాయి. ఈ నౌకల నుంచి అమూల్యమైన సమాచారం అందుతోంది. భూమి పరిమాణంలో సగం మాత్రమే ఉన్న అంగారక గ్రహంపై అత్యంత ఎత్తైన పర్వతం ఉన్నట్లు తేలింది. భారతదేశ ఇస్రో కూడా మంగళ్యాన్–1 అంతరిక్ష మిషన్‌ను ప్రయోగించడం జరిగింది. రెడ్ ప్లానెట్ డే వేదికగా పలు అంతరిక్ష ప్రయోగాలకు సంబంధించిన ఫిలిమ్‌లు చూడడం, రాత్రి వేళల్లో రెడ్ ప్లానెట్‌ను చూసి ఆనందించడం, వీడియోలు వీక్షించడం, విద్యార్థులు సౌర కుటుంబ నమూనాలను తయారు చేయడం, అంతరిక్ష నౌక మారినర్ 4 మిషన్ పట్ల అవగాహన పొందడం లాంటి కార్యక్రమాలను నిర్వహించవచ్చు. నవ గ్రహాల్లో ఒకటైన భూమిపై నివసిస్తున్న నరుడు ఇతర గ్రహాలపై చేరుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు, కొంత వరకు సఫలీకృతం అవుతున్నాడు. అంగారకుడి ఆత్మను శోధించి, మానవ ఆవాసానికి అనువైన మరో గ్రహంగా అంగారకుడిపై కాలు మోపుదాం, అద్భుత అంతరిక్ష ఆవిష్కరణలకు పునాదులు వేద్దాం.

# పీడిత జన బాంధవుడు జ్యోతి రావు పూలే

భారత జాతిపిత మోహన్ దాస్ గాంధీ కన్నా ముందే "మహాత్మునిగా"" భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ చే, ""గురువుగా" భావింపబడి, ప్రకటింప బడి, జన నీరాజనాలు అందుకున్న జ్యోతిరావు పూలే భారత ప్రప్రథమ సామాజిక తత్వవేత్త. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, అణచివేతకు గురవుతున్న ప్రజలకు ఆత్మస్థైర్యం అందించేందుకు, వారి హక్కుల కోసం, నిరంతరం అననుకూల పరిస్థితులలో పోరాటాలు చేసి సత్య ధర్మ శోధక మండలిని స్థాపించి, పలు సమస్యల పరిష్కారానికి కృషిచేసిన మహనీయుడు పూలే. సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారునిగా, సంస్కరణవాదిగా, సాంఘిక సేవా తత్పరునిగా, బాలికా విద్య ప్రోత్సాహకునిగా, మహిళా హక్కుల పరిరక్షకునిగా, కార్మిక పక్షపాతిగా, దీన జన బాంధవునిగా, లింగ వివక్షకు వ్యతిరేకిగా అణగదొక్కబడిన వర్గాల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారు పూలే. 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్ర ( బ్రిటిష్ ఇండియా)లో జన్మించిన పూలే. తండ్రి గోవిందరావు పీష్వాల కాలంలో పూల వ్యాపారం చేయడం వల్ల వారికి పూలే అని పేరు వచ్చింది. చిన్నతనంలో చదువు మానేసి, తిరిగి పుణేలో 1941లో క్రైస్తవ ముస్లిం మిత్రుల సహకారంతో , స్కాటిష్ మిషన్ లో చేరి విద్యాభ్యాసం కొనసాగించారు. పుస్తకపఠనం పై మక్కువ ఎక్కువ చూపారు. చదువుకునే సమయాన 1948లో బ్రాహ్మణ స్నేహితుని వివాహానికి హాజరైన సందర్భంగా బిసి "మాలి" కులానికి చెందిన పూలే కుల వివక్ష కు లోనై తీవ్ర మానసిక వ్యధ చెందారు. సదాశివ బిల్లాల్ గోవింద్ అనే బ్రాహ్మణ మిత్ర పరిచయం, సాన్నిహిత్యం, "థా మస్" రచన మానవ హక్కుల ప్రభావం, ఆయనపై ఎంతగానో ప్రభావం చూపింది. కులం, వర్గం, ప్రాంతం, లింగాది, వివక్షతలకు అవిద్యే కారణమని భావించి, తన భార్య సావిత్రిని బడికి పంపా రాయన. 1848 ఆగస్టులో బాలికల పాఠశాలను 51ь52 లో మరో రెండు పాఠశాలలను ఆదర్శ దంపతులు స్థాపించారు. 1853లో దేశంలోనే మొదటిదిగా పూలే వితంతువుల అనాథ శిశువుల కోసం సేవా సదనం స్థాపించారు. శ్రామిక ప్రజల కోసం 1855లో 'రాత్రి బడి'ని స్థాపించారు. 1864లో "బాలహత్య ప్రతిబంధక్ గృహ" గర్భస్రావ వ్యతిరేక కేంద్రాన్ని స్థాపించి, వితంతువులెట్కన గర్భిణీ స్త్రీలకు అండగా నిలిచాడు. 1868లో తన ఇంటి దగ్గరున్న స్నానాల తొట్టి వద్ద స్నానం చేసేందుకు అంటరాని వారికి కూడా అనుమతి ఇచ్చాడు. బాల హత్య




ప్రతిబంధక్ గృహలో జన్మించిన బ్రాహ్మణ వితంతు కుమారున్ని 1872 లో దత్తత స్వీకరించారు. తాను అనుభవించిన కుల వివక్ష ఇతరులకు అనుభవానికి రాకూడదని ఆకాంక్షించారు. సహ ధర్మ చారిణి సావిత్రి తో కలిసి 40 ఏళ్ల పాటు నిర్వహించిన సామాజిక ఉద్యమాలు, పూలే దంపతులకు పేద జనోద్ధారకులుగా సమాజంలో గుర్తింపు తెచ్చాయి. ఎక్కడ అన్యాయం, వివక్ష చోటు చేసుకుంటే, అక్కడ ఉద్యమం నడిపారు. అణగారిన వర్గాలకే కాదు, బాధితులైన అగ్రకుల వితంతు పునర్వివాహాలకు విశేష కృషి సలిపారు. బ్రాహ్మణ వితంతువులకు శిరో ముండనాలు చేయమని క్షురకులచే సమ్మెలు చేయించారు. 1871 లో సత్యశోధన పక్షాన దీనబంధు పత్రిక నడిపాడు. సహపంక్తి భోజనానికి సంసిద్ధత ప్రకటించాడు. 1873 సెప్టెంబరు 24న సత్య శోధక సమాజాన్ని పూలే స్థాపించాడు. దేశంలోనే ఇది మొట్టమొదటి సంస్కరణోద్యమం. బొంబాయి నిర్మాణానికి తెలంగాణ నుండి వలస వెళ్ళి ఎదిగిన మున్నూరుకాపులే అధికం. బొంబాయిలో సత్యశోధక్ సమాజ్ శాఖ పుట్టింది సయాజీ నాగు మున్నూరుకాపు ఇంటిలోనే. పూలే సామాజిక సంస్కరణోద్యమానికి తుదిశ్వాస వరకు చేదోడువాదోడై నిలిచిన జాయా కారాడీ లింగు తెలంగాణం కన్న మున్నూరు కాపు బిడ్డ. కారాడి లింగు తండ్రి జాయా ఎల్లప్పలింగు ముంబైలో భవన నిర్మాణ కాంట్రాక్టరు. పూలే కొంతకాలం భవన నిర్మాణ కాంట్రాక్టరుగా పనిచేశారు. అప్పుడే ఆయనకు ముంబై తెలుగు ప్రజల పితామహునిగా ప్రసిద్ధులైన కాంట్రాక్టరు రామయ్య వెంకయ్య అయ్యవారితో పరిచయమైంది. వెంకయ్య పూలేను ముంబైకి ఆహ్వానించి, తోటి కాంట్రాక్టర్లతో కలిసి సత్యశోధక సమాజాన్ని విస్తరింపజేయడానికి, పాఠశాలలను ఏర్పాటుచేసి నడపడానికి ఆర్థిక, హార్దిక సహాయాలను అందించారు. సత్యశోధక సమాజానికి తెలుగువారి విరాళాలే ప్రధాన ఆర్థిక వనరుగా ఉండేవి. వెంకయ్య ఇల్లే అనాథ బాలల ఆశ్రమంగా ఉండేది. వారిని గొప్ప విద్యా వంతులుగా, సత్యశోధకులుగా చేసిన ఘనత వెంకయ్యదే. పూలే ప్రసిద్ధ గ్రంథం "గులాంగిరి" పుస్తక ప్రచురణ 1873లో వెంకయ్యనే ప్రచురించారు. 1882లో హంటర్ కమిషన్‌కు' శూద్రాతి శూద్రులకు చదువు చెప్పించాల్సిన అవసరం ఉందని నివేదికలిచ్చి, అస్పృశ్యుల కోసం బ్రిటిష్ వారిచే పాఠశాలల్ని ఏర్పాటు చేయించారు. 83 లో కల్టివేటర్ విప్ కార్డ్ ( సేద్య గాడిపై చర్నాకోల) ముప్పై మూడు వ్యాసాల పుస్తకాన్ని సార్వజనిక సత్య ధర్మ పేరున ప్రచురించారు. బ్రాహ్మణేతరులచే జరిపించిన కులాంతర వివాహాలు చెల్లవని బ్రాహ్మణులు తీర్మానాలు చేస్తే, సత్యశోధన మండలి ద్వారా కోర్టుకు వెళ్లారు. 1990లో కోర్టు పూలే వాదనను సమర్థించింది. తద్వారా పూలే అమితానందం చెందారు. ఆయన వ్రాసిన 33 ఆర్టికల్స్ గల "సార్వజనిక్ సత్యధర్మ" పుస్తకంలో కుటుంబ సృష్టి నియమాల గురించి వివరిస్తూ ప్రపంచం మొత్తాన్ని ఒక కుటుంబంగా వ్యక్తీకరించాడు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డా బి.ఆర్. అంబేద్కర్ ప్రకటించారు. పూలేకు కేవలం కుల వ్యవస్థ వ్యతిరేకతే కాదు, సామ్రాజ్యవాద వ్యతిరేకత, కార్మికవర్గ, రైతాంగ పక్షంగా పోరాడే అవగాహన, కార్యాచరణ ఉన్నాయి. అనారోగ్యానికి గురై పడకకే పరిమితం అయిన సమయాన, తాను మృతి చెందాక, ఎవరు ఏ బాధ్యతలు స్వీకరించాలో వివరించి సామాజిక ఉద్యమాలు, విస్తరింపచేసి, ప్రగతి మార్గంలో ప్రజలను తీసుకెళ్లాలని నొక్కి చెప్పి, తన ఆదర్శాలను కొనసాగించాలని హితవు పలికి 63వ ఏట 1890 నవంబర్ 28న గురువారం రాత్రి ప్రార్థనా గీతాల మధ్య దీర్ఘ నిద్రకు మహాత్మ పూలే ఉపక్రమించారు. భారతావనిలో గొప్ప సాంఘిక సంస్కర్తగా ఆచంద్ర తారార్కం మహాత్మ పూలే మిగిలి పోనున్నారు.

# ద్వంద్వ పోకడల పంచాయతీ

ఇప్పుడు తెలంగాణ పంచాయతీరాజ్ వ్యవస్థ పరిస్థితి అలాగే ఉంది. పంచాయతీ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నదన్న నేపథ్యంలో మన పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రంలో ఉన్నంత గందరగోళంగా ఏ రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థ లేదు. ఒకేవరలో రెండు కత్తులు ఇమడలేని విధంగా మన పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒకే అధికార పరిధిలో రెండు పదవులు సృష్టించి అధికారులు, ప్రభుత్వాలు తమాషా చూస్తున్నారు తప్ప మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థలో అధికార విభజన సమస్యలు లేకుండా చూసేందుకు ఇష్టపడడం లేదు? ఉన్న లోపభూయిష్టమైన పంచాయతీ రాజ్ వ్యవస్థ స్వరూపాన్ని మూడంచెల అధికారస్థాయిగా వికేంద్రీకరణ చేయడానికి బదులు, నాలుగు అంచెలుగా అస్తవ్యస్త అధికార విభజన చేయడంతోపాటు, అధికార విభజనలో అస్పష్టతతో చోద్యం చూస్తున్నారు. ఒకే అధికార పరిధిలో రెండు పదవులు పెట్టి రాజకీయ సవతి పోరుకు తెరలేపడమేకాక, ఒకే అధికార పరిధిలో రెండు ఎన్నికలను జరిపి, ఎన్నికల పేరుతో ఎంతో ప్రజాధనం వృథా చేస్తున్నారు. అదేమిటో పరిశీలన చేద్దాం. వాస్తవంగా గ్రామ సర్పంచ్, మండలం ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుల (ఎంపిటిసి) అధికార పరిధి ఒక్కటే, అయితే, పదవులే వేర్వేరు. ఎన్నికలు మాత్రం రెండు పదవులకు జరగాలి. సర్పంచ్, ఎంపిటీసి ఇద్దరూ ఒకే మండల పరిషత్తులో సభ్యులుగా ఉండి ఆయా గ్రామాల నుండి ద్విప్రాతినిధ్యం వహించుతారు. ఎవరు సమావేశంలో సమస్య లేవనెత్తినా ఒక్కటే అంశం. ఇకపోతే మండల స్థాయిలో మండల పరిషత్తు అధ్యక్షుడు, జిల్లా ప్రాదేశిక నియోజికవర్గం సభ్యులది ఒకే అధికార పరిధి. అంతేకాదు ఒకే మండలం నుండి జిల్లా పరిషత్తులో రెండు ప్రాతినిధ్యాలు అవసరమా? అంతేకాదు, మండలంలో ఎంపిటిసి, జిల్లాలో జడ్‌పిటిసిలకు మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నిక వరకే ప్రాధాన్యత ఉంటుంది. అటుతర్వాత వారి అధికారాలు తాలింపులో కరివేపాకు మాదిరే! ఇకపోతే గ్రామ స్థాయిలో సర్పంచ్, ఎంపిటిసి ఎన్నిక, మండలస్థాయిలో జెడ్‌పిటిసి, మండల పరిషత్తు ఎన్నికల వలన రెండు ఎన్నికల నిర్వాహణ ఖర్చుతోపాటు, ఐదేండ్ల పాటు ఎంపిటిసి, సర్పంచ్, జెడ్‌పిటిసిలకు నెల సరిగా ఇచ్చే గౌరవ వేతనం, సౌకర్యాలు కల్పనకు అవుతున్న ఖర్చు ప్రజలపైనే అదనపు భారం మోపుతున్నారు తప్ప నిక్కచ్చిగా మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్మాణం, ఎన్నికల పద్ధతి మార్పు చేసుకుంటే! ఈ అధికార విభజన గందరగోళం, ఎన్నికలు, గౌరవ వేతనం పేరుతో చేసే ఖర్చులు ఆదా అయ్యే అవకాశం ఉంది. ఒకసారి మన మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థలో మార్పులను పరిశీలన చేసినట్లైతే మన పంచాయతీరాజ్ వ్యవస్థ ఇంత గందరగోళంగా ఎందుకు తయారైంది? అనే అంశం అవగతం అవుతుంది. మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1955లో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థకు రూపకల్పన చేసి, అధికార విభజన కూడా చేశారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ ఎన్నికల ద్వారా ఎన్నిక అవుతారు. ఎన్నికైన సర్పంచ్‌లు బ్లాక్ అధ్యక్షుడును పరోక్ష పద్ధతిలో ఎన్నిక అవుతారు. ఈ బ్లాకు అధ్యక్షులు అందరూ కలిసి పరోక్ష ఎన్నిక ద్వారానే జిల్లా పరిషత్తు చైర్మన్‌ను ఎంపిక చేసుకునేవారు. అంటే గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రత్యక్షంగా జరిగితే, పరోక్షంగా బ్లాకు, జిల్లాస్థాయి ఎన్నికలు అన్ని పూర్తి అయ్యేవి. అటు తర్వాత 1970 దశకంలో మాధ్యమిక వ్యవస్థ అయిన బ్లాకు స్థానంలో పంచాయతీ సమితి ఏర్పాటు చేశారు. ఇక 1977 నుండి 1987 మధ్య అనేక మార్పులు జరిగాయి. పంచాయతీ సమితి అధ్యక్షుడు, జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నిక పరోక్ష ఎన్నిక నుండి ప్రజలే నేరుగా ఎన్నుకునే విధంగా ఎన్నికల విధానం మార్చారు. అధికారం చేపట్టిన తర్వాత పంచాయతీ రాజ్, రెవెన్యూ వ్యవస్థ స్వరూపం మార్చివేశారు. పాలనా సౌలభ్యం పేరుతో పంచాయతీ సమితి వ్యవస్థను రద్దుచేసి మండలం ప్రజాపరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తు పేర్లతో నామకరణం చేశారు. మండల పరిషత్ అధ్యక్షుడు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు ఎన్నికకు నేరుగా ఎన్నికలు జరిపించారు. అటు తర్వాత ఆయనే మండల ప్రాదేశిక నియోజకవర్గం (ఎంపిటిసి) జిల్లా ప్రాదేశిక నియోజకవర్గం (జెడ్‌పిటిసి) లుగా విభజించి ఎన్నికలు జరిపించారు. దీనితో మూడంచెల వ్యవస్థ కాస్తా గందరగోళంగా మారిపోతుంది. అటు తర్వాత 1992 లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా, రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ ఆర్టికల్ 243 ననుసరించి స్థానిక స్వపరి పాలనా సంస్థలకు స్వయం పాలనా హక్కుగా గిరిజనులకు పీసా చట్టం లాంటి హక్కులు సంక్రమింపజేయడంతో మన స్థానిక స్వపరిపాలన వ్యవస్థ బలోపేతం అయింది. అయితే ఎంపిటిసి, జెడ్‌పిటిసి, సర్పంచ్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు జరిపి, ఎంపికైన వారి ద్వారా పరోక్ష ఎన్నిక ద్వారా మండల పరిషత్తు, జిల్లా పరిషత్ అధ్యక్షులు ఎన్నికలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత 2018లో కెసిఆర్ నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని తెచ్చినప్పటికీ తండాలను గ్రామ పంచాయతీలుగా గుర్తించడంతప్ప అందులో కొత్తదనం పెద్దగా ఏమీ లేదు. ఉన్న ఎన్నికల విధానాన్నే యథాతథంగా కొనసాగిస్తూ వచ్చారు. ఫలితంగా పంచాయతీ, మధ్యమ స్థాయి, ఉన్నత స్థాయి లో రెండు రకాల ప్రజాప్రతినిధులు వ్యవస్థలు వచ్చి గందరగోళంగా, ప్రజలకు భారంగా మారింది. వాస్తవంగా గ్రామ సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల పరిధి దరిదాపు ఒక్కటే! ఇక అధికారాలు విషయానికి వేస్తే ఎంపిటిసిలకు మండలాధ్యక్షుల ఎంపిక, తొలగింపు అంశాలలో ప్రాధాన్యత తప్ప గ్రామ పంచాయతీపై మరే అధికారాలు లేవు. ఇక సర్పంచ్ గ్రామ పరిపాలనపై పూర్తి ఆధిపత్యం ఉంటుంది. మండల పరిషత్తు సమావేశంలో పాల్గొనే హక్కు ఉంటుంది కానీ, ఓటింగ్ విషయంలో, బిల్లుల, బడ్జెట్ ఆమోదం లాంటి ఎలాంటి హక్కులు లేకపోవడం వలన, మండల పరిషత్తు సమావేశంలో తమ సమస్యలు ప్రశ్నించడం తప్ప, మండల అధ్యక్షుడు, అధికారులను నియంత్రణ చేసే ఎలాంటి అధికారం లేని నామమాత్రపు సభ్యులుగా సర్పంచ్‌లు మండల పరిధిలో ఉంటారు. ఇక జిల్లా స్థాయి లో కూడా అదే పరిస్థితి ప్రత్యేకంగా ఎన్నికైన జెడ్‌పిటిసి సభ్యులు జిల్లా పరిషత్తు చైర్మన్ ఎన్నిక చేసే, లేక అవిశ్వాసం పెట్టగల అధికారం కలిగి ఉంటారు. ఇక జిల్లా పరిషత్తు సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు పాల్గొన్నా, మండలంలో సర్పంచ్‌లు ప్రాతినిధ్యం మాదిరే ఇక్కడ మండలం అధ్యక్షుడు అధికారాలకు కత్తెర వేయబడుతుంది. అంటే దీన్ని బట్టి మన పంచాయతీరాజ్ వ్యవస్థ ఎన్నికల విధానం, అధికారాల విభజన, అధికార పరిధి అంతా గందరగోళంగా మార్చివేశారు. ప్రభుత్వాలు మారుతున్నా అదే అధికార విభజన, అదే ఎన్నికల విధానం తప్ప అనర్థదాయకం అయిన, ఖర్చుతో కూడిన ఎన్నికల విధానం సంస్కరణ చేద్దామనే ఆలోచనకు ఎవరూ సాహసించడం లేదు. ఒక్క గ్రామ పంచాయతీ ఎన్నిక ప్రత్యక్షంగా నిర్వహిస్తే, పరోక్ష ఎన్నికల ద్వారా మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ నిర్మాణం అయ్యే అవకాశం ఉన్నా కొత్త ఒక వింత పాత ఒక రోతలాగా మన పంచాయతీ రాజ్ వ్యవస్థను చూస్తూ, అధికారాలు విభజన గందరగోళం, మూడంచెల వ్యవస్థకు బదులు, ఆరో వేలులాగా నాలుగంచెల వ్యవస్థను ఏర్పరచి చేతులు దులిపేసుకుంటున్నారు. కనుక స్థానిక స్వపరిపాలన వ్యవస్థ ప్రాధాన్యత ఇటీవల కాలంలో పెరిగింది. పనికి ఆహార పథకం, సమీకృత గ్రామీణ అభివృద్ధి నిధులుకు కేంద్రం నేరుగా నిధులు విడుదల చేస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యం, పచ్చదనం పేరుతో గ్రాంట్లు విడుదల చేయడంతో కాస్తా గ్రామీణ ప్రాంతం రూపురేఖలు మారాయి. వైకుంఠధామాలు, రైతువేదికలు, సచివాలయాలు, క్రీడా ప్రాంగణాలు, పారిశుద్ధ్య సిబ్బంది, సిమెంట్ రోడ్లు లాంటి సౌకర్యాలు మెరుగైన నేపథ్యంలో మన స్థానిక స్వపరిపాలన సంస్థల్లో స్పష్టమైన మార్పులు చేయడం, తప్పులు సరిదిద్దడం, స్పష్టమైన అధికార విభజన చేయడం అత్యవసరమే! అందుకు వివిధ రాష్ట్రాలలో ఉన్న పంచాయతీ రాజ్ వ్యవస్థ అధ్యయనం ఎంతో కొంత తోడ్పడే అవకాశం ఉంది. స్థానిక స్వపరిపాలన వ్యవస్థను సరైన మార్పులు తో పటిష్టం చేయవలసిన కనీస బాధ్యత ప్రభుత్వాలపైనే ఉంది.

## బాల సాహిత్యంలో ధృవ తార అవసరాల



అవసరాల రామకృష్ణారావు ప్రముఖ సాహితీవేత్త, నవలా రచయిత. తెలుగు సాహిత్యం బతికి బట్ట కట్టినంత కాలం గుర్తుంచుకునే కథా కురు పితా మహుడు ఆయన. 1931, డిసెంబర్ 21న చెన్నైలో జన్మించిన రామ కృష్ణారావు కు బాల సాహిత్యంలో అజరామరంగా నిలిచిన చందమామతో ఆయనకు గల బంధం, అనుబంధం విడదీయరానిది. ఏడు పదుల ఏళ్ళ కిందట తన 15 సంవత్సరాల తొలి సంధ్యలో చంద మామ 1947 జూలై – సంచికలో "పొట్టిపిచిక కథ" తో ప్రారంభిం చింది మొదలు మలి సంధ్యలో 80ఏళ్ళ వయసు వరకు రచనా వ్యాసంగాన్ని కొనసాగించిన విశిష్ట కథా రచయిత పొట్టి పిచిక కథ ప్రారంభ, ముగిం పులు ఇలా ఉంటాయి. అనగా అనగా ఓ వూర్లో వక పొట్టి పిచిక వుండేది. అదేం చేసింది. ఊరల్లా తిరిగి ఉలవగింజ, చేనల్లా తిరిగి సెనగ్గింజ పెరడల్లా తిరిగి పెసరగింజ ఇల్లాంటివి ఎన్నోగ్గింజలు పోగు చేసుకొని కొట్టి కొట్టి కొండంత రొట్టి చేసుకుంది. చేసుకుని, చింత చెట్టుమీద కూర్చుని, ఆపిచిక ఆ రొట్టెను ఎగరేసుకుంటూ ఎగరేసు కుంటూ, తింటూ ఉంటే, చీమ తలకాయంత ముక్క చెట్టు తొర్రలో పడిపోయింది. అప్పుడు ఈగ ఏం చేసింది. వెంటనే వెళ్లి ఆవు చెవులో దూరి నానా అల్లరి చేసింది. ఆవు ఆ బాధ భరించలేక అతని తన్నింది. తాతకి కోపం వచ్చి అవ్వని కొట్టాడు. అవ్వకు ఒళ్లు మండి పిల్లి మీద వేడి పాలోపింది, పిల్లి కోపం కొద్దీ ఎలక వెంట పడింది. ఎలక భరించలేక బోయ చెప్పులు కొరికింది. బోయ కోపం తీర్చుకోడానికి లేళ్ల కాళ్లను విరగ కొట్టేడు. లేళ్లు కోపంతో రాజుగారి తోటను పాడుచేశాయి. రాజుకి బుద్ధివచ్చి, వడ్డంగిని శిక్షించేడు. వడ్రంగి చచ్చినట్టు చెట్టును నరికి, తొర్ర తవ్వి చీమ తలకాయంత రొట్టె ముక్కను చేతిలో పెట్టాడు. పిచిక మళ్లీ ఎగవేసుకుంటూ ఆ రొట్టె ముక్కను కమ్మగా తిన్నది. ఒక చిన్న ప్రాణి, తాను కష్టపడి సంపాదించుకున్న చిన్న రొట్టె ముక్కను పోగొట్టుకుని, ఎవరి సాయం పొందక పోయినా, పట్టిన పట్టు విడువని చిన్ని జీవి నైజం, చివరకు అనుకున్నది సాధించిన వైనంకు సంబంధించిన కథ ఇది. 'పొట్టి పిచిక కథ' రచనే తన విజయ సూత్రం అవుతుందని ఆనాడు, ఏనాడూ అనుకోలేదని చెప్పేవారు. పదిహేనేళ్ల ప్రాయంలో రాసిన, ఈ కథ ఇచ్చే సందేశం నిజంగా అద్భుతం. వెయ్యి పైగా రచనలు చేసి, తల వంచక, కలం దించక తెలుగు కథకుడిగా కొనసాగిన సుదీర్ఘ సాహితీ వ్యాసంగంలో పక్షులతో జంతువులతో మనుషుల్ని కలిపి సామాజికాంశాల్ని అలవోకగా కథా వస్తువులుగా చేసు కోవడానికి చందమామ పత్రికనే భూమిక అని చెప్పేవారు.

## మండలస్థాయి టాలెంట్ టెస్ట్,డిబేట్ లలో రాణించిన సిరిచందన



మధిర,నవంబర్ 27(వుదయం ప్రతినిధి): మధిర మండల స్థాయిలో గురువారం మధిర ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిపిఎస్ నందు (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్,డిబేట్ కాంపిటీషన్ లలో మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వేముల సిరిచందన అద్భుతమైన ప్రతిభ కనపస్తూ రెండువిభాగాలలో ద్వితీయస్థానం సాధించిందని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావుతెలిపారు. ఈ సందర్భంగా సిరిచందనకు అభినందనలు తెలియజేస్తూ పదవీ విరమణ చేసినప్పటికీ మాటూరు గ్రామంపై అభిమానంతో ఆంగ్లభాషపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్న సంక్రాంతి శ్రీనివాసరావు పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయిని వి రామరత్నంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సిరి చందన స్ఫూర్తితో మిగిలిన విద్యార్థులు కూడా ఆంగ్లభాష్ పై పట్టు సాధించడానికి ప్రయత్నం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు,రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బొగ్గుల శ్రీనివాస రెడ్డి , పగిడిపల్లి ఇస్సాక్, రామరత్నం,ఎం వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు టిఎన్జీఓ వారి అన్న సంతర్పణ



పెద్దపల్లి నవంబర్ 27(వుదయం ప్రతినిధి): పెద్దపల్లిలోని స్థానిక అయ్యప్పస్వామి దేవాలయంలో పెద్దపల్లి టిఎన్జీఓ సంఘం అధ్యక్షుడు మరియు ఉద్యోగ సంఘాల జే ఏ సీ చైర్మన్ శ్రీ బొంకూరి శంకర్ గారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములందరికీ గురువారం రోజున అన్న సంతర్పణ (భిక్ష) కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీఎన్జీఓ నాయకులు పాల్గొని అయ్యప్ప స్వాములందరికీ భక్తి శ్రద్ధలతో వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా బొంకూరి శంకర్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలా టిఎన్జీఓ తరపున ఒక రోజు అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాములందరికీ అన్న సంతర్పణ చేయడం సంఘానికి సంప్రదాయంగా మారిందని, ఈ కార్యక్రమంతో ఆ అయ్యప్ప స్వామి కటాక్ష అనుగ్రహంతో పాటు , స్వాములందరి ఆశీస్సులు సంఘంపై సంవత్సర కాలంపాటు ఉండి పెద్దపల్లి జిల్లా ఉద్యోగులకు రక్షగా ఉంటుందని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పీ ఏ ఓ ప్రభాకర్ గారు, టీఎన్జీఓ కార్యదర్శి శ్రీస్క సత్యనారాయణ, ట్రెజరర్ ఆడెపు శ్రీనివాస్, సహాధ్యక్షులు శ్రీధర్, కొమురయ్య, టీఎన్జీఓ పట్టణ అధ్యక్షులు సందీప్ రెడ్డి, రామగుండం అధ్యక్షులు జగన్, మహిళా విభాగం అధ్యాకురాలు అనిత, సౌమ్య, శివ, శ్రీనివాస్, ప్రేమ్, సంతోష్, నిఖిల్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రాజి రెడ్డి,రాజాప్రసాద్ లు పాల్గొన్నారు.

## ఎన్నికలకు ముందోమాట.. తర్వాత మరోమాట..

- ఎమ్మెల్యే తీరుపై న్యాయవాదుల గుస్సా సరైందే..
- జిల్లాకేంద్రంలోనే కోర్టు ఏర్పాటు చేయాలి..
- అండగా ఉంటామన్న బీజేపీ మాజీ ఎమ్మెల్యే గుజ్జుల..



పెద్దపల్లి నవంబర్ 27(వుదయం ప్రతినిధి): ఎన్నికలకు ముందు ఒకమాట..ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరోమాట మాట్లాడటం విడ్డూరంగా ఉందని పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రంలోనే జిల్లా న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ సభ్యులు గుజ్జులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలవడానికి ప్రజలకు లేనిపోని ఆశలను చూపించి, గెలిచిన అనంతరం తప్పించుకుని తిరిగడం మంచిది కాదన్నార్. ప్రజాజీవితంలో ఉన్నవారు ఇతరుల పట్ల మర్యాదను కలిగి ఉండాలని, పదవులు శాశ్వతం కాదని హితవు పలికారు. న్యాయవాదుల పట్ల ఎమ్మెల్యే విజయరమణారావు వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రంలోనే న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని విజయరమణారావుకు సూచించారు. న్యాయవాదులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, ఆందోళనలు తీవ్రతరం కాకముందే అందరికీ అందుబాటులో ఉండేలా కోర్టు ప్రాంగణాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. గుజ్జులను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, సభ్యులు మామిడిపల్లి శరత్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతి సింగ్, రమేష్ గౌడ్, సొన్నాయిటంకం అశోక్, ఆసరి రమేష్, మౌటం శ్రీనివాస్, పుట్ట శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరికి సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి అలవాటుగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- చిన్నప్పటి నుండి తపాలా స్టాంపులను అసక్తిగా సేకరించాను
- వివిధ రకాల స్టాంపులతో దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి ప్రతిబింబిస్తాయి
- డి.పి.ఆర్.సి. భవనంలో నిర్వహిస్తున్న ఖమ్మం జిల్లాస్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): తమకు సంతోషాన్ని కలిగించే సంతృప్తికరమైన అభిరుచి ప్రతి ఒక్కరికి అలవాటుగా ఉండాలని, దాని వలన వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస పెరగడానికి దోహదపడుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డి.పీ.ఆర్.స భవనంలో గురువారం జిల్లా తపాలా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే ఖమ్మం జిల్లా స్థాయి ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ 2025 ను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రారంభించారు. ఏర్పాటు చేసిన వివిధ రకాల తపాలా స్టాంపుల ప్రదర్శనను విద్యార్థులతో కలిసి అసక్తిగా కలెక్టర్ తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చిన్నతనంలో తాను పోస్టల్ స్టాంపులను చాలా ఆసక్తితో సేకరించేవాడినని, స్నేహితులతో తపాలా స్టాంప్ లను మార్చుకొని చాలా పెద్ద కలెక్షన్ పెట్టుకునే వాడినని గుర్తు చేసుకున్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ లో పాల్గొన్నడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. చిన్నతనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన చాలా మంది ఉపాధి అవకాశాల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లే వారని, స్నేహితుల పేరెంట్స్ గల్ఫ్ దేశాలకు వెళ్లినప్పుడు అక్కడి స్టాంపులు తీసుకుని రావాలని కోరినట్లు కలెక్టర్ తెలిపారు. స్టాంపుల సేకరణ చాలా సంతోషాన్ని కలిగించిందని, అది ఒక దేశ చరిత్ర, సంస్కృతి, ప్రకృతి, విజ్ఞానం చూపిస్తుందని అన్నారు. ఫిలాటెలిక్ ఎగ్జిబిషన్ పిల్లలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తికి ఆనందాన్ని కల్గించే ఒక హాబీ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. హాబీ మన వ్యక్తిత్వం, పరిశోధనతత్వం, ఆత్మవిశ్వాసం, జిజ్ఞాస, క్రమశిక్షణ పెరగడానికి ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రస్తుత జనరేషన్ ఎక్కువ డిజిటల్ వైపు అడుగులు వేస్తుందని, ఔట్ డోర్ యాక్టివిటిస్, స్నేహితులతో బయట ఆడుకోవడం చాలా తగ్గిపోయిందని, దీని వలన లాభాల కంటే నష్టం ఎక్కువగా జరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. పిల్లలు డిజిటల్ ప్లాట్ ఫారం మొబైల్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్, యూట్యూబ్ లలో తక్కువ సమయం గడపాలని కలెక్టర్ సూచించారు. ఫిలాటెలిక్ అలవాటు పోస్టల్ స్టాంపు సేకరణ చాలా ఆనందం కలిగిస్తుందని, మనం కొంచెం శ్రమ పెట్టి సేకరించిన స్టాంపులు లేదా ఇతర హాబీల వలన మనకు అధిక సంతృప్తి వస్తుందని అన్నారు. పోస్టల్ స్టాంపు సేకరణ అలవాటు భవిష్యత్తు తరాలకు అందించాలని కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా పోస్టల్ భీమాపాలసీ పరిహారం చెక్కులను లబ్ధిదారులకు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందజేశారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ పర్యవేక్షకులు వీరభద్ర స్వామి, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడత గ్రామ పంచాయతీ నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- నిబంధనల ప్రకారం ఎన్నికల విధులు నిర్వహించాలి
- ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- రఘునాథపాలెం గ్రామ పంచాయతి కార్యాలయంలో మొదటి విడత పంచాయతి ఎన్నికల నామినేషన్ స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా విధులు కట్టుదిట్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం నుండి మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ మొదలైంది. రఘునాథపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చింతగుర్తి, గణేశ్వరం, రఘునాథపాలెం గ్రామాల నామినేషన్లు స్వీకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. దాఖలు చేసే నామినేషన్ ప్రతాలను పరిశీలించారు. ఎన్నికల విధులు, బాధ్యతల పట్ల సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని, ఏలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎన్నికల విధుల పట్ల అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ తర్వాత పోటీ అభ్యర్థుల ప్రకటన, వారికి గుర్తుల కేటాయింపు తదితర అంశాలపై పూర్తి భాధ్యతతో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలోని 7 మండలాలలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో 192 సర్పంచ్, 1740 వార్డు సభ్యుల స్థానాలకు గురువారం నుండి ఈనెల 29 శనివారం వరకు ఉదయం గం. 10-30 నిమిషాల నుండి సాయంత్రం 5.00 గంటలకు వరకు కేటాయించిన కేంద్రాలలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారని అన్నారు. మొదటి విడుతలో 3వేల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని, ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశామని కలెక్టర్ వివరించారు. ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు ఎన్నికల నిర్వహణలో సంపూర్ణ మద్దతు ఎన్నికల సిబ్బందికి అందించాలని, ప్రతి గ్రామంలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన మేర అధికారులు, సిబ్బంది, పోలీసు సుమారు 8వేల మంది నియామకం పూర్తి చేశామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలు, ఓటర్ జాబితా వివరాలు సంబంధిత పోటీ చేసే అభ్యర్థులకు సమాచారం అందిస్తామని అన్నారు. నామినేషన్ కేంద్రాల 100 మీటర్ల పరిధిలో ఎటువంటి ర్యాలీ, ప్రచారాలు అనుమతి లేవని, ఎన్నికల ప్రచార నిమిత్తం ర్యాలీ, సమావేశాల నిర్వహణకు ముందస్తు అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ప్రలోభాలకు గురి చేసేందుకు అక్రమంగా నగదు, మద్యం తరలిస్తే పట్టుకుని సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ వెంట రఘునాథపాలెం మండల తహసీల్దారు శ్వేత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతుల వరి ధాన్యం కొనుగోలలో ప్రభుత్వం మొద్దు నిద్రను వీడాలి

- రైతుల వరి ధాన్యం కొనుగోలలో ఎలాంటి నిబంధనలు విధించరాదు.
- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20 రోజులు కావస్తున్న కొనుగోలు చేసిన దాఖలాలు లేవు.
- రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ డిమాండ్.
- మాజీ ఎంపీపీ, ఏంసీ మాజీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి.



ఖానాపురం, నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నల వరి ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ మొద్దు నిద్రను వేడి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసి మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్యలు తెలిపారు. మండల కేంద్రంలోని సబ్ మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతులు పోసిన వరి ధాన్యాన్ని గురువారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి ప్రభుత్వము ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు అటహాసంగా ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు వరి ధాన్యం పోసుకొని 20 రోజులు కావస్తున్న కొనుగోలు కేంద్రాల్లో పోసిన ధాన్యం మ్యాచర్ వచ్చిన నేటి వరకు కొనుగోలు చేసిన దాకాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన ధాన్యం రాశులు పేర్కుపోయాయని రైతులు పోసిన రైతుల వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వము కొనుగోలు చేయాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీపక్షనా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలుపుతూ, ప్రస్తుత పరిస్థితులలో రోజుకో రకంగా వాతావరణం మారుతుందని ఎప్పుడు వర్షం వస్తుందో తె

## కొత్తూరు పాఠశాలను సందర్శించిన డిస్టిక్ లెవెల్ ఇన్స్పెక్షన్ టీం

- పాఠశాల నిర్వహణ చక్కగా ఉంది.
- పాఠశాల రిజిస్టర్లను విద్యార్థుల నోట్ బుక్స్ ను మధ్యాహ్న భోజనంను పరిశీలన.
- డిస్టిక్ రిసోర్స్ పర్సన్ రఘు.



ఖానాపురం, నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు గ్రామంలోని పాఠశాలను జిల్లా లెవెల్ ఇన్స్పెక్షన్ టీం డిస్టిక్ రిసోర్స్ పర్సన్ రఘు సందర్శించి ఉపాధ్యాయుల రిజిస్టర్లను విద్యార్థుల చదువును ఏకాగ్రతను నోటుబుస్సును యూనిఫామ్ మధ్యాహ్న భోజనాన్ని క్షుణాంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్యనాయుడు ఆదేశాల మేరకు మండలంలోని కొత్తూరు పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల పని వేళలు ఉపాధ్యాయుల పనితీరు హాజరు పట్టికను విద్యార్థుల ప్రేయర్ విద్యార్థుల బుక్స్ నోట్ బుక్స్ విద్యార్థులు చదివే విధానాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధన చేసే విధానాన్ని క్షుణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉంటుందా లేదా అని పరిశీలించారు. పాఠశాల హెచ్ఎం శ్రీధర్ స్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యా బోధన ఏకాగ్రత విద్యార్థుల యూనిఫామ్ మెయింటెనెన్స్ పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉన్నట్లు తెలుపుతూ, పాఠశాల హెచ్ఎంకు ఉపాధ్యాయ బృందానికి పలు సూచనలను డిస్టిక్ రిసోర్స్ పర్సన్ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లెవెల్ ఇన్స్పెక్షన్ టీం బృందం బొమ్మెర కుమారస్వామి, ఉపాధ్యాయులు చంద్రమౌళి, దివ్య, సిఆర్పి తండా రమేష్ విద్యార్థుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

- ఆరు ఇసుక టిప్పర్లు సీజ్
- నిబంధనలు ఉల్లంగిస్తే కఠిన చర్యలు



ధర్మపురి ,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): ధర్మపురి మండలం శివార్లలో మగ్గిడి, ఆరేపల్లి గ్రామాలనుండి గోదావరిలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఆరు టిప్పర్లను ధర్మపురి తహసీల్దార్ శ్రీనివాస్ బృందం బుధవారం అర్ధరాత్రి సీజ్ చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విశ్వసనీయ సమాచారం మేరకు తహశీల్దార్ శ్రీనివాస్ బృందం మండల శివార్లలో మగ్గిడి, ఆరేపల్లి వద్ద ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, పర్మిట్లు లేకుండా అనధికారికంగా ఇసుకను లోడ్ చేసి రవాణా చేస్తున్న 1)TS 03 UA 6399 ,2) TS 22T 5242, 3) AP 31 TH 7230 4) AP15 Y 2618 5) TG 07 V 9765 6) TS 02 UD టిప్పర్ల ను తక్షణమే స్వాధీనం చేసుకుని వాటిని ముందు జాగ్రత్త కోసం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఆర్ ఐ ఫిర్యాదు మేరకు టిప్పర్లను సీజ్ చేసి,కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు రెవెన్యూశాఖ,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దాడులు కొనసా గుతాయని,అక్రమ మైనింగ్, రవాణా పై ప్రభుత్వం ఇచ్చిన దిశానిర్దేశాల మేరకు నిబంధనలు ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

## రాజకీయం అంటే సేవా యా? ఉద్యోగమా?

- సేవా అయితే పింఛన్లు ఎందుకు? ఉద్యోగం అయితే సర్టిఫికెట్లు ఏవి?



పెద్దపల్లి జిల్లా, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి): జ్ఞానవంతులు మౌనంగా ఉంటే అసమర్థులు రాజ్యమేలుతారని సామెత ఉంది. అదే పరిస్థితి రాజకీయ వ్యవస్థలో కనిపిస్తోంది. కంపంచుకోవడానికి రాజు అయిన రాజకీయంలోకి రావద్దు కానీ ఆత్మీయ ఆత్మీయత గౌరవం మర్యాద సమస్యల కొరకు రాజకియంలోకి రావాలి కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పింఛన్ పంపిణీ వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. స్థానికులు మరియు లబ్ధిదారులు, నిజమైన అర్హులు నిర్లక్ష్యంతో నిరాశలో పడినారని, అనార్హులు సులభంగా లబ్ధి పొందుతున్నారని ఫిర్యాదు చేస్తున్నారు రాజకీయ “సేవా” గానే పింఛన్ చేస్తే, ఆ లబ్ధి ఎందుకు జీతం లాంటి సౌకర్యాలను కలిగి ఉంది? ఉద్యోగమైతే, ఆ అర్హతలు నిర్ధారించే సర్టిఫికెట్లు ఏవి? ప్రజలు స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భర్తలు జీవించి ఉన్నప్పటికీ కొంతమంది మహిళలు విధవ పింఛన్లు పొందుతున్నారని, తక్కువ శాతం అంగవైకల్యం ఉన్నవారు రాజకీయ మద్దతుతో అధిక శాతం సర్టిఫికెట్లు పొందడం వల్ల నిజమైన అర్హులు నిరాశలో ఉన్నారని వారు చెబుతున్నారు. “సేవా ఉద్యోగం” అంశంపై స్పష్టత లేకపోవడం, నకిలీ సర్టిఫికెట్లు, లబ్ధిదారుల అనార్హ స్వీకారం ప్రజల్లో గందరగోళాన్ని పెంచుతున్నాయని హైలైట్ చేస్తున్నారు. స్థానికులు సమగ్ర విచారణ లేకుండా పింఛన్ మంజూరు చేయడం, నిజమైన అర్హులకు లబ్ధి అందకపోవడం వంటి సమస్యలపై తక్షణ, కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులు బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలు, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి అధికారుల వరకు, ఈ వ్యవస్థలో జరిగిన అన్యాయాలకు నివేదిక ఇవ్వాలని మరియు ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించడానికి స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని కోరుతున్నారు. ప్రెస్ మీట్ ముగింపులో స్థానికులు ఘోరంగా హెచ్చరిస్తూ ప్రజలు

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

- ➢ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ➢ నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ
- ➢ కమాన్ పూర్, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్



కమాన్ పూర్, రామగిరి,పెద్దపల్లి నవంబర్ 27(వుదయం ప్రతినిధి) నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్,రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు.కమాన్ పూర్ మండలం ఎంపిడిఓ కార్యాలయం, జడ్పిహెచ్ఎస్, ఐ.ఈ.ఆర్.సి సెంటర్ , గుండారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం,రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, పన్నూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎం.పీ.పీ.ఎస్. పన్నూరు పాఠశాల ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. కల్వచర్ల ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ధాన్యం కొనుగోలు10 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐ.ఈ.ఆర్.సి సెంటర్ లో అవసరమైన ఫర్నిచర్ ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ సమయంలో ఏదైనా డాక్యుమెంట్ సబ్మిట్ చేయని పక్షంలో ఆ వివరాలతో కూడిన రసీదు అందించాలని , ఎప్పటి వరకు డాక్యుమెంట్ సబ్మిట్ చేయాలో గడువు రసీదు లో పొందుపర్చాలని కలెక్టర్ తెలిపారు. పన్నూరు గ్రామంలోని నామినేషన్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్ ప్రతి నామినేషన్ టి-పోల్ లో నమోదు చేయాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ సమయంలో గ్రామం లోని ఓటర్ జాబితాలో పేరు ఉందో లేదో క్రాస్ చెక్ చేసుకోవాలని, అనంతరం ఎం.పీ.పీ.ఎస్ పన్నూరు స్కూల్ ను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థుల యొక్క హాజరు వివరాలు మరియు స్టాఫ్ వివరాలు తదితర విషయాలపై ఆరా తీశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి ఎంపీడీవో శైలజ రాణి, తహసిల్దార్ సుమన్,కమాన్ పూర్ ఎంపిఓ సౌమ్య, ఏపిఎం పద్మ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి పెద్దపల్లి చే జారీ చేయనైనది

# ఆంగ్లం పై పట్టు ఉపాధికి తొలి మెట్టు

- ➢ ఈఎల్టీఏ కన్వీనర్ బీ.ప్రకాష్




జన్నారం, నవంబర్ 27(వుదయం విలేకరి) ఆంగ్లంపై పట్టు ఉపాధికి తొలి మెట్టు అని ఈ ఎల్ టి ఏ కన్వీనర్ బానావత్ ప్రకాష్ నాయక్ అన్నారు.తెలంగాణ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్, ఎస్సీఈ ఆర్టీ తెలంగాణ సహకారంతో మండల స్థాయిలో ఆంగ్ల భాషా ప్రతిభా పరీక్షలను జన్నారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో గురువారం ఈ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్ అసోసియేషన్ కన్వీనర్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచంలో ఆంగ్ల భాషకు చాలా ప్రాధాన్యత ఉందని,ఆంగ్లభాష పై పట్టు సాధించగలిగితే అనేక ఉపాధి అవకాశాలు ఉంటాయని, పోటీ ప్రపంచంలో తట్టుకోవడానికి ఆంగ్లభాష ఎంతో ఉపకరమైనదని. సాంకేతిక పరంగా, వైజ్ఞానికంగా ఎదగాలంటే ఆంగ్లభాషపై పట్టు ఎంతో అవసరమని సూచించారు.మండల స్థాయిలో విద్యార్థులకు ఆంగ్లంపై మక్కువ పెంచడానికి ఈ పోటీలను నిర్వహించామని పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి పి.జి.హెచ్.ఎం లు కట్ట రాజమౌళి,అజయ్,సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాముక కమలాకర్, స్థానిక బాలికల పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు స్వర్ణలత, ఆంగ్ల ఉపాధ్యాయులు మణెమ్మ, లక్ష్మి, ప్రవీణ్,భవ్య శ్రీ, చంద్రిక తదితరులు విచ్చేశారు.

# విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

- ♦ మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్




పెద్దవంగర, నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని మండల విద్యాశాఖాధికారి బుధారపు శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఎడ్యుక్వెస్ట్ టాక్ పోటీ పరీక్ష నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో మాట్లాడుతూ.. ఇలాంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి దోహదపడుతాయన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి పోటీతత్వం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు సృజనాత్మకత, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కాగా ఎడ్యుక్వెస్ట్ టాక్ సీనియర్స్ విభాగంలో జెడ్పీ ఉన్నత పాఠశాల చిట్యాల నుండి విద్యార్థి రాపోలు రవి కీర్తన్, జూనియర్ విభాగంలో దేశెట్టి శరణ్య ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్ ఒలింపియాడ్ సీనియర్స్ విభాగంలో ను రాపోలు రవి కీర్తన్, జూనియర్స్ విభాగంలో జెడ్పీ ఉన్నత పాఠశాల అవుతాపురం విద్యార్థి వరుణ్ నిలిచారు. వీరికి ఎంఈవో ప్రశంసా పత్రాలు అందించి, అభినందించారు. కార్యక్రమంలో ఎల్టా మండల కన్వీనర్ శివకుమార్, డీకే వెంకటేశ్వర్లు, తఖీ పాషా, అంజయ్య, భాస్కర్, రాజలింగం, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# నందిన్నే మాజీ సర్పంచ్ హత్యను చెఛించిన గద్వాల పోలీసులు



గద్వాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా ధరూరు మండ లం జాంపల్లి గ్రామ సమీపములో ఇరవై ఒక టవ తారీకున నందిన్నే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ను మర్డర్ చేఇయించి యాక్సిడెంట్ గా నిర్ధారణ చెయ్యాలన్న ఉదేశ్యయముతో ఒక బొలెరో వాహనాన్ని కొని దానికి ముందు ఉన్న బంపరును తీసివేసి హెవీ బంపరును ఫిట్ చేయించుకొని మాజీ సర్పంచ్ ను మర్డర్ చేయించినట్లు పోలీసుల విచారణలో తెలిందని ఎస్పీ శ్రీనివాసరావు చెప్పడం జరిగింది. ఈ మర్డర్ ను నందిన్నే గ్రామానికి చెందిన మిల్లు వీరన్న అనే వ్యక్తి కర్నూలుకు చెందిన సుపారి గ్యాంగ్తో ఇరవై అయిదు లక్షలకు సూపరి మాట్లాడుకొని, పదహైదు లక్షలు అడ్వాన్సుగా తీసుకొని నెల నుండి ప్లాన్ చేసి ఇరవై ఒకటవ తారీకు సాయం త్రం మాజీ సర్పంచ్ చిన్న భీమరాయుడును బోలోరా వాహనాముతో గుద్ది దాధాపు అర కిలోమీటరు వరకు బండితో ఈడ్చుకెళ్లి మర్డర్ చేసినట్లు ఎస్పీ తెలపడం జరిగింది. గద్వాల పోలీసులు చాకచక్యముగా ఇన్వెస్టిగెషన్ చేసి మర్డరుగా నిర్ధారణ చేరినట్లు తెలిపారు. ఈ విధంగా గుద్ది చంపితె యాక్సిడెంట్ గా చిత్రీకరించోచ్చని ప్రయత్నం చేశారని వీరిలో 10 మంది నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని ఇంకా ఒకరు పరారిలో ఉన్నట్లు వారితో 8,50,000 రూపాయల నగదు,నాలుగు కార్లు, రెండు బైక్ లు, ఒక బొలరో వాహనం, పదకొండు మొబైల్స్ స్వాదీనం చేసుకొన్నట్లు విలేకరుల సమావేశములో చెప్పడం జరి గింది నేరస్తునికి మృతునికి మధ్యన రాజకీయ కక్షలు భూమి పంచాయతులు, మిల్లు పై కేసులు పెట్టించి వ్యాపారానికి అడ్డు వస్తున్నాడన్న ఉద్దేశంతో మర్డర్ చేయించడం జరిగిందని వీరిని లీగల్ ప్రాసెస్ పూర్తి చేయించి కోర్టులో హాజరు పరిచి రిమ్యాండుకు పంపడం జరిగిందని చెప్పడం జరిగింది. నిందితు లను చాక చక్యంగా పట్టుకొన్న గద్వాల పోలీసులకు ఎస్పీ ధన్యవాదాలు తెలుపుతూ వారికి రివార్డు ఇవ్వడం జరిగింది.

# విద్యార్థులకు పండ్లు పంపిణీ



పెద్దపల్లి నవంబర్ 27(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జండా చౌరస్తా వద్ద గురువారం వివిధ పాఠశాలల విద్యార్థులకు గాయత్రీ సేవా సమితి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. స్వాతంత్ర ఉద్యమంలో జాతిని జాగృతం చేసిన జాతీయ గీతం వందేమాతరానికి పాడి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లిలోని జండా చౌరస్తాలో స్కూల్స్, కళాశాలలకు చెందిన 300 మంది విద్యార్థులతో గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గాయత్రి సేవా సమితి ద్వారా పండ్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు కాసనగొట్టు వినయ్, సభ్యులు రావికంటి రాజు, చిట్టిమల్ల రవి, కాసనగొట్టు శ్రీనివాస్, నగునూరి శ్రీనివాస్,యెల్లెంకి రాజేందర్, గౌరిశెట్టి దయాకర్, కముటాల గురుచరణం, బొల్లం ఆంజనేయులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం



పెద్దపల్లి నవంబర్ 27(వుదయం ప్రతినిధి): ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వాణిశ్రీ గారు, జిల్లా హాస్పిటల్ సర్వీసెస్ సమన్వయ అధికారి డా. శ్రీధర్ గారితో కలిసి మాతా-శిశు కేంద్రంలోని పీడియాట్రిక్ వైద్యులతో "సంకల్ప్" కార్యక్రమం నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల వార్డులోని ఇంక్యుబేటర్లు, ఫోటోథెరపీ యూనిట్లు పరిశీలించి, శిశు మరణాలను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. తదనంతరం, బంధం పల్లి మరియు రంగంపల్లి బస్తీ దవాఖానలను సందర్శించారు. దవాఖానలలోని ఓపి రిజిస్ట్రర్లు, అటెండెన్స్ రిజిస్ట్రర్లు తనిఖీ చేసి ఓపి సంఖ్యను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అవసరమైన మందులు పూర్తి కాలపు డోసులతో అందించాలని, సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీడియాట్రిషన్లతోపాటు ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి శ్రీరాములు, వైద్యాధికారి లక్ష్మీ భవాని, క్వాలిటీ మేనేజర్ అనీల్ మరియు తదితర సిబ్బంది పాల్గొన్నారు

# మళ్లీ వచ్చిన పులి



జన్నారం, నవంబర్ 27(వుదయం విలేకరి) పులి తిరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ అన్నారు.బుధవారం రోజున ఇందనపల్లి అటవీ ప్రాంతంలో ఆవును పులి చంపిన సంఘటన తెలిసిందే.అయితే ఆ పులి మరల ఆవు కళేబరాన్ని తినడానికి గురువారం కూడా వచ్చిందని అలాగే పులి కాలి అడుగులు గుర్తించామని ఎఫ్డిఓ వివరించారు. సమీపంలోని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అడవిలోకి ఎవరు వెళ్ళవద్దని ప్రజలు భయభ్రాంతులకు గురి కావద్దని తెలిపారు.వేట కోసం కరెంటు వైర్లు, ఉచ్చులు పెట్టరాదని సూచించారు. పులి యొక్క సమాచారాన్ని తెలిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హిటికాస్ ప్రతినిధులు, ఎఫ్ఎస్ఓ లు రవి, హనుమంతరావు ఎఫ్బివోలు శ్రీనివాస్, తన్వీర్ పాషా, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

# ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల ,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలోకైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.08736- 250501 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని తెలిపారు.

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

- ♦ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ♦ మహిళల ఔత్సాహిక పారిశ్రామిక అభివృద్ధి అవగాహన సదస్సు లో



పెద్దపల్లి నవంబర్ 27(వుదయం ప్రతినిధి): జిల్లాలోని మహిళలు ప్రభుత్వం అందించే సహకారాలను అందుకొని పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఔత్సాహిక మహిళ పారిశ్రామికవేత్తల అవగాహన సమావేశంలో హాజరైన మహిళలకు పిలుపునిచ్చారు. మహిళల పారిశ్రామిక అభివృద్ధి పై వీ హబ్ మరియు సర్ఫ్ సంస్థ సంయుక్తంగా జిల్లాలోని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు, మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలు వ్యాపార రంగంలో ఎదిగి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని కలెక్టర్ సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, వీలైనంత మేరకు వివిధ రంగాలలో మహిళలకు అవకాశం కల్పించేందుకు బాటలు వేస్తుందని అన్నారు. వీ హబ్ ద్వారా కాలేజీల్లో చదువుతున్న బాలికలకు విద్య తర్వాత ఉపాధి అవకాశాలు పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మహిళలు ఉద్యోగాలపై మాత్రమే కాకుండా నూతనంగా వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన అవగాహన కల్పించామని అన్నారు.వీ హబ్ ద్వారా అందించే అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వీ హబ్ రీజినల్ సెంటర్ త్వరలో పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనిలో జిల్లాలోని మహిళలందరూ రిజిస్టర్ అయి నూతన కోర్సులు నేర్చుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లాలోని మదర్ థెరిస్సా ,ట్రినిటీ, మరియు జెఎన్టియు మంథని కళాశాలకు, సంబంధించిన విద్యార్థిని,విద్యార్థుల లతోపాటు స్వశక్తి సంఘాల మహిళలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజనప్రక్రియ

- ❖ క్షేత్రస్థాయిలో పరిశీలన
- ❖ జిల్లా కలెక్టర్ హైమావతి



సిద్దిపేట, 27 నవంబర్ (వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అక్కారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల్లో మధ్యాహ్న భోజనప్రక్రియను జిల్లా కలెక్టర్ హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మేనులో భాగంగా బగారా అన్నం, తోటకూర పప్పు వండినట్లుగా వంట సిబ్బంది తెలుపగా ఆహారపదర్థాలను తనిఖీ చేశారు. బాగరా అన్నం నాణ్యత సరిగ్గా లేనందున వంట సిబ్బంది పైన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు ఇలాగే పెడుతున్నారా అని బాగారా అన్నం లో ఎలా చేస్తారో తెలీదా అని మండిపడ్డారు. పిల్లలకు పౌష్టికాహారం అందించకుండా విధులు ఎలా నిర్వహిస్తున్నారని ప్రిన్సిపల్ మరియు ఫుడ్ చెకింగ్ టిచర్ పైన మండిపడ్డారు. కామన్ డైట్ మెనూ పాటించాలని రోజు మధ్యాహ్న భోజన వంట ప్రక్రియను పర్యవేక్షణ చెయ్యాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ఏ తరగతి, ఆహారం ఎలా ఉంది, నిన్న - నేడు ఏం తిన్నారు, రుచి ఎలా ఉంది అని విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. ఆహారం కడుపునిండా తినాలని అప్పుడే శారీరకంగా బలంగా ఉంటారని పిల్లలకు సూచించారు. చదువు, ఆహారం విషయంలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు.

# వలస కూలీల పిల్లలను బడిలో చేర్పించాలి

- ♦ పౌల్ట్రీ యజమానులు
- ♦ సహకరించాలి: ఎంఈవో పావని



హుస్నాబాద్ చిగురు మామిడి,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): చిగురుమామిడి:మండలంలోని పౌల్ట్రీ ఫారాల్లో పనిచేస్తున్న వలస కూలీల పిల్లలను బడిలో చేర్పించేందుకు యాజమాన్యాలు సహకరించాలని మండల విద్యాధికారి పావని కోరారు. బడి బయట పిల్లల సర్వేలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని స్వప్న, శ్రీసాయి, సూర్య, శ్రీదుర్గ పౌల్ట్రీ ఫారాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. బీహార్ నుంచి వచ్చిన వలస కూలీల పిల్లలు(6-14 ఏళ్లు) విద్యాభ్యాసానికి దూరం కాకూడదన్నారు. వారిని పని ప్రదేశాలకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ఇందుకు పౌల్ట్రీ యజమానులు విద్యాశాఖకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రబియా బసిరి, ఐఈఆర్పీ తిరుపతి, సీఆర్పీలు ఆంజనేయులు, శ్రీనివాస్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి మట్ట యాదమ్మ ను భారీ మెజార్టీతో గెలిపించండి

- ♦ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



వెల్దండ నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): వెల్దండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మట్ట యాదమ్మ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి గ్రామం మరింత అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రంలో అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తో కలిసి నామినేషన్ పత్రాలను అధికారికి అందజేశారు అంతకుముందు ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికార పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే మరో మూడేళ్లపాటు అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందని వెల్దండ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నామినేషన్ కార్యక్రమానికి రావడం సంతోషకరమని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మార్కెట్ చైర్మన్ సంజీవ యాదవ్ సురేందర్ రెడ్డి,, పర్వత్ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, ఎర్ర శీను, పుల్లయ్య రషీద్, రాజు, తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్ ఆర్ రెడ్డి



నారాయణపేట నవంబర్ 27( వుదయం ప్రతినిధి): నారాయణపేట జిల్లా కేంద్రంలో గురువారం నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి శుభ కార్యాల్లో పాల్గొని సందడి చేశారు.బి ఆర్ ఎస్ నాయకుడు దేగుల్ మడి ప్రకాష్ సోదరుడు కృష్ణ కుమారుడు సోమిత్ పుట్టు పంచే ఉత్సవంలో పాల్గొని ఆశీర్వదించారు.ఎస్ ఆర్ రెడ్డికి డెగుల్ మడి కుటుంబ సభ్యులు డాక్టర్ దేవేంద్ర,డి.మల్లేష్ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు చెన్నారెడ్డి,విజయ సాగర్,ప్రతాప్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,గట్టు రఘు, బోయ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# పేటలో పర్యటించిన ఎన్నికల పరిశీలకురాలు



నారాయణపేట టౌన్ నవంబర్ 27 (వుదయం ప్రతినిధి)జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని నారాయణ పేట జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు ఎ. సీతాలక్ష్మి అధికారులకు సూచించారు.గురువారం నారాయణ పేట జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన పరిశీలకురాలికి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కొత్తపల్లి మండలం నిడ్జింత, మద్దూరు మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూగ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయాలని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి శెట్టి వెంకటేష్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## మధిర మండలంలో మొదటి రోజు గ్రామ పంచాయతీలకు 19 నామినేషన్లు దాఖలు



మధిర, నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) మధిర మండలంలో వివిధ గ్రామ పంచాయతీలకు మొదటి రోజు గురువారం 19 నామినేషన్లు దాఖలైనట్లు అసిస్టెంట్ ఎన్నికల అధికారి బి వెంకటేశ్వర్లు తెలిపారు.అదేవిధంగా వార్డులకు 236 నామినేషన్లు వచ్చాయన్నారు.మల్లారం, వెంకటాపురం, దెందుకూరు, మాటూరు పేట, మహాదేవపురం, తొండల గోపవరం, గ్రామపంచాయతీలకు ఒక్కొక్కటి చొప్పున నామినేషన్ దాఖలు అయ్యాయి. మాటూరు రాయపట్నం, నక్కలగరుబు, ఖమ్మంపాడు, ఇల్లూరు, గ్రామపంచాయతీలకు రెండు చొప్పున నామినేషన్ దాఖలు అయ్యాయి. సైదల్లిపురం గ్రామపంచాయతీలో మూడు నామినేషన్ దాఖలు అయ్యాయి. ఖమ్మంపాడు గ్రామ పంచాయతీకి శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ అధినేత బి అంజన బాబు, రాయపట్నం గ్రామపంచాయతీకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆ గ్రామ మాజీ సర్పంచ్ బొమ్మకంటి హరిబాబు నామినేషన్ దాఖలు చేశారు. మహదేవపురం గ్రామపంచాయతీకి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరావు మల్లారంగ్రామపంచాయతీకి సిపిఐ రైతు సంఘం జాతీయ సమితి సభ్యురాలు మందడపు రాణి నామినేషన్ దాఖలు చేశారు. ఇల్లూరు గ్రామపంచాయతీకి రేణుకా చౌదరి వర్గానికి చెందిన మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు సోదరి చేకూరి ఆదిలక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. వెంకటాపురం గ్రామపంచాయతీకి బ్రాహ్మణపల్లి నయారా పెట్రోల్ బంక్ అధినేత పరుచూరి హరినాథ్ నామినేషన్ దాఖలు చేశారు.

# నిండు గర్భిణీ ప్రత్యూష మృతికి కారకులెవరు

### విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం

### విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో మృతదేహంతో నర్సంపేటలో రాస్తారోకో



వరంగల్ /నర్సంపేట, నవంబర్ 27 (వుదయం జిల్లా ప్రతినిధి) : కుటుంబంతో, భర్త పిల్లలతో ఆనందంగా ఉండవలసిన ఆ ఇల్లాలును విధి అర్ధంతరంగా కాటేసింది, పిల్లలను అల్లారుముద్దుగా చూసుకోవాల్సిన ఆ తల్లిని కాలం కనికరం లేకుండా తీసుకెళ్లి పోయింది. కడుపులో ఉన్న బిడ్డతో సంతోషంగా గడపాల్సిన సందర్భంలో గర్భంలో ఉన్న శిశువు తల్లి కడుపుపై ఎనిమిది నెలల శిశువు,గర్భంలో కేరింతలతో అటు ఇటు తిరుగుతూ, తల్లికి ఆనందాన్నిస్తూ ఆ శిశువు ఎప్పుడెపుడా అని ఈ ప్రపంచాన్ని చూడగలుగుతుందా అని ఆ తల్లి సంతోషంగా ఉన్న వేళ విధి ఒక్కసారిగా ఎనిమిది నెలల నిండు గర్భిణీ పై, పగబట్టి పైకి తీసుకెళ్ళింది మరీ నిర్లక్ష్యానికి కారకులు ఎవరు. వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో నిండు గర్భిణి దామెర ప్రత్యూష విద్యుత్ షాక్ తో మంగళవారం రోజున మృతి చెందిన విషయం వరంగల్ జిల్లా ప్రజలందరినీ తీవ్ర మనోవేదనకు గురి చేసింది. పూర్తి వివరాల్లోకి వెళితే దార ప్రత్యూష అనే గృహిణి నర్సంపేట నగరంలో గల తన ఇంటిలో భర్త మరియు కుమారుడితో సంతోషంగా ఉంటుంది. గత మంగళవారం మేడ పైన గల దండంపై ఉతికిన బట్టలు ఆరేస్తుండగా విద్యుత్ తీగలు మెడపై దగ్గర ఉండటంతో విద్యుత్ తీగలు తగిలి ఒకసారి గా విద్యుత్ షాక్ తో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హుటాహుటిన నర్సంపేటలో గల ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.కుటుంబంతో సంతోషంగా ఆడుతూ పాడుతూ గడపాల్సిన ప్రత్యూష మృతితో ఆ కుటుంబం వీధిన పడింది. రెండు సంవత్సరాల కుమారుడు దిక్కులేనివాడు అయ్యాడు. కన్నతల్లి ప్రేమకు దూరమై బిక్కుబిక్కుమంటూ ఎదురు చూస్తూ, వచ్చే పోయే వారిని అమ్మ ఏదంటూ అడుగుతూ గుక్క పట్టి ఏడుస్తున్నాడు. నర్సంపేటలో కొన్ని ఏరియాలలో విద్యుత్ స్తంభాలు కిందికి ఒరిగిపోయి, వైర్లు కిందకు వేలాడుతూ గతంలో కొంతమందికి విద్యుత్ షాక్ తగిలిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి. గతంలో స్థానికులు విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న కూడా వారు ప్రజల బాధలు ఏనాడు పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. ఈ సందర్భంగా ప్రత్యూష తండ్రి ఈసంపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యుత్ తీగలతో ప్రాణభయం ఉన్నదని విద్యుత్ శాఖ అధికారులకు చాలాసార్లు విన్నవించుకోవడం జరిగిందని అయినా కూడా విద్యుత్ శాఖ అధికారులు ఏనాడు అటువైపుగా రాలేదని, ఒక నిండు గర్భిణీ మృతికి విద్యుత్ శాఖ అధికారులు కారణమయ్యారని, ఇలాంటి దుస్థితి,ఏ ఆడపిల్లకు, ఏ ఒక్కరికి రాకూడదని, ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని అధికారులను ఆయన వేడుకున్నాడు. స్థానిక డివిజన్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏ.ఈ) ఇప్పటివరకు కూడా సమాచార నిమిత్తము మీడియా పర్సన్స్ ఏ.ఈ కి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుందామని ప్రయత్నం చేయగా ఏ.ఈ ఫోన్ నంబర్ స్విచ్ ఆఫ్ చేసి ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందని చెప్పవచ్చు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఎక్కడైతే సమస్యలు ఉన్నాయో అక్కడికి నేరుగా వెళ్లి స్థానికుల సమస్యలను తీర్చాలని ప్రజలు కోరుకుంటున్నారు. ప్రత్యూష కుటుంబానికి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని అధికారులకు స్థానికుల వేడుకోలు విద్యుత్ షాక్ తో అభ్యంతరంగా తనువు చాలించిన నిండు గర్భిణి ప్రత్యూష కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, ప్రత్యూష కుమారుడికి ప్రభుత్వం అండగా ఉండాలని, ఆ చిన్నారికి ఏ లోటు రాకుండా ప్రభుత్వ యంత్రాంగం అన్ని విధాలుగా ఆదుకోవాలని స్థానికులు ప్రభుత్వాన్ని మరియు అధికారులను వేడుకున్నారు.

# జిల్లాలోని ప్రతి గురుకులంలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు గీజర్ ద్వారా వేడి నీటిని అందించాలి



నవంబర్ 27 భూపాలపల్లి వుదయం ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాల మరియు మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే మరియు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వసతి గృహాలలో కస్తూర్బా పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు గీజర్ ద్వారా వేడి నీటిని అందించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పొలం రాజేందర్ డిమాండ్ చేశారు.గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వెటర్స్ పంపిణీ చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. కాటారం సబ్ డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు సమావేశమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను గత రెండు రోజులుగా సందర్శించి పరిశీలించడం జరిగిందన్నారు,ఆయన మాట్లాడుతూ చలి తీవ్రత పెరుగుతున్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు స్వెటర్స్ పంపిణీ చేయ లేదన్నారు గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెట్టర్స్ పంపిణీ చేసేదని ఈ ప్రభుత్వం కూడా వెంటనే పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు మరియు టాయిలెట్స్ డోర్లు ఊడిపోయి వాటర్ సౌకర్యం లేక నిరుపయోగంగా మారాయని అన్నారు, అదేవిధంగా మినరల్ వాటర్ ప్లాంట్స్, సోలార్ వాటర్ హీటర్స్ ఫ్యాన్స్ ఎలక్ట్రిసిటీ చెడిపోయి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా మెస్ చార్జీల బిల్స్ సంవత్సర కాలంగా పెండింగ్ ఉండడం వల్ల ప్రిన్సిపాల్ మరియు వార్డెన్లు కూరగాయలు కిరాణా సామాను వద్ద ఖాతాలు పెట్టి అప్పులు చేయాల్సిన దుస్థితినెలకొందని అన్నారు, ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులను సైతం కదిలించి ఆందోళన పోరాటాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మేకల రాజు అనోదుల కుమార్ తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన డీఎల్పీవో



వుదయం, నవంబర్27 (బెల్లంపల్లి ప్రతినిధి)తాండూరు మండలం అచ్చలాపూర్లోని పోలింగ్ కేంద్రాలను గురువారం బెల్లంపల్లి డీఎల్పీవో సతీష్ కుమార్ పరిశీలించారు. డిసెంబర్ 14న జరగనున్న సర్పంచ్, వార్డు స్థానాల పోలింగ్ను ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికల ఏర్పాట్లు, నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఎంపీడీవో శ్రీనివాస్ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీఓ అనిల్ కుమార్, సెక్రటరీ కల్పన ఉన్నారు.

## ఐజేయు జిల్లా మహాసభలను విజయవంతం చేద్దాం



గద్వాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధిన వంబర్ 30న గద్వాల పట్టణంలో టియుడబ్ల్యూజే ఈజేయు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గద్వాల జిల్లా నాలుగవ మహాసభలను విజయవంతం చేయాలని ఐజేయు రాష్ట్ర నాయకులు మధుగౌడ్ పిలుపునిచ్చారు.గురువారం గద్వాలలో వజ్రా భంకెట్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల సాధనకై టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘాన్ని మరింత బలోపేతం చేసుకుందామని ఆయన అన్నారు. గడిచిన ఆరవై ఏళ్ళ నుంచి జర్నలిస్టుల హక్కులు,సంక్షేమం కోసం పోరాడుతున్న ఐజెయు మహాసభల్లో జర్నలిస్టులంతా పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. నవంబర్ 30న గద్వాలలో జరుగు జిల్లా మహాసభలకు రాష్ట్ర అధ్యక్షులు వీరాహత్ అలీ, ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ ఇతర జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొంటారని, జిల్లాలోని జర్నలిస్టులు తరలి రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవీందర్రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్యాం, కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన కేశ మల్ల అనూష కృష్ణ



వెల్దండ నవంబర్ 27 (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ కాంగ్రెస్ బలపరిచిన కేశమల్ల అనూష కృష్ణ గురువారం అట్టహాసంగా నామినేషన్ పత్రాలను ఏర్పాటుచేసిన సెంటర్లో దాఖలు చేశారు ఈ సందర్భంగా యువ నాయకుడు కేశముల కృష్ణ మాట్లాడుతూ సర్పంచ్ అభ్యర్థిగా గ్రామ ప్రజలు ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టీ పోల్ మొబైల్ యాప్ ను ప్రతి ఓటర్ డౌన్ లోడ్ చేసుకోవాలి జిల్లా కలెక్టర్

నారాయణపేట నవంబర్ 27( వుదయం ప్రతినిధి )టీ పోల్ మొబైల్ యాప్ ను ప్రతి ఓటరు డౌన్లోడ్ చేసుకొని వినియోగించుకోవాలి అని జిల్లా కలెక్టర్ శిక్త పట్నాయక్ అన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు సౌకర్యవంతంగా ఎన్నికల సమాచారాన్ని అందించేందుకు రూపొందించిన టీ పోల్ మొబైల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్ లో అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# బాల్య వివాహాలు లేని భద్రాద్రి జిల్లాగా తీర్చిదిద్దుకుందాం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్




దమ్మపేట నవంబర్ 27 (వుదయం ప్రతినిధి):జిల్లాలో అన్ని ప్రభుత్వ యంత్రాంగాలు మరియు స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి బాల్యవివాహాలు జరగకుండా చూడాలని న్యాయ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ పిలుపునిచ్చారు. గురువారం జాతీయ బాల్య వివాహ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల– పాల్వంచ నందు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన అనేది ప్రజల భాగస్వామ్యంతో కూడుకున్న అంశమని కావున ప్రజలు యువత కౌమార బాలబాలికలు అధికారులు ఇలా అందరి సమన్వయంతోటి సమిష్టి కృషితోటి ప్రయత్నం చేస్తే 2030 లోపే బాల్యవివాహాలను మనం భద్రాద్రి జిల్లాలో సమూలంగా నిర్మూలించవచ్చని పునరుద్ఘాటించారు. బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి, దాంట్లో ఉన్న కఠినతరమైన సెక్షన్ ల గురించి వివరించడం జరిగింది. ఎవరైనా ఈ చట్టాన్ని అధిగమించి బాల్యవివాహాలు చేసినట్లయితే జైలు శిక్ష మరియు జరిమానా విధించబడుతుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని భేటీ పడావో బేటి బచావో కార్యక్రమం ద్వారా ఆడపిల్లల యొక్క విద్య ఆరోగ్యం ఉపాధి అవకాశాల పట్ల నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు .బాల్య వివాహాలు ఎవరైనా చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు బాలల సమస్యల పరిష్కారానికి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలన్నారు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు అంబేద్కర్, సాదిక్ పాషా మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేవి ఒక సామాజిక దురాచారం అని అనదిగా కొనసాగుతున్నటువంటి ఈ సాంఘిక దురాచారాన్ని అందరం కలిసి సమూలంగా నిర్మూలించాలని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అనునిత్యం గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని బాలల పరిరక్షణ విభాగం ద్వారా బాలలకు సేవలను అందిస్తున్నట్లు తెలిపారు .డిస్టిక్ హెల్త్ ఆఫీసర్ తుకారం రాథోడ్ చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల బాలికలకు శారీరక మానసిక ఆరోగ్య రుగ్మతలు వస్తాయని సరైన పరిపక్వత లేక పుట్టే పిల్లలు కూడా అనేక రకాల లోపాలతో పుట్టడం వల్ల జీవితాంతం ఆ మనోవేదన అనుభవించాల్సి వస్తుందని కొన్ని సందర్భాలలో మాత శిశు మరణాలు కూడా జరుగుతాయని ఈ నష్టాల వలన స్త్రీ పురుష నిష్పత్తి కూడా గణనీయంగా పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆడపిల్లలు కౌమార దశలో వచ్చి మార్పుల పట్ల ఆందోళన పడకుండా అంగన్వాడి ఆశా కార్యకర్తలు మరియు అందుబాటులో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో నివృత్తి చేసుకోవాలని రక్తహీనత రాకుండా పౌష్టికాహారం తీసుకుంటూ చక్కని ఆరోగ్యంతో చదివి తల్లిదండ్రులకు జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు షీ టీం ఎస్సై రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివే బాల బాలికలకు మత్తు పదార్థాలు సామాజిక మాధ్యమాలు చరవాణి వినియోగం పట్ల ప్రతి వారాంతంలో విషయాన్ని నిపుణులచే కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారిని సరైన మార్గంలో ఉండేలా చూస్తున్నామని తెలిపారు పిల్లలు ఎక్కువగా లవ్ అండ్ అట్రాక్షన్ కి గురవుతున్నారని చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. యువత భవిష్యత్తు పట్ల సరైన అవగాహనతోటి చదువుకోవాలని చెడు వ్యసనాలకు బానిసైతే జీవితం దుర్భరం అవుతుందని అన్నారు . ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పాల్వంచ ప్రిన్సిపల్ శంకర్ మాట్లాడుతూ చిన్న వయసులో బాల్యవివాహాలను చేయడం వలన బాలికలకు వచ్చే అనారోగ్య సమస్యలు మానసిక శారీరక ఇబ్బందులు మాతా శిశు మరణాలు రక్తహీనత సుఖ వ్యాధులు సంక్రమణం తదితర అంశాలపై వివరిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి బాలికలు తీసుకోవలసినటువంటి తగు జాగ్రత్తలపై సూచనలు చేశారుఎయిడ్ సంస్థ డైరెక్టర్ హరి ప్రసాద్ రావు మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా జిల్లాలో గత మూడేళ్లుగా బాల్యవివాహాల నిర్మూలన బాలలపై లైంగిక దాడి బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణాల, బాల్యవివాహాలు పై నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ప్రజలకు పిల్లలకు అందరికీ అవగాహన కల్పిస్తూ 2030 లోపే బాల్య వివాహ రహిత భద్రాద్రి కొత్తగూడెం జిల్లాగా ప్రకటించడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు అందుకు సహకరిస్తున్న జిల్లా స్థాయి అధికారులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వి రాజేష్, డైరెక్టర్ పోపూరి హరి ప్రసాద్ రావు, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పంచాయతీ సెక్రటరీ వంశీకృష్ణ ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్సై లక్ష్మణ్, ఏఎస్ఐ నాగయ్య, 1098 కోఆర్డినేటర్ సందీప్ మరియు యూనిట్, ఉమెన్ హబ్ బాధ్యులు రూప, డీసీపీయూ యూనిట్, ఎయిడ్ సంస్థ సోషల్ మొబలైజర్స్ మోహన్, మాన్సింగ్, జ్యోతి, మౌనిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దీక్షా దివస్ పోస్టర్లను ఆవిష్కరించిన గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి




గద్వాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి)గద్వాల పట్టణంలోని జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగ బిఆర్ ఎస్ వి దీక్షా దివస్ పోస్టర్లను గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబిఆర్ ఎస్ వి నాయకులతో కలిసి, బాసు హనుమంతు నాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మోనేష్, రజిని బాబుముని మౌర్య గంగా ధర్ అంజి గోపి రాము నాగరాజు, రవి, రమేష్, మధు బిఆర్ ఎస్ వి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



పెద్దవంగర, నవంబర్ 27 (వుదయం ప్రతినిధి):పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తొర్రూరు క్యాంపు కార్యాలయంలో మండలంలోని రామచంద్రు తండా మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అమల సక్రు నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను క్లీన్ స్వీప్ చేస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మాజీ ఎంపీటీసీ రవీందర్ నాయక్, సీనియర్ నాయకులు జాటోత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి: జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు




గద్వాల నవంబర్ 27 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో గురువారం రోజు ఉదయం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో పెండింగ్ కేసులు, దర్యాప్తు నాణ్యత, నేరల నియంత్రణ పై చర్యలు తీసుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి అని ఎస్పి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా పని చేయాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వర్తించాలని తెలిపారు. నిషేధిత గంజాయి అక్రమరవాణా, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్త సీసీ కెమెరాలను ఏర్పాటు, అవి నిరంతరం పనిచేసే విధంగా మానిటర్ చేయాలని సూచించారు. దొంగతనల కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగి స్తున్న సాంకేతికతను ఉపయోగించి లాంగ్ పెండింగ్ కేసులలోని నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్ వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పరిధిలో మండల కేంద్రాల్లో ట్రాఫిక్ పోలీసులను నియమించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అలాగే ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను రాష్ గా నడుపుతూ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు.విలేజ్ పోలీసు అధికారులు గ్రామలలో పర్యటిస్తూ ప్రజలతో మమేకమవుతూ సామాజిక అంశాల పై అవగాహన కల్పించాలని తెలిపారు.




# బిజినెస్



## ఐఐఎఫ్‌సిఎల్‌లో 25 శాతం డిజిన్వెస్ట్‌మెంట్..!

మౌలిక సదుపాయాల ఫైనాన్సింగ్ దిగ్గజం, ప్రభుత్వ రంగ రుణదాత అయిన ఇండియా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐఐఎఫ్‌సిఎల్)లో మోడి సర్కార్ 25 శాతం వరకు వాటాలను ఉపసంహరించుకోవాలని యోచిస్తోంది. వాటాల విక్రయాన్ని పర్యవేక్షించే మంత్రుల కమిటీ తుది ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ పరిమాణాన్ని నిర్ణయిస్తుందని అధికారులు తెలిపినట్లు ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ ఓ కథనంలో వెల్లడించింది. సెబీ పబ్లిక్ వాటా నిబంధనలను చేరుకోవడానికి ఈ వాటాల ఉపసంహరణను చేపడుతోన్నట్లు కేంద్రం ఓ సాకుగా పేర్కొంటుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2026–27లో ఐఐఎఫ్‌సిఎల్‌లోని 25 శాతం వాటాలను విక్రయించడానికి చురుకుగా కసరత్తు జరుగుతోంది.


ఈ ఇష్యూలో మూలధన పెట్టుబడి కోసం పది శాతం, తాజా ఈక్విటీ, ప్రభుత్వం ద్వారా మరో 15 శాతం వాటాల విక్రయం ఉండవచ్చు. అదే జరిగితే ఇటీవల కాలంలో ప్రభుత్వం చేపట్టే మరో ప్రధాన డిజిన్వెస్ట్‌మెంట్‌గా నిలిచిపోనుంది. ఐఐఎఫ్‌సిఎల్ లిస్టింగ్ ప్రతిపాదనకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిందనిఆ వర్గాలు తెలిపాయి. డిజిన్వెస్ట్‌మెంట్ సన్నాహక పనులు పూర్తయిన తర్వాత 2026–27 ఆర్థిక సంవత్సరంలో ఐపిఒ ఉండే అవకాశం ఉంది. ఈ సంస్థలో కార్పొరేట్ గవర్నెన్స్‌ను బలోపేతం చేయడం, బడ్జెట్ మద్దతుపై ఆధారపడకుండా విస్తరణ కోసం తాజా మూలధనాన్ని సేకరించేందుకు వీలు కల్పించాలనే లక్ష్యంతో వాటాల ఉపసంహరణ చేపడుతోన్నట్లు ఆ వర్గాలు పేర్కొన్నాయి. పూర్తిగా కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న ఐఐఎఫ్‌సిఎల్, రవాణా, ఇంధనం, నీరు, పారిశుధ్యం, పట్టణ రంగాలలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు దీర్ఘకాలిక ఆర్థిక సహాయాన్ని అందించడానికి 2006లో స్థాపించారు. గత ఐదేళ్లలో ఐఐఎఫ్‌సిఎల్ స్థిరమైన వృద్ధిని సాధించింది. ఆర్థిక సంవత్సరం 2019–20లో రూ.9,337 కోట్ల వార్షిక రుణాలను జారీ చేయగా.. 2024–25 నాటికి రూ.51,124 కోట్లకు చేరింది. మొత్తంగా 2025 మార్చి 31 నాటికి రూ.3.06 లక్షల కోట్ల రుణాలు జారీ చేసింది. గడిచిన ఐదేళ్లలో లాభాల్లోనూ భారీ వృద్ధిని సాధించింది. 2019–20లో రూ.51 కోట్ల నికర లాభాలను నమోదు చేయగా.. 2024–25లో ఏకంగా రూ.2,165 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో ఆ సంస్థ స్థూల నిరర్థక ఆస్తులు 19.7 శాతం నుంచి ఏకంగా 1.11 శాతానికి పడిపోయాయి. నికర ఎన్‌పిఎలు 9.75 శాతం నుంచి 0.35 శాతానికి తగ్గాయి.




విశ్లే
తీయ
...ర్పుల
...లను ఎదుర్కల

## ఆర్‌బీఐ రేట్ల కోత విధించినా నికర వడ్డీ మార్జిన్ లక్ష్యాన్ని సాధిస్తాం

వచ్చే వారం జరగబోయే పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును 0.25% తగ్గించినా.. నికర వడ్డీ మార్జిన్(ఎన్‌ఐఎమ్) లక్ష్యమైన 3 శాతాన్ని సాధించగలమని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ 'వచ్చే నెల 5న ఆర్‌బీఐ కీలక రేటును 0.25% తగ్గించొచ్చని ఎస్‌బీఐ భావిస్తోంది. ఇది మా మార్జిన్లపై పెద్ద ప్రభావం చూపిస్తుందని అనుకోవట్లేద'ని ఆయన అన్నారు. అక్టోబరులో ద్రవ్యోల్బణ రేటు 0.29 శాతానికి చేరడానికి



ముందు మాత్రం ఎస్‌బీఐ అంచనాలు ఇలా లేవు. డిసెంబరులో రెపోరేటు మార్చకపోవచ్చని, ఫిబ్రవరిలో రేట్ల కోత ఉండొచ్చని అప్పట్లో తెలిపింది. తాజా అంచనాల్లో మాత్రం డిసెంబరులో రెపోరేటు తగ్గుతుందనే అంచనా వేస్తున్నారు. 2025–26 రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.5%, పూర్తి ఆర్థిక సంవత్సరంలో 7 శాతంగా నమోదవుతుందని ఎస్‌బీఐ అంచనా వేస్తున్నట్లు శెట్టి తెలిపారు. అధిక వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణం నేపథ్యంలో.. రెపోరేటుపై నిర్ణయం తీసుకోవడం ఆర్‌బీఐకి కత్తిమీద సాములాంటిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్‌బీఐ ద్రవ్యోల్బణ అంచనాల్లో పక్షపాతమేమీ లేదు: ఆర్‌బీఐ ద్రవ్యోల్బణ అంచనాల్లో ఏ విధమైన 'వ్యవస్థాగత పక్షపాతం' లేదని ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ పూనమ్ గుప్తా పేర్కొన్నారు. కొద్ది త్రైమాసికాలుగా ఈ విషయంపై ఆందోళనలు వెలువడుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ద్రవ్యోల్బణ అంచనాల కోసం ఆర్‌బీఐ వేర్వేరు పద్ధతులు పాటిస్తుంది. విశ్లేషకులతో చర్చలు జరుపుతుందన్నారు. అంచనాలు తప్పు కావడం అంతర్జాతీయ ధోరణిలో భాగమే'నని అన్నారు. అంతర్జాతీయ వాణిజ్య విధానాల్లో భారీ మార్పుల మధ్య త్రైమాసికం వారీగా బదులు నెలవారీగా బ్యాలెన్స్ ఆఫ్ పేమెంట్స్ గణాంకాలను చేయాలని ఆర్‌బీఐ భావిస్తోందన్నారు.

## వెయ్యి పాయింట్లకు సెన్సెక్స్



వరుసగా మూడు సెషన్లలో నష్టాలను చవి చూసిన దలాల్ స్ట్రీట్‌లో బుధవారం కొనుగోళ్ల ఉత్సాహం కనబడింది. అంతర్జాతీయ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్ కావడంతో పాటుగా అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలు ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపాయి. ఈ నేపథ్యంలోనే బిఎస్‌ఇ సెన్సెక్స్ 1022.50 పాయింట్లు లేదా 1.21 శాతం లాభంతో 85,609.51కు చేరింది. ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 320.50 పాయింట్లు లేదా 1.24 శాతం లాభంతో 26,205.30 వద్ద ముగిసింది. వీటితో చాలా రోజులుగా ఆటుపోట్లతో నిరుత్సాహంలో ట్రేడింగ్ అవుతున్న మార్కెట్లకు ఉపశమనం లభించింది. ఒక్క పూటలోనే బిఎస్‌ఇ మార్కెట్ కాపిటలైజేషన్ రూ.6 లక్షల కోట్లు పెరిగి రూ.475 లక్షల కోట్లకు చేరింది. గతేడాది సెప్టెంబర్ 27న సెన్సెక్స్ 85,978 వద్ద, నిఫ్టీ 26,277 వద్ద ఆల్‌టైమ్ గరిష్ఠాలను తాకాయి. రెండు సూచీలూ కాస్త దూరంలో నిలిచాయి. వచ్చే నెల డిసెంబర్‌లో యుఎస్ ఫెడ్ వడ్డీ రేట్లను తగ్గించనుందనే అంచనాలు పెరిగాయి. రష్యా. ఉక్రెయిన్ మధ్య ఆందోళనలు ముగింపు దశకు చేరుకోవడమూ ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచాయి. సెన్సెక్స్ 30 సూచీలో భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్ మినహా మిగిలిన అన్ని కంపెనీల షేర్లూ లాభాల్లో ముగిశాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, రిలయన్స్, సన్‌ఫార్మా షేర్లు అధికంగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి.

## వెండి ధర షాకింగ్ పెరుగుదల.. మూడు రోజుల్లోనే రూ. 9 వేలు జంప్




గత కొద్ది రోజులుగా బంగారం, వెండి ధరల్లో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా వెండి ధరలు రికార్డు స్థాయిలో పెరిగి, కొనుగోలు దారులకు షాక్ ఇచ్చాయి. ఒక కేజీ వెండి ధర ఒక్కరోజే ఏకంగా రూ. 4 వేలు పెరిగి, రూ. లక్షా 80 వేల మార్క్‌ను తాకింది. అంతకుముందు మూడు రోజుల్లోనే కేజీ వెండి ధర రూ. 9 వేలు మేర ఎగబాకడం మార్కెట్‌లో చర్చనీయాంశమైంది. పారిశ్రామిక డిమాండ్ పెరగడం, అంతర్జాతీయ ట్రెండ్‌లు అనుకూలించడం వంటి కారణాల వల్ల వెండికి డిమాండ్ పెరిగి ధరలు ఈ స్థాయిలో దూసుకెళ్లాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.. కాగా, వెండి ధరలు పెరిగినప్పటికీ, బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది. ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. లక్షా 27 వేల 750 వద్ద ఉంది. అదేవిధంగా, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. లక్షా 17 వేల 100 వద్ద స్థిరపడింది. ఆర్థిక అనిశ్చితుల నేపథ్యంలో విలువైన లోహాల వైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నప్పటికీ, వెండి ధరల్లోని ఈ అనూహ్య, వేగవంతమైన పెరుగుదల మాత్రం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది.

## ఈ ప్లేయర్లపై కన్ను

ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 టోర్నమెంట్ కు సంబంధించిన మెగా వేలానికి రంగం సిద్ధమైంది. ఈ వేలంలో 73 ఖాళీల కోసం మొత్తం 277 మంది మహిళా క్రికెటర్లు బరిలో ఉండనున్నారు. అంతేకాదు ఇందులో మొత్తం 194 మంది భారత ప్లేయర్లు ఉండడం గమనార్హం. ముఖ్యంగా మొన్న జరిగిన వన్డే వరల్డ్ కప్ 2025లో రాణించిన మహిళా క్రికెటర్లపై 5 ఫ్రాంచైజీలు కన్నేసినట్లు తెలుస్తోంది. ఆ వరల్డ్ కప్ లో బాగా రాణించిన ప్లేయర్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపించబోతున్నాయి. అలా చూసుకున్నట్లయితే టీమిండియా మహిళా క్రికెటర్లు దీప్తి శర్మ, రేణుక, శ్రీ చరణ్, ప్రతిక రావల్, హర్లీన్ డియోల్ లాంటి ప్లేయర్లను కొనుగోలు చేసేందుకు 5 ఫ్రాంచైజీలు పోటీపడే ఛాన్సులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అటు




విదేశాలకు చెందిన అలీషా హీలి , మెగ్ లానింగ్ , ఎకిల్ స్టోన్ , అమీలియా కెర్ , సోఫీ డివైన్, వాల్ వర్ట్ లాంటి ప్లేయర్లు ఉన్నారు. ఈ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2026 వేలంలో మొత్తం ఐదు ఫ్రాంచైజీలు కలిసి 41.1 కోట్లు ఖర్చు చేయబోతున్నాయి. ఇందులో అత్యధికంగా యూపీ వారియర్స్ దగ్గర 14.5 కోట్లు ఉన్నాయి. కాబట్టి యూపీ వారియర్స్ మంచి ప్లేయర్లను కొనుగోలు చేసుకునే ఛాన్సులు కనిపిస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్ దగ్గర అతి తక్కువ మొత్తం 5.70 కోట్లు ఉన్నాయి. గుజరాత్ జెయింట్స్ వద్ద తొమ్మిది కోట్లు ఉండగా రాయల్ చాలెంజర్స్ బెంగళూరు దగ్గర 6.15 కోట్లు ఉన్నాయి. ముంబై ఇండియన్స్ దగ్గర 5.75 కోట్లు ఉన్నాయి. ఇక ఈ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ మెగా వేలం మధ్యాహ్నం మూడున్నర గంటలకు జరగనుంది. ఈ మెగా వేలం ప్రసారాలు స్టార్ స్పోర్ట్స్, జియో హాట్ స్టార్ లో రానున్నాయి.


## టీమిండియా ఘోర ఓటమి.. గిల్ మోటివేషనల్ పోస్ట్

దక్షిణాఫ్రికా చేతిలో భారత జట్టు ఓడిపోవడంపై కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తొలిసారిగా స్పందించారు. భారత జట్టు ఓటమి పాలు కావడంపై కాస్త ఎమోషనల్ అయ్యారు. దక్షిణాఫ్రికాటై వాష్ అయిన ప్రశాంత సముద్రాలు ఎలా ముందుకు సాగాలో నేర్పించబోవని, కానీ తుఫాన్లు మాత్రం బలమైన చేతులను తయారు చేస్తాయంటూ అదిరిపోయే సందేశాన్ని పోస్ట్ చేశారు గిల్. తామంతా ఒకరినొకరం నమ్ముకుని ముందుకు సాగుతామని, ఇందులో గెలుపు, ఓటములు సహజమేనంటూ వెల్లడించారు. కానీ కాస్త ఓపిక పడితే, మంచి ఫలితాలు ఉంటాయి అంటూ అర్థం వచ్చేలా గిల్ పేర్కొన్నారు. దీంతో శుభ్‌మన్ గిల్ చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దక్షిణాఫ్రికా వర్సెస్ భారత జట్టు మధ్య ఇటీవల ప్రారంభమైన టెస్టు సిరీస్ నేపథ్యంలో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కు ఊహించని పరిణామం ఎదురైంది. మొదటి టెస్ట్ సందర్భంగా బ్యాటింగ్ చేసే క్రమంలో శుభ్‌మన్ గిల్ మెడ పట్టేసింది. అప్పటి నుంచి వైద్యుల సమక్షంలోనే ట్రీట్మెంట్ తీసుకుంటున్నాడు భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్. అయితే ఈ గాయం కారణంగా టోర్నమెంట్ నుంచి శుభ్‌మన్ గిల్ దూరమయ్యాడు. దీంతో రిషబ్ పంతుకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది బీసీసీఐ. అయితే గిల్ ఈ టెస్ట్ సిరీస్ ఆడి ఉంటే, ఫలితాలు తారుమారు అయ్యేవి. బ్యాటర్లు చేతులు ఎత్తేయడంతోనే భారత జట్టు ఓడిపోయింది. అదే గిల్ ఆడి ఉంటే కచ్చితంగా భారత జట్టు గట్టి పోటీ ఇచ్చేది. కాగా నవంబర్ 30వ తేదీ నుంచి దక్షిణాఫ్రికా వర్సెస్ భారత జట్టు మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్ కు కూడా భారత కెప్టెన్ గిల్ దూరం అయిన సంగతి తెలిసిందే.




## అప్పటి వరకు గౌతమ్ గంభీరే కోచ్

టీమ్ఇండియా ఇంతకుముందు న్యూజిలాండ్ చేతుల్లో స్వదేశంలో వైట్‌వాష్‌కు గురైంది. ఆ చేదు జ్ఞాపకాలు ఇంకా పూర్తిగా చెరిగిపోకముందే.. తాజాగా దక్షిణాఫ్రికా చేతిలోనూ సొంతగడ్డపై 0–2 తేడాతో సిరీస్ కోల్పోయింది. గంభీర్ కోచ్‌గా వచ్చిన 16 నెలల కాలంలో టీమ్ఇండియా మూడు టెస్ట్ సిరీస్‌లు ఓడిపోయింది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాపై ఓటమి పాలైంది. ఇప్పటివరకు భారత జట్టు 19 టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే కేవలం 7 మ్యాచుల్లోనే విజయం సాధించింది. ఏకంగా 10 టెస్టుల్లో పరాజయం పాలైంది. 2 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. గెలుపు శాతం కేవలం 36.82గా ఉంది. ఈ నేపథ్యంలో టీమ్ఇండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను ఆ పదవి నుంచి తప్పించాలని డిమాండ్లు ఊపందుకుంటున్నాయి. గువాహటి టెస్ట్ మ్యాచ్ అనంతరం మైదానంలోని పలువురు అభిమానులు సైతం గంభీర్ రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. కానీ బీసీసీఐ మాత్రం కోచ్ గౌతమ్ గంభీర్‌కు మద్దతుగా నిలుస్తోంది! 'బీసీసీఐ తొందరపాటుగా ఏ నిర్ణయాలూ తీసుకోదు. ప్రస్తుతం టీమ్ఇండియా మార్పు దశలో ఉంది. వరల్డ్ కప్ సమీపిస్తున్న నేపథ్యంలో కోచ్ గౌతమ్ గంభీర్ విషయంలో ఇప్పటికిప్పుడు ఏ నిర్ణయమూ తీసుకోం. అతడి కాంట్రాక్ట్ 2027 వరల్డ్ కప్ వరకు ఉంది. బీసీసీఐ.. సెలక్టర్లు, టీమ్ మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి ముందుకుసాగుతుంది. కానీ కోచ్ విషయంలో సంచలన నిర్ణయాలూ ఏమీ ఉండవు' అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి తెలిపారు.




## పెనాల్టీ స్ట్రోక్‌తో మలేషియాపై భారత్ గెలుపు




సుల్తాన్ అజ్లాన్ షా హాకీ టోర్నమెంట్‌లో భారతజట్టు మరో విజయాన్ని సొంతం చేసుకుంది. మంగళవారం ఉత్కంఠపోరులో బెల్జియం చేతిలో ఓడిన భారత్.. బుధవారం జరిగిన మూడో లీగ్ మ్యాచ్‌లో ఆతిథ్య మలేషియాపై సంచలన విజయం సాధించింది. చివరి క్వార్టర్‌లో లభించిన పెనాల్టీ స్ట్రోక్‌తో భారత్ 4–3గోల్స్ తేడాతో ఆతిథ్య జట్టుకు ఝలక్ ఇచ్చింది. సుల్తాన్ అజ్లాన్ షా హాకీ స్టేడియంలో మలేషియాతో జరిగిన పోరులో చివరి క్వార్టర్‌కు ముందు ఇరుజట్లు 3–3గోల్స్‌తో సమంగా ఉన్నాయి. ఈ క్రమంలో మ్యాచ్ డ్రా అవుతుందనుకునే దశలో చివరి నిమిషాల్లో దక్కిన పెనాల్టీ స్ట్రోక్‌ను సంజరు కొట్టడంతో భారత్ విజయం సాధించి ఊపిరి పీల్చుకుంది. ఈ గెలుపులో భారత్ ఫైనల్ బెర్త్‌పై ఆశలను సజీవం నిలుపుకుంది. భారత్ తరఫున సెల్వమ్(7వ ని.), సుఖ్‌జీత్ సింగ్(21), అమిత్ రోహిదాస్(39)కి తోడు సంజరు 53వ ని.లో గోల్స్ చేశారు. ఇక మలేషియా తరఫున ఫైజల్(13), ఫిత్రి సారి(36), మర్హాన్(45) ఒక్కో గోల్ కొట్టారు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారత్ 7వ, మలేషియా 12వ ర్యాంక్‌లో ఉన్నాయి. తొలి లీగ్ మ్యాచ్‌లో కొరియాపై 1–0తో నెగ్గిన భారత్.. రెండో లీగ్ మ్యాచ్‌లో బెల్జియం చేతిలో 2–3గోల్స్ తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే. ఇతర పోటీల్లో న్యూజిలాండ్ జట్టు 4–2గోల్స్‌తో కెనడాను, బెల్జియం 6–2గోల్స్‌తో కొరియాను ఓడించాయి. గురువారం జరిగే నాల్గో లీగ్ మ్యాచ్‌లో భారత హాకీ జట్టు న్యూజిలాండ్‌తో తలపడనుంది.

# చక్కని ఆరోగ్యం

## తెల్లవారుజామునే గుండెపోటు ఎందుకు వస్తుంది?

హార్ట్ ఎటాక్ లు.. స్ట్రోక్..లు, కార్డియాక్ అరెస్ట్ లు వంటివి ఎర్లీ మార్నింగ్ ఎక్కువగా వస్తుంటాయని దాక్టర్లు చెబుతున్నారు. అయితే తీవ్ర ఒత్తిడితో హార్మోన్లు పెరిగడం.. రక్తం చిక్కబడడంతో.. గుండెపోట్లు వచ్చే అవకాశాలున్నాయని కార్డియాలజిస్టు వెల్లడించారు. సకాలంలో వీటిని గుర్తించి.. వైద్య సహాయం పొందడంతో.. బయట పడవచ్చని అంటున్నారు. అయితే గుండెపోట్లు ఎక్కువగా తెల్లవారు జామునే వస్తాయో.. దాక్టర్లు వెల్లడించారు. ఈ మధ్య కాలంలో చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిలో ఈ గుండెపోట్లు వస్తున్నాయి. వీటికి కరెక్ట్ టైం వైద్యం అందించకపోతే.. ప్రాణాలు పోయే పరిస్థితి రావచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. గుండెపోట్లు తెల్లవారుజామున ఉదయం 4:00 గంటల నుండి 8:00 గంటల మధ్య రావడం చాలా సాధారణమని వైద్య నిపుణులు తెలిపారు. అయితే.. వీటిని సకాలంలో గుర్తిస్తే.. ప్రమాదం నుంచి బయట పడే అవకాశాలు లేకపోలేదని కార్డియాలజిస్టులు చెబుతున్నారు. హార్మోన్లు ఎక్కువ



కార్టిసాల్ స్థాయిలు పెరగడంతో ×-1 అనే ఎంజైమ్.. రక్తం గడ్డకట్టడాన్ని విచ్ఛిన్నం చేసే శరీరం యొక్క సహజ సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. అయితే రాత్రి టైంలో ఎక్కువగా నీరు తాగక పోవడం వల్ల కూడా.. రక్తం డిహైడ్రేషన్‌కు గురై చిక్కగా మారే అవకాశం ఉంటుందని దాక్టర్లు చెబుతున్నారు. మేము ఈ సమాచారాన్ని ఇంటర్నెట్ నుంచి గ్రహించామని గ్రహించాలి. మీరు ఏదయినా.. సలహాలు, సూచనలు కావాలంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

దంతో గుండె పోట్లు వస్తాయని దాక్టర్లు తెలిపారు. అంతే కాకుండా మనం మేల్కొనే సమయంలో, కార్టిసాల్, కాటెకోలమైన్‌లు వంటి ఒత్తిడి హార్మోన్ల స్థాయిలు ఒక్కసారిగా పెరిగిపోతాయి. దీంతో.. గుండెపోటు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ హార్మోన్ల పెరుగుదల రక్తపోటు, హృదయ స్పందన రేటును పెంచుతుంది.. అంతే కాకుండా హృదయనాళ వ్యవస్థపై తీవ్రమైన ఒత్తిడిని కలిగించడంతో.. గుండె పోట్లు, స్ట్రోక్స్ ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంది. ఎర్లీ మార్నింగ్ గుండె పోటు రావడానికి ప్రధాన కారణం రక్తం గడ్డకట్టడం. ఉదయం

## ఈ నీరు తాగితే ఆ సమస్యలన్నీ పరార్..

సాధారణంగా మునగ ఆకులు, కాండం అత్యంత ఆరోగ్యకరమైన కూరగాయలలో ఒకటి. వీటిలో ఉన్న అద్భుతమైన పోషక విలువలు, ఔషధ గుణాల కారణంగా మునగను వండర్ వెజిటబుల్ అని కూడా పిలుస్తారు. మునగ ఆకులు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లకు నిలయం. వీటిలో విటమిన్లు , , జు, డీ6 తో పాటు ప్రోటీన్, కాల్షియం, ఐరన్ జింక్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. జీర్ణక్రియ – శక్తి: మునగ ఆకులలో ఫైబర్, టిన్ నియంత్రణ:ఫైబర్, అమైనో ఆమ్లాలు అధికంగా ఉండే మునగ ఆకు నీరు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్ నియంత్రణకు ఇది చాలా మేలు చేస్తుంది. అదేవిధంగా మునగ ఆకు నీటిలో విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచడానికి ఇది ఒక అద్భుతమైన పానీయం. ఇది అనేక అంటు వ్యాధుల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. కీళ్ల నొప్పుల నివారణ: మునగలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. మునగ ఆకు నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, వాపులు రాకుండా నివారించవచ్చు.మునగ ఆకులలో ఎముకల ఆరోగ్యానికి అత్యంత కీలకమైన కాల్షియం, ఫాస్ఫరస్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా ఉంచడంలో తోడ్పడతాయి. చర్మం – జుట్టు ఆరోగ్యం: చర్మం: విటమిన్ సి సమృద్ధిగా ఉండటం వల్ల మునగ ఆకు నీరు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది, కాంతినిస్తుంది. జుట్టు: విటమిన్లు, ప్రోటీన్లతో నిండిన మునగ ఆకు నీరు జుట్టు మూలాలను బలోపేతం చేసి, జుట్టు ఆరోగ్యానికి తోడ్పడుతుంది. నిద్ర: రాత్రిపూట మెగ్నీషియం కలిగిన మునగ ఆకు నీటిని తాగడం వల్ల మనసుకు ప్రశాంతత లభించి, మంచి, గాఢమైన నిద్ర పడుతుంది. మునగ ఆకులను ఆహారంలో భాగం చేసుకోవడం లేదా మునగ ఆకు నీటిని రోజూ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఇది కేవలం ఒక కూరగాయ మాత్రమే కాదు, పోషకాహార శక్తి కేంద్రం.



సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలకు ప్యారంగా పనిచేస్తుంది. ముఖ్యంగా రాత్రిపూట మునగ ఆకు నీటిని తాగడం వల్ల ఉదయం మలబద్ధకం సమస్యను నివారించవచ్చు. శరీరానికి తక్షణ శక్తిని అందించడానికి మునగ ఆకు నీరు చాలా మంచిది. ఇందులో ఉండే ఐరన్, విటమిన్ సి అలసటను దూరం చేసి, రోజువారీ పనులకు అవసరమైన శక్తిని అందిస్తాయి. దయాబె

## చలికాలంలో రోజూ స్నానం చేస్తే ఆయుష్షు తగ్గుతుందా..?


స్నానం ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమన్న భావన అందరిలోనూ ఉంది. ఉదయం స్నానం చేస్తే శరీరం తేలికగా ఉంటుంది, మనసు ఫ్రెష్‌గా మారుతుంది. కానీ.. చలికాలం వచ్చేసరికి చాలా మందికి స్నానం చేయాలనే ఉత్సాహం తగ్గిపోతుంది. చల్లని గాలి, చల్లటి నీరు శరీరాన్ని వణికిస్తాయి కాబట్టి వేడి నీటిని ఆశ్రయిస్తారు. కానీ ఏ నీటితో స్నానం చేయడం, ఎక్కువసేపు నీటిలో ఉండడం వల్ల చర్మం సహజ రక్షణ పొర బలహీనం కావడం సహజం. ప్రత్యేకంగా శరీరాన్ని తరచూ కడుగుతూ ఉండటం వల్ల బయట నుంచి వచ్చే జీవాణువులకు నిరోధకంగా పనిచేసే సహజ నూనె తగ్గిపోతుంది. పైగా చలికాలంలో చర్మం మరింత పొడిబారే అవకాశం ఉంటుంది. అయితే.. చలికాలం నేపథ్యంలో "స్నానం మానేస్తే ఆయుష్షు పెరుగుతుంది" అని వచ్చే ఓ పరిశోధన వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. శరీర ఉష్ణోగ్రత తగ్గితే జీవక్రియ నెమ్మదిస్తుంది, ఆక్సీకరణ ఒత్తిడి తక్కువ అవుతుంది, అందువల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుందని కొన్ని ప్రయోగాలు సూచించాయి. కానీ.. ఇందులో నిజం లేదంటున్నారు నిపుణులు.. ఈ పరిశోధనలన్నీ జంతువులపై చేసిన అధ్యయనలు మాత్రమే అంటున్నారు. మానవులపై ఇదే ప్రభావం ఉంటుందని ఇంకా ఎలాంటి స్పష్టమైన ఆధారాలు లేవని స్పష్టం చేశారు. శీతాకాలంలో స్నానం చేయకపోతే ప్రాణాయుష్షు పెరుగుతుందని వాదనలకు శాస్త్రీయ మద్దతు లేదు. అదే సమయంలో రోజూ స్నానం చేయాల్సిన అవసరం లేదన్న అభిప్రాయం కూడా పెరిగింది. అపును స్నానం పట్ల భయం అవసరం లేదు.. అలానే అధిక శ్రద్ధ కూడా అవసరం లేదు. రోజంతా బయట తిరిగే వారు, ఎక్కువగా చెమట పట్టే శ్రమ చేసే వాళ్లు తరచూ స్నానం చేయవచ్చు. కానీ ఇంట్లోనే ఉండే వారు లేదా పొడి వాతావరణంలో ఉన్నవారు రోజూ సబ్బుతో రుద్దాల్సిన అవసరం లేదు. ముఖ్యంగా శరీరాన్ని శుభ్రంగా ఉంచడం, తడిగా ఉంచడం, సరైన ఉష్ణోగ్రతతో త్వరగా చేయడం చాలు. స్నానాన్ని ఆరోగ్య శత్రువుగా కాకుండా, లిన అలవాటుగా స్నానం చేసేటప్పుడు పాటించాల్సిన వారు, శరీరక శరీరాన్ని రుద్ది కడ చలికాలంలో చర్మాన్ని నీటి స్నానం అందుకే గ్యానికి శరీర స్వభావం ప్రకారం పాటించా సూచనలు అల చూడాలి. పుదు జాగ్రత్తలు ఉన్నాయి..



వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రతిరోజూ శరీరాన్ని గట్టిగా రుద్ది కడగడం వల్ల చర్మం మీద ఉండే మేలైన బ్యాక్టీరియా తగ్గిపోతాయి. ఈ సూక్ష్మజీవులు చర్మాన్ని రక్షించడమే కాకుండా రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఎక్కువ వేడి నీటితో స్నానం చేస్తే ఈ సమస్య మరింత పెరుగుతుంది. దర్మం పగుళ్లు పడటం, ఎర్రగా మారటం, ఇన్ఫెక్షన్లు లోనయ్యే అవకాశం ఉంటుంది.

## పళ్లు తోముకునేటప్పుడు ఈ తప్పులు చేయకండి..

మన దైనందిన జీవితంలో సరైన సమయంలో ఆహారం తినడం, నిద్రపోవడంపై మనం ఎక్కువ ఫోకస్ పెడతాం. కానీ, మన దంతాలను ఎలా తోముకుంటున్నాం అనే దానిపై మాత్రం పెద్దగా పట్టించుకోం. చాలామంది బలంగా రుద్దితేనే పళ్లు శుభ్రపడతాయని అనుకుంటారు. కానీ ఈ విధానం ఆరోగ్యానికి ప్రమాదకరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. డాక్టర్ జనని జయపాల్ ప్రకారం.. బలంగా పళ్లు తోముకోవడం తప్పు. ఇలా బలంగా రుద్దడం వల్ల చిగుళ్లు దెబ్బతిని రక్తం కారడం జరగవచ్చు. దంతాలు శుభ్రపడటానికి బలం కాదు, సరైన పద్ధతి ముఖ్యం. దీనికి సంబంధించి ఆమె కొన్ని కీలక చిట్కాలను వెల్లడించారు. మీరు ఎడమ చేతివాటం వారైతే, కుడి చేతితో బ్రష్ చేయండి. మీరు కుడి చేతివాటం వారైతే, ఎడమ చేతితో బ్రష్ చేయండి. ఇలా చేయడం వల్ల బలం తగ్గుతుంది. దంతాలకు గాయం కాదు. అదేవిధంగా టూత్ బ్రష్ హ్యాండిల్‌ను కేవలం 3 వేళ్లతో మాత్రమే పట్టుకోండి. మొత్తం చేయి ఉపయోగించడం వల్ల ఎక్కువ బలం పడుతుంది, అది చిగుళ్లను గీరుతుంది. ఫ్లెక్సిబుల్ బ్రష్: ఫ్లెక్సిబుల్ టూత్ బ్రష్ వాడటం వల్ల కూడా బలం తగ్గుతుంది. మీరు ఎంత బలం ఉపయోగిస్తున్నారో తెలియాలంటే, ఎలక్ట్రిక్ టూత్ బ్రష్ ఉపయోగించడం మంచిది. సరైన బ్రషింగ్ విధానం: దంతాలు ఆరోగ్యంగా ఉండాలంటే, రోజుకు రెండుసార్లు పళ్లు తోముకోవడంతో పాటు కొన్ని పద్ధతులు పాటించాలి. టూత్ బ్రష్‌ను దంతాలకు 45 డిగ్రీల కోణంలో పట్టుకోవాలి.చిగుళ్ల వైపు నుండి మెల్లగా కదిలిస్తూ రుద్దాలి. కనీసం 2 నిమిషాలు పాటు పళ్లు తోముకోవాలి. చాలామందికి తిన్న వెంటనే పళ్లు తోముకునే అలవాటు ఉంటుంది. అయితే ఏదైనా తిన్న తర్వాత లేదా ఏదైనా తాగిన తర్వాత కనీసం 30 నిమిషాల వరకు పళ్లు తోముకోవడం మానేయాలి. ఎందుకంటే ఈ సమయంలో ఎనామిల్ బలహీనంగా ఉంటుంది. వెంటనే బ్రష్ చేయడం వలన అది దెబ్బతినవచ్చు. తిన్న 30 నిమిషాల తర్వాత పుష్కలంగా నీరు త్రాగడం మీ దంతాలకు మంచిది. బ్రేక్‌ఫాస్ట్ తినడానికి ముందే పళ్లు తోముకోవడం చాలా ముఖ్యం. పళ్లు తోముకున్న వెంటనే నీటితో బాగా పుక్కిలించకూడదు. ఎందుకంటే దంతాలను రక్షించే ఫ్లోరైడ్ తుడిచిపెట్టుకుపోతుంది. దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే ఈ చిన్న చిన్న చిట్కాలను పాటిస్తే సరిపోతుంది.




## అంజీర్ పండ్లను తినడం వల్ల కలిగే లాభాలు..

ఆయుర్వేద నిపుణుడు ఆచార్య బాలకృష్ణ ప్రకారం, రోజుకు రెండు అంజీర్ (అంజూర) పండ్లను మన దినచర్యలో చేర్చుకోవడం ఆరోగ్యానికి అనేక ప్రముఖ లాభాలను అందిస్తుంది. అంజీర్ పండ్లలో ఫైబర్, కాల్షియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడం వల్ల శరీరానికి విభిన్న రకాలుగా మేలు చేస్తాయి. జీర్ణక్రియ మెరుగుపడుతుంది – అధిక ఫైబర్ ఉండడం వల్ల మలబద్ధకం తగ్గుతుంది, గట్ హెల్త్ మెరుగుపడుతుంది.రక్తహీనతను తగ్గిస్తుంది – ఐరన్ సమృద్ధిగా ఉండడం వల్ల హీమోగ్లోబిన్ స్థాయిలను పెంచడంలో సహాయపడుతుంది. కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది – యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో తోడ్పడతాయి.ఎముకలు బలపడతాయి – కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.రక్తపోటు నియంత్రణ – పొటాషియం అధికంగా ఉండడం వల్ల బ్లడ్ ప్రెషర్‌ను స్థిరంగా ఉంచడంలో సహాయం చేస్తుంది.ఎలా తింటే ఎక్కువ ప్రయోజనం? రాత్రి 2–3 అంజీర్ పండ్లను నీటిలో నానబెట్టి, ఉదయం ఖాళీ కడుపుతో తింటే మరింత మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. బలహీనంగా ఉన్నవారు అంజీర్ పండ్లను ముందుగా పాలలో నానబెట్టి తింటే శరీరానికి కావాల్సిన ముఖ్యమైన పోషకాలు అందుతాయి. అంజీర్ పండ్లు రుచికరమే కాకుండా ఆరోగ్యపరంగా కూడా ఎంతో ప్రయోజనకరమైనవి. వాటిలో ఉన్న సహజ ఔషధ గుణాలు మన మొత్తం ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడతాయి. అందుకే ఆరోగ్యకరమైన ఆహారం కోరుకునే వారికి అంజీర్ పండ్లు ఉత్తమ ఎంపికగా పరిగణించబడుతున్నాయి.




## చేపలు తిన్నారంటే.. అనారోగ్యానికి ఫుల్ స్టాప్..

ప్రపంచంలోని అత్యంత ఆరోగ్యకరమైన ఆహారాలలో చేపలు ఒకటి. ఇందులో అనేక పోషకాలు కూడా ఉన్నాయి. నాణ్యమైన ప్రొటీన్‌తో పాటు ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్–డి, విటమిన్–బి2, ఐరన్, జింక్, అయోడిన్, మెగ్నీషియం, పొటాషియం వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు ఇందులో ఉంటాయి. చేపలను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అదే సమయంలో డిప్రెషన్, టైప్–1 మధుమేహం వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. చేపలను వారానికి కనీసం రెండుసార్లు తీసుకోవాలి. మెదడుకు మేలు చేస్తుంది: పరిశోధన ప్రకారం.. చేపలలో మెదడుకు మేలు చేసే ఒమేగా –3 కొవ్వు ఆమ్లాలు ఉన్నాయి. అలాగే, మానవ మెదడులో కనిపించే మెమ్బ్రేన్ అ–3 ఫీలకు చేపలు చాలా ఎంతో మేలు చేస్తాయి. అంతే కాకుండా వృద్ధులలో డిమెన్షియా వంటి మతిమరుపును కూడా చేపలు నివారిస్తాయి. గర్భధారణ సమయంలో చేపలు తినడం మంచిదని, ఎందుకంటే పిల్లల మెదడు అభివృద్ధి చెందుతుందని కూడా ఒక అధ్యయనంలో తేలింది. ఒత్తిడిని కలిగిస్తుంది: చేపలు తినడం వల్ల శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. రోజూ చేపలను తినే వ్యక్తులు ఎలాంటి మానసిక ఆరోగ్య సంబంధిత వ్యాధుల బారిన పడరని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాకుండా, చేపలు ఒత్తిడి, ఆందోళన, టెన్షన్‌ను కూడా తగ్గిస్తాయి.గుండె సంబంధిత వ్యాధులకు:: హృద్రోగులకు కూడా చేప చాలా మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ గుండెకు బలం చేకూరుస్తాయి. ఒమేగా–3 ట్రైగ్లిజరైడ్స్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. అందుకే చేపలను మీ డైట్ లో చేర్చుకోవాలి.



# సినిమా

# నాకు ఇష్టమైన రోల్ ఇదే..



'వినాయకుడు, విలేజ్‌లో వినాయకుడు, కేరింత' వంటి చిత్రాలను ప్రేక్షకులకు అందించిన డైరెక్టర్ సాయికిరణ్ అడివి దర్శకత్వంలో రాబోతున్న లేటెస్ట్ మూవీ '16 రోజుల పండగ'. ఈ చిత్రంతో సాయి కృష్ణ దమ్మాలపాటి హీరోగా పరిచయం అవుతున్నారు. గోపిక ఉదయన్ హీరోయిన్. ఈ చిత్రంలో రేణు దేశాయ్, అనసూయ భరద్వాజ్, వెన్నల కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రదా పిక్చర్స్, సాయి సినీ చిత్ర బ్యానర్ పై ప్రొడక్షన్ నెం–1గా సురేష్ కుమార్ దేవత, హరిత దుద్దుకూరు, ప్రతిభ అడివి నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా స్టార్ట్ అయింది. ముహూర్తపు సన్నివేశానికి కోన వెంకట్, కేకే రాధా మోహన్ నిర్మాతలకి స్క్రిప్ట్ అందించారు. డైరెక్టర్ శేఖర్ కమ్ముల క్లాప్ కొట్టారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కెమరా స్విచాన్ చేశారు. ఫస్ట్ షాట్‌కు డి సురేష్ బాబు గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాతలు అల్లు అరవింద్, మైత్రి రవి దామోదర ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరై టీమ్‌కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సాయి కిరణ్ అడివి మాట్లాడుతూ.. ప్రదా పిక్చర్స్, సాయి సినీ చిత్ర బ్యానర్ పై '16 రోజుల పండగ' సినిమా ఈ రోజు ప్రారంభం కావడం ఆనందంగా ఉంది. ఈ వేడుకకు వచ్చిన శేఖర్ కమ్ముల, సురేష్ బాబు, కోన వెంకట్, రాధా మోహన్‌లకు ధన్యవాదాలు. '16 రోజుల పండగ' టైటిల్‌ని సజెస్ట్ చేసింది కృష్ణ వంశీ. ఆయనకి కథ విపరీతంగా నచ్చి ఈ టైటిల్ పెట్టమని చెప్పారు. కృష్ణ వంశీకి థాంక్ యూ' అని అన్నారు. రేణు దేశాయ్ మాట్లాడుతూ.. సాయి కిరణ్ కోవిడ్ లాక్ డౌన్‌కి ముందే ఈ కథ చెప్పారు. నాకు చాలా నచ్చింది. వెంటనే చేస్తానని చెప్పాను. ఇందులో అత్తమ్మ రోల్ చేస్తున్నాను. నా ఏజ్‌కి సరిపోతుందా అనిపించింది.

# నిజాయితీగా కష్టపడితే దేవుడు సక్సెస్ ఇస్తాడు



నిజాయితీగా కష్టపడి సినిమా చేస్తే దేవుడు సక్సెస్ ఇస్తాడు అంటున్నాడు హీరో శ్రీ విష్ణు. అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటించిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా లేటెస్ట్‌గా థియేటర్స్‌లో రిలీజై ఘన విజయాన్ని దక్కించుకుంది.హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ అంటూ ప్రేక్షకులు, క్రిటిక్స్ ఈ సినిమాకు ప్రశంసలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర సక్సెస్ సెలబ్రేషన్స్‌ను గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో శ్రీ విష్ణు, డైరెక్టర్ బాబీ ముఖ్య అతిథులుగా పాల్గొని సినిమాపై ప్రశంసలు కురిపించారు.డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ.. 'ఒక సినిమాతో ఇలా టీమ్ అంతా ఎమోషనల్‌గా కనెక్ట్ కావడం ఫస్ట్ టైమ్ చూస్తున్నా. అరగంట కదా అని ఈ ఈవెంట్‌కు వచ్చాను కానీ వీళ్లందరి చూస్తుంటే నేను వెళ్లాల్సిన ఫ్యామిలీ ప్రోగ్రాం క్యాన్సిల్ చేసుకున్నా. వేణు అంటే నాకు చాలా ఇష్టం. ఆయనను చూస్తుంటే నాకూ ప్రొడ్యూసర్ కావాలని ఉంది. డైరెక్టర్ సాయిలు అమీర్ పేట ఛాలెంజ్ చేసినప్పుడు ఒక సాటి డైరెక్టర్ గా భయమేసింది. కానీ ఈ రోజు సాయిలు బాక్సాఫీస్ బద్దలు కొట్టే సక్సెస్ ఇచ్చాడు. అఖిల్, తేజస్వినీ మరిన్ని మంచి మూవీస్ చేయాలి. చైతన్యకు మంచి ఫ్యూచర్ ఉంది. ఈ సినిమా చూడండి అని చెప్పాల్సిన పని లేదు. ఈ వేదిక మీద కనిపిస్తున్న ఆనందమే విజయాన్ని చూపిస్తోంది' అన్నారు. హీరో శ్రీ విష్ణు మాట్లాడుతూ.. 'మనం నిజాయితీగా కష్టపడి పనిచేస్తే విజయాన్ని దేవుడు తప్పకుండా అందిస్తాడు. ఈ టీమ్‌కు కూడా అలాంటి సక్సెస్ అందించాడు. ఈ యంగ్ టీమ్ సక్సెస్ సెలబ్రేషన్స్‌లో పాల్గొనడం నాకొక హ్యాపీ మూవ్మెంట్. దేవుడు మనుషుల రూపంలోనే మనకు హెల్ప్ చేస్తుంటాడు. మా కెరీర్ బిగినింగ్‌లో ఎవరు హెల్ప్ చేసినా దేవుడిగా భావించేవాళ్లం. ఇప్పుడు నెలకో కంటెంట్ ఉన్న చిన్న సినిమా రిలీజ్‌కు తీసుకొస్తూ వంశీ నందిపాటి, బన్నీ వాస్ అలాంటి ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిబిలిటీ వంశీ, బన్నీ వాస్‌కు లైఫ్‌లో చాలా హెల్ప్ అవుతుంది.

# ప్రభాస్ సినిమాలో ఆఫర్ రావడాన్ని నమ్మలేదు



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న వరుస చిత్రాల్లో 'ది రాజాసాబ్' ఒకటి. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతోన్న ఈ మూవీకి మారుతి దర్శకత్వం వహిస్తున్నాడు. హారర్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, వివేక్ కూచిబొట్ల ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇందులో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్‌తో పాటు రిద్ధి కుమార్ కూడా హీరోయిన్‌గా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన ట్రైలర్, టీజర్‌లో ఈ హీరోయిన్స్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ రిద్ధి కుమార్.. అసలు ఈ సినిమాలో తాను ఎలా భాగం అయిందో చెప్పుకొచ్చింది. ఖచీ నుండి కాల్ వచ్చింది.. మేము ప్రభాస్‌తో సినిమా చేస్తున్నాము.. అందులో మిమ్మల్ని హీరోయిన్‌గా కోరుకుంటున్నాము మీకు ఇష్టమేనా అని అడిగారు. అది వినగానే నేను ప్రాంక్ కాల్ అనుకున్నా. నా మేనేజర్‌తో వెరిఫై చేయడానికి ఫోన్ చేయించాను. అప్పుడు వాళ్లు ''మీకు ప్రభాస్ తెలుసా?'' అని అడిగారు. నేను ''అవును!'' అని అన్నాను. లుక్ టెస్ట్ ఇవ్వమంటే ఇచ్చాను.. ఆడిషన్ చేశారు.. దీంతో ఈ రోజు నేను ఇక్కడ ఉన్నాను.. నిజంగా దీన్ని నేను నమ్మలేకపోయాను.. ప్రభాస్ నటిస్తున్న ది రాజాసాబ్‌లో నేను భాగం కావడం నిజంగా చాలా సంతోషంగా ఉంది' అంటూ ఆనందం వ్యక్తం చేసింది రిద్ధి కుమార్.

# ఇళయరాజా పాటల గొడవ ఆగేలా లేదు

తన పాత సినిమా పాటలను అనుమతి లేకుండా వాడుకోవడం గురించి నిర్మాణ సంస్థల మీద ఇళయరాజా చేస్తున్న యుద్ధం ఇప్పట్లో ఆగేలా లేదు. ఆ మధ్య గుడ్ బ్యాడ్ అగ్లీ గురించి కోర్టు మెట్లు ఎక్కి నెట్ ఫ్లిక్స్ వెర్షన్ లో వాటిని మార్పించే దాకా వదల్లేదు. అఫ్మోర్స్ థియేటర్ రిలీజ్ లో అందరూ చూసేశారు, అది వేరే సంగతి. తాజాగా డ్యూడ్ విషయంలోనూ ఇది రిపీట్ అయ్యింది. పర్మిషన్లు లేకుండా సాంగ్స్ తీసుకున్నారు కాబట్టి వాటిని మార్చడమో లేదా బ్యాన్ చేసేలా చర్యలు తీసుకోవాలని



రాజా తరపున లాయర్ చెన్నై హై కోర్టులో వాదించారు. అయితే జడ్జ్ ఈ సందర్భంగా పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. అసలు ఇంత కాలం ఎందుకు మౌనంగా ఉంటున్నారని, రిలీజ్ అయిపోయి ఓటిటిలో వచ్చే దాకా ఎందుకు ఆగుతున్నారని రాజా న్యాయవాదిని ప్రశ్నించారు. మూడు దశాబ్దాల తర్వాత కూడా ఇళయరాజా పాటలను జనం ఆస్వాదిస్తున్నప్పుడు ఇప్పుడెందుకు వద్దంటున్నారని అడిగారు. దీనికి బదులుగా పాటల కాపీ రైట్స్ తమ వద్ద ఉన్నాయని, అందుకే ఆక్షేపిస్తున్నామని లాయర్ చెప్పారు. మైత్రి తరపున న్యాయవాది వాదన వినిపిస్తూ పాటల హక్కులు ఎకో కంపెనీ నుంచి సోనీ సంస్థ కొనుక్కుందని, తాము అనుమతులు, రాయల్టీలు కట్టే వాడుకున్నామని వివరించారు. విచారణ వాయిదా పడింది. ఇటీవలే విడుదలైన తమిళ సినిమా మాస్క్ నిర్మాతలు ఇలాంటి ఇబ్బంది రాకుండా ఇళయరాజాను ముందే కలిసి అయన పర్మిషన్ తో ఏకంగా ఆరు సాంగ్స్ వాడుకున్నారు. అన్నీ క్లాసిక్ చార్ట్ బస్టర్స్ కావడం గమనార్హం. మాస్క్ పెద్దగా మేజిక్ చేయడం లేదు కానీ కెవిన్ హీరో కావడంతో ఉన్నంతలో ఏదో నెట్టుకొస్తోంది. వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాంలో హీరో ఇంట్రోకి వాడింది కూడా ఇళయరాజా పాటే. కాకపోతే ముందే అనుమతి తీసుకోవడం వల్ల సమస్య రాలేదట. ఏది ఏమైనా ఇసైజ్ఞాని పాటలు వాడుకునే విషయంలో ఇకనైనా డైరెక్టర్లు, ప్రొడ్యూసర్లు ఈ కాపీ రైట్ చట్టాలను హక్కులను బాగా చదివి ప్రొసీడ్ కావడం బెటర్.

# సంక్రాంతి బరిలో శర్వానంద్ సినిమా..



చార్మింగ్ స్టార్ శర్వానంద్ ప్రస్తుతం 'నారి నారి నడుమ మురారి' సినిమాతో బిజీగా ఉన్నాడు. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో సాక్షి వైద్య, సంయుక్త హీరోయిన్లుగా నటిస్తున్నారు.ప్రజెంట్ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే వచ్చిన ప్రతి అప్డేట్ ప్రేక్షకులను ఎంతోగానో ఆకట్టుకోగా.. ఈ చిత్రం సంక్రాంతి బరిలో రాబోతున్నట్లు ఇప్పటికే అప్డేట్ వచ్చిన విషయం తెలిసిందే. అయితే.. ఇప్పుడు ఈ రిలీజ్ డేట్‌పై కొన్ని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. నారి నారి నడుమ మురారి చిత్రం సంక్రాంతికి రిలీజ్ అవ్వడం అనేది ఇప్పుడు పూర్తిగా దాని ** ఒప్పందంపై ఆధారపడి ఉందట. ఒప్పందం కుదిరితే ఈ చిత్రం అధికారికంగా పండుగ రేసుకు వస్తుందని నెట్టింట వార్తలు వినిపిస్తున్నాయి. ఒకవేళ ఈ చిత్రం ఓటీటీ డీల్ కంప్లీట్ కాకపోతే.. సంక్రాంతి రేసులో ఉండకపోవచ్చని సమాచారం. అయితే.. ఒప్పందం కుదిరేలోపు తుది కాపీ సిద్ధంగా ఉన్నందున మిగిలిన షూటింగ్‌ను వచ్చే వారం తిరిగి ప్రారంభించడానికి బృందం సన్నాహాలు చేస్తోందని టాలీవుడ్ వర్గాల నుంచి టాక్. ఇక ఈ సినిమా ఓటీటీ డీల్‌పై ఏదో ఒక అప్డేట్ వస్తే కానీ 'నారి నారి నడుమ మురారి' సంక్రాంతికి వస్తుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

# మళ్లీ రౌడీ బేబీ జంట

సౌత్ ఇండియన్ సినిమా పాటల్లో రౌడీ బేబీది ప్రత్యేకమైన స్థానం. 2018లో వచ్చిన మారి–2 మూవీలోని ఈ పాట యూట్యూబ్‌ను ఒక ఊపు ఊపేసింది. అందులో ధనుష్, సాయిపల్లవి జోడీ కెమిస్ట్రీ, వాళ్లిద్దరి డ్యాన్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. మారి–2 సినిమాలో పెద్దగా విషయం లేకపోయినా బాగా ఆడిందంటే.. ఈ పాట ఓ ముఖ్య కారణం. ధనుష్, సాయిపల్లవిల నటన కూడా సినిమాను కొంతమేర నిలబెట్టింది. ఐతే గ్రేట్ పెర్ఫామర్లు అయిన ధనుష్, సాయిపల్లవిల కాంబినేషన్‌ను ఇంకా బెటర్ స్టోరీలో చూడాలని చాలామందికి అనిపించింది. మళ్లీ ఈ జంట కలిసి నటిస్తే చూడాలని ఎప్పట్నుంచో వారి అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకు వచ్చే ఏడాది ఈ ద్వయాన్ని మళ్లీ వెండితెరపై చూడబోతున్నాం. ధనుష్ కొత్త సినిమాలో సాయిపల్లవి కథానాయికగా ఖరారైందన్నది కోలీవుడ్



తాజా సమాచారం. ఈ ఏడాది ఇప్పటికే కుబేర, ఇడ్లీ కడై సినిమాలతో ప్రేక్షకులను పలకరించాడు ధనుష్. శుక్రవారం బాలీవుడ్ మూవీ తేరే ఇష్క్ మేతో బాక్సాఫీస్ బరిలో నిలుస్తున్నాడతను. ప్రస్తుతం అతను సూపర్ హిట్ థ్రిల్లర్ మూవీ పోర్ తొళిల్‌తో దర్శకుడిగా ఆకట్టుకున్న విఘ్నేష్ రాజా దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. దీని తర్వాత అమరన్ దర్శకుడు రాజ్ కుమార్ పెరియస్వామితో ఒక సినిమా చేయడానికి అంగీకారం కుదిరింది. ఆ సినిమాకు సాయిపల్లవిని కథానాయికగా ఖరారు చేశారట. అమరన్ మూవీలో సాయిపల్లవి పాత్రకు, నటనకు ఎంతగా ప్రశంసలు దక్కాయో తెలిసిందే. ఈ సినిమా ఆమెతో పాటు రాజ్ కుమార్‌కూ గొప్ప పేరు తెచ్చిపెట్టింది. దీంతో తన తర్వాతి సినిమాకూ సాయిపల్లవినే హీరోయిన్‌గా తీసుకుంటున్నాడు రాజ్ కుమార్.

# ఎంత బాధపడ్డానో నాకే తెలుసు

గత కొద్దిరోజులో మంచు ఫ్యామిలీలో గొడవలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఏకంగా మీడియా ముందుకే వచ్చి మంచు మనోజ్ తన తండ్రి మోహన్ బాబు, విష్ణుపై ఆరోపణలు చేశారు. దీంతో మంచు ఫ్యామిలీలో గొడవలు తారాస్థాయికి చేరినట్టు క్లారిటీ వచ్చింది. ఇక ఈ గొడవలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మంచు లక్ష్మి కీలక వ్యాఖ్యలు చేశారు. దేవుడు కనిపించి ఓ వరం కోరుకోవాలని అంటే తన కుటుంబం అంతా మళ్లీ కలిసిపోవాలని కోరుకుంటానని చెప్పారు. కుటుంబాల్లో గొడవ లు సహజం అని కానీ మనకు చివరకు మిగిలేది రక్త సంబంధీకులే అని ప్రతిక్కరూ గుర్తుంచుకోవాలి అన్నారు. ఫ్యామిలీ తో కలిసి ఉండటానికి ఎన్ని పోరా టాలు అయినా చేయాలి కానీ దూరాన్ని పెంచుకోకూడదన్నారు. తాను ముంబాయిలో ఉంటానని ఇక్కడి విషయాలు తెలిసినా వాటి గురించి బాధపడను అని కొంతమంది వార్తలు రాశారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఎంత బాధపడ్డానో తనకే తెలుసని చెప్పారు. వివాదం గురించి ఏమీ మాట్లాడలేదు కాబట్టి ఎవరికి నచ్చినట్టు వాళ్లు రాసుకున్నారని మండిపడ్డారు. ఇలాంటి వివాదాలు వస్తాయని అనుకోలేదని, తన కుటుంబం గురించి ఎంత బాధపడ్డానో తనకే తెలుసున్నారు. తన బాధ గురించి బయటివాళ్లకు తెలియాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.



# రైతన్న మీకోసం ఇంటింటా ప్రచారం



చింతూరు ,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతన్న మీకోసం ఇంటింటా ప్రచారం మండల పరిధిలోని పోతనపల్లి గ్రామంలో గురువారం రైతన్న మీకోసం ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది. రైతులకు అన్నదాత సుఖీభవ కింద రెండో విడత కేంద్ర ప్రభుత్వం 2000.రాష్ట్ర ప్రభుత్వం 5000 ఇచ్చిన మొత్తం నగదు 7000 రూపాయలు రైతు ఖాతాల్లో జమ చేయడం జరిగినది ఈ సందర్భంగా రైతులతో మాట్లాడడం జరిగింది. అనంతరం సబ్సిడీపై వచ్చిన విత్తనాలను రైతులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ . ఓబిళ్ళనేని నరసింహారావు. మండల నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు పోతనపల్లి గ్రామస్తులు రైతులు సచివాలయ సిబ్బంది బొర్రా శివరామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వై.వి.సుబ్బారావు



గుంటూరు,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నాకు అవకాశం కల్పించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా గ్రామ స్థాయి కార్యకర్తగా ప్రారంభించిన నా రాజకీయ ప్రయాణంలో, నన్ను ఈరోజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించిన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. నాకు అప్పగించిన ఈ బాధ్యతను నూటికి నూరు శాతం నిబద్ధతతో, నిజాయితీతో, రైతుల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో నిర్వర్తిస్తానని వై.వి. సుబ్బారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నాకు ఈ బాధ్యత రావడానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ గారికి, బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి శ్రీ మధుకర్ గారికి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ మట్టా ప్రసాద్ గారికి, బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు గారికి, అలాగే నా రాజకీయ ప్రయాణంలో నన్ను ప్రోత్సహించిన పెద్దలందరికీ, సహచర కార్యకర్తలందరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు. రైతుల అభివృద్ధి, సంక్షేమం, మరియు రాష్ట్రంలో బిజెపి కిసాన్ మోర్చాను బలపరిచే దిశలో ప్రతి అడుగు ముందుకు వేస్తానని, ఈ సందర్భంగా నేను హామీ ఇస్తున్నానని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై. వి.సుబ్బారావు తెలియజేశారు.

# రాపిడోతో ఏపీ పర్యాటక శాఖ జోడి

**-దేశంలోనే తొలిసారిగా 'డ్రైవర్-కం-గైడ్' సేవలు**

**-త్వరలోనే విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో సేవల ప్రారంభానికి సన్నాహాలు**



అమరావతి ,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): పర్యాటకులకు ఆంధ్రప్రదేశ్ అందాలను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాపిడో సంస్థ సహకారంతో దేశంలోనే తొలిసారిగా 'డ్రైవర్-కం-గైడ్' విధానాన్ని ఏపీ పర్యాటక శాఖ ఆవిష్కరించింది. సీఎం చంద్రబాబునాయుడు, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి మరియు రాపిడో సహ-వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి సమక్షంలో ఏపీ ప్రభుత్వానికి, రాపిడోకు మధ్య ఇటీవల విశాఖలో జరిగిన సిఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందం మేరకు ఈ సేవలను అందుబాటులోకి తెస్తున్నట్లు ఏపీ పర్యాటక శాఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఎంఓయూ ద్వారా రాపిడోలో మంచి రేటింగ్ ఉన్న డ్రైవర్లను ఎంపిక చేసి, వారికి రాష్ట్ర చరిత్ర, సంస్కృతి, ఆతిథ్యం, భద్రతపై వచ్చే నెల నుంచి పర్యాటక శాఖ ప్రత్యేక శిక్షణ ఇవ్వనుంది. త్వరలోనే విజయవాడ, తిరుపతి, విశాఖపట్నంలో ఈ సేవలు ప్రారంభించనుంది. రాపిడో యాప్‌లోనే టూరిస్ట్ ఆటోలు/క్యాబ్‌లు, పర్యాటక సర్క్యూట్ల వివరాలు అందుబాటులో ఉంటాయి. విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లలో పర్యాటకుల సౌకర్యార్థం ప్రత్యేక కో-బ్రాండెడ్ హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసి పర్యాటక సేవలను సులభతరం చేయనుంది. దీనివల్ల క్యాబ్, ఆటో డ్రైవర్లకు ఆదాయం కూడా పెరుగుతుంది. టెక్నాలజీ సాయంతో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్, పర్యాటక రవాణాలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని పర్యాటక శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం భారతదేశంలోనే మొట్టమొదటి కార్యక్రమం కాగా, ప్రపంచవ్యాప్తంగా అరుదైన కార్యక్రమాల్లో ఒకటిగా నిలవనుందని మంత్రి కందుల దుర్గేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు సుప్రీంలో ఊరట

- డిఫాల్ట్ బెయిల్‌ను రద్దు చేసిన హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే
- తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు లొంగిపోవాల్సిన అవసరం లేదని వెల్లడి
- నిందితులను కస్టడీలో ఉంచి ఏం సాధిస్తారని ప్రశ్నించిన ధర్మాసనం
- కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వానికి నోటీసులు



అమరావతి నవంబర్ 27 (వుదయం ప్రతినిధి):ఏపీ మద్యం కుంభకోణం కేసులో నిందితులుగా ఉన్న కె ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు సుప్రీంకోర్టులో తాత్కాలిక ఉపశమనం లభించింది. వారికి ట్రయల్ కోర్టు మంజూరు చేసిన డిఫాల్ట్ బెయిల్‌ను ఏపీ హైకోర్టు రద్దు చేస్తూ, ఈ నెల 26లోపు లొంగిపోవాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడేంత వరకు నిందితులు లొంగిపోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ, హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో విచారణ వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ కేసులో 400 మంది సాక్షులు ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ప్రాసిక్యూషన్ ఎంతమంది సాక్షులను చూపినా, విచారణ క్రమంలో ఆ జాబితా సగానికి తగ్గిపోవచ్చని అభిప్రాయపడ్డారు. "వారిని కస్టడీలో ఉంచడం ద్వారా ఏ ప్రయోజనం సాధిస్తారు? నిందితుల్లో ఒకరు సీనియర్ ఆఫీసర్. ఒకవేళ వాళ్లు సాక్షులను ప్రభావితం చేస్తారని భావిస్తే, మేము కొన్ని షరతులు విధిస్తాం'' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్లపై పది రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈలోగా పిటిషనర్లకు లొంగుబాటు నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. అయితే, ట్రయల్ కోర్టు విధించిన షరతులు యథాతథంగా వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును తాము తప్పుపట్టడం లేదని, కేవలం మధ్యంతర రక్షణ మాత్రమే కల్పిస్తున్నామని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

# రైతన్నా మేమున్నాం

- మంత్రి కందుల దుర్గేష్
- తాడిపర్రులో "రైతన్నా మీ కోసం" కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్
- అన్నదాతల కోసం కూటమి ప్రభుత్వం ఏం చేస్తుందో, భవిష్యత్ లో ఏం చేయబోతుందో చెబుతూ సీఎం రాసిన లేఖను కరపత్రాల రూపంలో పంపిణీ చేసిన మంత్రి దుర్గేష్
- రూ. 15 లక్షల గోదావరి పుష్కరాల నిధులతో తాడిపర్రు గ్రామ శివాలయానికి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ



నిడదవోలు,నవంబర్ 27 (వుదయం ప్రతినిది): అన్నదాతల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.నవంబర్ 24 నుండి డిసెంబర్ 2 వరకు ప్రభుత్వం రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని చేపట్టిన నేపథ్యంలో మంత్రి కందుల దుర్గేష్ శనివారం నిడదవోలు నియోజకవర్గంలోని తాడిపర్రు గ్రామానికి వెళ్లి అన్నదాతలను స్వయంగా కలిశారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన రైతన్నా మీ కోసం కార్యక్రమంలో రైతులతో కలిసి పాల్గొన్నారు. రైతుల సమస్యలను అడిగి తెలుకున్నారు. అన్నదాతలకు అండగా ఉండేందుకు కూటమి ప్రభుత్వం వ్యవసాయంలో నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయంలో సాంకేతికత, ఆహార శుద్ధి, ప్రభుత్వ మద్దతు, పాడి రైతులకు అండ, ప్రకృతి సేద్యం, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర పటిష్టమైన పంచ సూత్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ క్రింద అందిస్తున్న ఆర్థిక సాయం, ధాన్యం సేకరించిన 4 గంటల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ, గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు విడుదల, ప్రకృతి విపత్తులకు పంట నష్టపోయిన రైతులకు పరిహారం తదితర కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న మేలును వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రైతన్నల కోసం ఇప్పటివరకు ఏం చేసింది, భవిష్యత్ లో చేయనుందో తెలిపేలా సీఎం రాసిన లేఖను కరపత్రాల రూపంలో పంపిణీ చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులున్నా రైతు సంక్షేమం అందిస్తామని తెలిపారు.రైతుకు భరోసా ఇచ్చే శాశ్వత పరిష్కారం కోసం సీఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తాడిపర్రులో శివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదొక శుభ సందర్భంగా అభివర్ణించారు. గ్రామస్థులంతా కలిసి ప్రధాన శివాలయంతో పాటు మొత్తం 9 ఉపాలయాల్లో 7 ఉపాలయాలు నిర్మించడం, నేడు గ్రామస్థులతో కలిసి ఆలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి అధ్యాత్మిక కార్యక్రమాల వల్ల ఐకమత్యం, భక్తి భావం పెరుగుతుందన్నారు. అంతేగాక మనస్సులు పునీతమవుతాయన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసి ఒకే మాట మీద ఉంటూ ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తద్వారా మహాత్ముడు కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాధించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల వినతి మేరకు రూ.15 లక్షల గోదావరి పుష్కర నిధులతో తాడిపర్రు గ్రామ శివాలయానికి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# విధ్యార్థులు సేవా భావాన్ని పెంపొందించు కోవాలి

**♦ కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి**



వేంపల్లె, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి): విధ్యార్థులు సేవా భావాన్ని పెంపోదించు కోవాలని స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. గురువారం బిఎస్ రమణారెడ్డి జన్మదినం సందర్భంగా స్వచ్ఛంద సేవా సంస్థ భవన నిర్మాణానికి రూ. 25 వేలు నగదు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త సేకరణ, పేద విద్యార్థులకు ఏపిఆర్జేసి పాలిసెట్ పరిక్షలకు ఉచిత శిక్షణ, కోవిడ్ వంటి విపత్తుల పరిస్థితుల్లో స్నేహిత అమృత హస్తం సేవా సంస్థ అధ్యక్షుడు రాజు, తన టీం సభ్యులు విశేష సేవలు అందించేందుకు కృషి చేశారన్నారు. రాజు లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని విధ్యార్థులు సమాజ సేవకు నడుం బిగించాలని ఉద్భోవించారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి సతిమణి విజయ లక్ష్మి, మిత్రుడు గుజ్జుల కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్టుకు సంబంధించిన ఆస్తులను కాపాడాలి

- అఖిలపక్ష నాయకుల డిమాండ్



కడప, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి): కడప నగరం పాత బస్టాండ్ సమీపంలోని యాదాల పిచ్చయ్య చారి ట్రబుల్ ట్రస్టుకు సంబంధించిన భూములను కొంతమంది భూకబ్జాదారుల ఆక్రమించి , కమర్షియల్ కాంప్లెక్స్ గా ఉపయోగిస్తూ ట్రస్టు ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ప్రస్తుత ఆస్తులను కాపాడాలని అఖిలపక్ష నాయకులు బి నారాయణ, సత్తార్, కిషోర్, షఫీ,గుర్రప్ప,సుబ్బరాయుడు,జయవర్ధన్, అంజి లు డిమాండ్ చేశారు.గురువారం కడప నగరంలోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ట్రస్టుకు సంబంధించిన ప్రాపర్టీ సీరియల్ నెంబర్ 2 కడప కడప టౌన్ నాగరాజు పేట సర్వేనెంబర్ 5 లో ఒక ఎకరం ఆరు సెంట్లు భూమి, సర్వే నెంబర్ 6/1 లో 14 సెంట్లు మొత్తం కలిపి ఒక ఎకరం 20 సెంట్లు భూమి కలదని, అయితే ఈ యొక్క భూమిని అమ్మాయిలకు సంబంధించిన పాఠశాలలకు గాని, సామాజిక సేవ కోసం ఉపయోగించాలని ఉన్నప్పటికీ అధికార పార్టీకి సంబంధించిన కొంతమంది నాయకులు పార్టీ యొక్క అండదండలు తీసుకుని కాంప్లెక్స్ నిర్మిస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారని వారు వాపోయారు. ట్రస్టుకు సంబంధించిన దాతలు ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించాలని బైలా లో తీర్మానం చేసినప్పటికీ కడప నగరంలోని అధికార పార్టీ నాయకులు మాత్రం బైలా యొక్క తీర్మానాలను మార్చేసి తమ యొక్క స్వార్ధ లాభ ప్రయోజనాల కోసం ట్రస్ట్ భూములను వాడుకోవడం సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు యొక్క నిబంధనలను పక్కన పెట్టి నిబంధనలకు విరుద్ధంగా బిల్డింగ్ నిర్మాణ పనులు చేస్తారని వారు ప్రశ్నించారు. వెంటనే జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ఎమ్మెల్యే ట్రస్ట్ కి సంబంధించిన భూములను కాపాడాలని, ట్రస్టుకు సంబంధించిన ఆశయాలకు అనుగుణంగా ఆ భూమిని ఉపయోగించాలని లేని యెడల అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవర కృష్ణ,శంకర్, రాజేంద్ర ప్రసాద్, కైపు రామాంజనేయులు, నాగేంద్ర, ఓబయ్య, గోపి,ప్రసన్న కుమార్

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన కళ్యాణ మండపం నిర్మాణానికి

**రెండు లక్షల రూపాయలు ప్రకటించిన కంచి పరమేశ్వర్ రెడ్డి**



ఆత్మకూరు నవంబరు 27 (వుదయం ప్రతినిది): ఆత్మకూరు లోని బైపాస్ రోడ్ లో వెలసి ఉన్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన కళ్యాణ మండపం భూమి పూజ కార్యక్రమానికి విచ్చేసి ముందుగా స్వామి వారి దర్శనం అందుకొని భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని మొదటిగా Rs.2,00,000/- రూపాయలు కళ్యాణ మండపం నిర్మాణం కొరకు ప్రకటించిన శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నిత్యాన్నదాత, శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి . ఈ సందర్భంగా వేద పండితులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదములు అందజేశారు.శ్రీ కంచి పరమేశ్వర రెడ్డి మరియు అక్కడికి విచ్చేసిన భక్తులు అధికక్ సంఖ్యలో విచ్చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదములు అందుకని కళ్యాణ మండపం నిర్మాణం కొరకు విరాళాలు ప్రకటించారు. దానితో ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ ధర్మకర్త వారి యొక్క సంతోషాన్ని వ్యక్తపరిచి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# డిపాడు లో వ్యక్తి పై దాడి

**ఆత్మకూరు వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితుడు**



ఆత్మకూరు రూరల్ చేజర్ల,నవంబర్ 27 (వుదయం ప్రతినిధి): చేజర్ల మండలం బోడిపాడు గ్రామానికి చెందిన నాగిరెడ్డి చెంచురామిరెడ్డి పై అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు బుధవారం దాడి చేసినట్లు చేజర్ల పోలీసులకు ఫిర్యాదు అందింది. నాగిరెడ్డి చెంచురామిరెడ్డి కి చెందిన భూమి సర్వేనెంబర్ 416,1 లో మూడు ఎకరాల 26 సెంట్లు భూమి ఉంది. ఈ భూమిపై ఆత్మకూరు సివిల్ కోర్టులో తాత్కాలిక ఇంజక్షన్ పొంది ఉన్నాడు. అయినప్పటికీ ఆయన తన భూమిలో వ్యవసాయ పనులు చేస్తుండగా బోయిళ్ళ రవీందర్ రెడ్డి మరో ఇద్దరు కలిసి దాడి చేసినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో బాధితుడు చికిత్స పొందుతున్నాడు.

# అల్లాడుపల్లి శ్రీ వీరభద్రస్వామి అన్నదాన కార్యక్రమానికి భారీవిరాళం



చాపాడు, నవంబర్ 27,(వుదయం ప్రతినిధి): చాపాడు మండలం అల్లాడుపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దేవస్థానం వారు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలకు భక్తులు విరాళాలు సమర్పించారు. బుధవారం సూర్య భరణి, కృష్ణ అను ఎన్ ఆర్ ఐ పుణ్య దంపతులు స్వామీవారి అన్నధాన కార్యక్రమానికి 2లక్షల 20వేల రూపాయలు విరాళం చెక్కు ఆలయ చైర్మన్ పెరుగు వీరనారాయణ యాదవ్ మరియు ఆలయ అధికారి శంకర్ బాలాజీలకు అందజేశారు. అన్నధాన కార్యక్రమం మహాపుణ్య కార్యమని భక్తులు ఈలాంటి కార్యక్రమానికి ముందుకు రావాలని కృష్ణ దంపతులు కోరారు. అనంతరం విరాళాలు ఇచ్చిన దాతలకు ఆలయ అధికారులు మరియు చైర్మన్ శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి దర్శనం కల్పించి, ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, అందించి సత్కరించినట్లు చైర్మన్ వీరనారాయణ తెలిపారు.

# కావలియడవల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా 76వ రాజ్యాంగ దినోత్సవం



ఆత్మకూర్ రూరల్ ఏ ఎస్ పేట నవంబర్ 27 వుదయం ఏఎస్ పేట మండలం కావలి యడవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 76వ రాజ్యాంగ దినోత్సవాన్ని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శైలజ అధ్యక్షతన నిర్వహించారు. రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డి. మహేంద్ర నేతృత్వంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించి మెమొంటోస్,మెడల్స్, సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు శైలజ మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు విధేయులై ఉండాలని, విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అలవర్చుకొని చదువుతోపాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనమ్మ, విద్యా కమిటీ చైర్మన్ పాండురంగారావు, గ్రామ పెద్దలు ఏలూరి మాల్యాద్రి నాయుడు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫైలేరియా నైట్ బ్లడ్ సర్వే

పెండ్లిమర్రి, నవంబర్ 27, (వుదయం ప్రతినిధి): మండలంలోని నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొత్త గంగిరెడ్డి పల్లి గ్రామంలో డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు నైట్ బ్లడ్ సర్వే నిర్వహించడం జరిగింది దోమల ద్వారా వచ్చు ఫైలేరియా, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది ఫైలేరియా వ్యాధి నిర్ధారణ కొఱకు రక్త పూత నమూనాలను సేకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రామ ప్రతాప్ ఎమ్ పి హెచ్ ఓ, రవీంద్రనాథ్, వెంకట సుబ్బమ్మ సూపర్ వైజర్స్ వెంకట సుబ్బయ్య, హెల్త్ అసిస్టెంట్ ఫరూక్, తౌఫిక్, శిరీష, మహేశ్వరీ, ఉదయశ్రీ సి హెచ్ ఓ లు శ్రీదేవి, ప్రమీల ఆశాలు పాల్గొన్నారు.



# రాబోయే రోజులు మనవే

- వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్
- ముగిసిన పులివెందుల పర్యటన

**వుదయం, పులివెందుల**

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పులివెందుల పర్యటన ముగిసింది. మూడు రోజుల పాటు సొంత నియోజకవర్గంలో ప్రజా దర్బార్ నిర్వహించడంతో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మూడు రోజుల పాటు వైఎస్సార్ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, శ్రేణులను కలిశారు. కార్యకర్తలు, అభిమానులను కలవడంతో పాటు వాళ్ళ నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. అందరూ ధైర్యంగా ముందుకెళ్ళాలని సూచించారు. పార్టీ నాయకులు, క్యాడర్ ఎవరూ అధైర్య పడవద్దని, రాబోయే రోజులు మనవేనని, అందరూ ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. ఈ మూడు రోజులు పులివెందుల నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్ళినా పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. వైయస్ జగన్‌ను కలిసేందుకు కార్యకర్తలు, ప్రజలు క్యాంప్ కార్యాలయానికి క్యూ కట్టారు. మూడో రోజు బయలుదేరే ముందు కూడా తనకోసం వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు.

# మొక్కజొన్న రైతుల కోసం ప్రత్యేక చర్యలు

**మంత్రి అచ్చెన్నాయుడు**



**వుదయం, అమరావతి :**

మొక్కజొన్న రైతుల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు అంశంపై వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు, ప్రైవేటు సంస్థల ప్రతినిధులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోళ్ల విషయంలో కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా కనీస మద్దతు ధర సేకరణకు ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి వెల్లడించారు. పౌల్ట్రీ, విత్తన, ఫార్మా సంస్థలు కొనుగోలును మరింత వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న సేకరణ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదన సమర్పించామని తెలిపారు. ఈ విడత 1.42 లక్షల హెక్టార్లలో పంట సాగు చేయగా.. 8.18 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు అధికారులు అంచనా వేశారు. ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదు: సుప్రీంకోర్టు చొరబాటుదారులు ఆధార్ కార్డులు సంపాదించడంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా పౌరులు కానివారు ఆధార్ కలిగిఉంటే.. వారికి ఓటు హక్కు కూడా ఇచ్చేయాలా? అని ప్రశ్నించింది. ఓటర్ల జాబితాలకు ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై విచారణలో భాగంగా అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.





# తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో.. టీటీడీ జీఎం సుబ్రహ్మణ్యం అరెస్ట్

**వుదయం, తిరుపతి :**



తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసులో మరో వ్యక్తిని సీబీఐ నేతృత్వంలోని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టుల సంఖ్య 10కి చేరింది. నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లు, వారికి సహకరించిన వ్యాపారులను మాత్రమే ఇప్పటి వరకు అరెస్టు చేసిన సిట్.. తాజాగా తితిదే కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ నేతృత్వంలోని సిట్ ఈ కేసును దర్యాప్తు చేస్తోంది. తిరుపతి రుయా ఆసుపత్రిలో వైద్య పరీక్షల అనంతరం సుబ్రహ్మణ్యంను నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపర్చనున్నట్టు సమాచారం.

# ఇమ్రాన్ ఖాన్ క్షేమం..

- పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు..
- మృతి వార్తలను ఖండించిన జైలు అధికారులు

**ఇస్లామాబాద్ :** పాకిస్థాన్ మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ జైల్లోనే మృతి చెందారంటూ పెద్దఎత్తున ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆ వార్తలను జైలు అధికారులు ఖండించారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నారని, మంచి భోజనం అందిస్తున్నామని ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. రావల్పిండి జైలు అధికారుల ప్రకటన ప్రకారం..'అడియాలా జైలు నుంచి ఇమ్రాన్‌ను తరలించారంటూ వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదు. ఆయన పూర్తిగా ఆరోగ్యంగా ఉన్నారు. వైద్య సహాయం అందుతుంది. ఆయన మృతి చెందారంటూ జరుగుతున్న ప్రచారం నిరాధారమైనవి' అని పేర్కొన్నారు. పాక్ రక్షణ మంత్రి ఖవాజ్ ఆసిఫ్ కూడా ఇదే విషయాన్ని స్పష్టంచేశారు. ఇమ్రాన్ బయట కంటే జైలులో సౌకర్యవంతంగా ఉన్నారన్నారు. ఫైవ్‌స్టార్ హోటళ్లలో కూడా లభించని మంచి ఆహారాన్ని అతడు పొందుతున్నారన్నారు. ఆయనకు జైలులో విలాసవంతమైన సౌకర్యాలను అందిస్తున్నట్లు వెల్లడించారు.

**ఇమ్రాన్ ఖాన్ మరణించినట్లు వార్తలు..**

ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగస్టు నుంచి అడియాలా జైలులో ఉన్నారు. ఇమ్రాన్ జైలులోనే మరణించారంటూ నెట్టింట వదంతులు వచ్చాయి. బలూచిస్థాన్ విదేశాంగ శాఖ దీనిపై ఎక్స్‌లో పెట్టిన పోస్టు ఊహాగానాలను మరింత పెంచింది. పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసీమ్ మునీర్, నిఘా విభాగం ఐఎస్ఐ కలిసి ఆయన్ని హతమార్చినట్లు వార్తలు వస్తున్నాయని ఆ పోస్టులో రాసుకొచ్చింది. పలు మీడియా సంస్థల నుంచి దీనిపై వార్తలు రావడంతో.. ఆయన మద్దతుదారులు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఇమ్రాన్‌ను కలిసేందుకు అనుమతివ్వాలని ఆయన సోదరీమణులతో కలిసి డిమాండ్ చేశారు. ఈ క్రమంలో పోలీసులు తమపై విచక్షణారహితంగా ప్రవర్తించారని ఇమ్రాన్ సోదరీమణులు ఆరోపించారు. మాజీ ప్రధానిని కలిసేందుకు జైలు అధికారులు అనుమతివ్వకపోవడంతో ఆయన మృతి వార్తలు మరింత ఊపందుకున్నాయి. తాజాగా ఈ వార్తలను జైలు అధికారులు ఖండించారు.



# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు మేం వ్యతిరేకం



మొదటి పేజీ తరువాత..

వెనక్కు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు'' అని బొత్స స్పష్టం చేశారు.

**ప్రతిపక్షాన్ని ఎందుకు పిలవలేదు?**

రైతులు గిట్టుబాటు ధరల్లేక అల్లాడిపోతుంటే అసలే మాత్రం పట్టించుకోవటం లేదు. హాస్టళ్లలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న ప్రభుత్వానికి పట్టటంలేదు. ఆస్పత్రులలో సరైన వైద్యం అందటం లేదు. ఇలాంటి వాటి గురించి కూడా చంద్రబాబు పట్టించుకోవటం లేదు. రాజ్యాంగ ఆమోద దినోత్సవానికి ప్రతిపక్షాన్ని ఎందుకు పిలవలేదు?. రాజ్యాంగంలో ప్రతిపక్షాన్ని పిలవవద్దని ఉందా?. ప్రతిపక్షం గురించి పట్టించుకోని ప్రభుత్వానికి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదు. పవన్ కళ్యాణ్ బూతులు మాట్లాడితే ఒప్పా?. ఇంకొకరు మాట్లాడితే తప్పా?. పవన్ కళ్యాణ్ కాకినాడ వెళ్లి రేషన్ బియ్యం గురించి హడావుడి చేశారు. మరి ఆ తర్వాత కూడా బియ్యం అక్రమ రవాణా ఎందుకు ఆగలేదు?. ఒక డీఎస్పీ అవినీతిపరుడుని, పేకాట క్లబ్బులు నడిపిస్తున్నాడని పవన్ చెప్పారు. మరి అదే డీఎస్పీకి అవార్డులు, రివార్డులు ఎలా ఇచ్చారు? అని బొత్స నిలదీశారు.

# వైఎస్ జగన్‌వి మళ్లీ అదే అబద్ధాలు

- రైతులను మభ్యపెట్టాలన్నదే లక్ష్యం
- గత ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి ఇప్పుడు పత్తిత్తు కబుర్లా..?
- రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

**వుదయం, అమరావతి**

గత ఐదేళ్లు వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసి ఇప్పుడు పులివెందలలో పత్తిత్తు కబుర్లు చెబుతూ, అబద్ధాలతో నానా యాగీ చేస్తున్నాడని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి భవిష్యత్తులో తాను పరిమితం కావాల్సిన ప్రాంతమైన పులివెందల పర్యటనలో, అరటి తోటల సందర్శన పేరుతో కూటమి ప్రభుత్వంపైనా, చంద్రబాబు నాయుడుపైనా అవాకులు, చవాకులు మాట్లాడటం సిగ్గుచేటు. ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని ఏమీ చేయడం లేదని నమ్మించేందుకు ఆయన చేసిన ప్రయత్నం అసత్యాల పునాదిపై నిలబడింది. 2009లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత అధికారం కోసం పాదయాత్ర చేసి, అనేక వాగ్దానాలు చేసి మోసం చేసిన జగన్‌రెడ్డి, ఇప్పుడు ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి కూడా మళ్లీ అదే అబద్ధాలతో రైతులను మభ్యపెట్టాలని చూస్తున్నారు. ముఖ్యమంత్రిగా పరిపాలన చేసిన తర్వాత కూడా మళ్లీ అవే పాత పాటలు వల్లే వేయడం ప్రజలను తక్కువగా అంచనా వేయడమే.

టీడీపీ ప్రభుత్వం (2014-19) అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర సహకారం లేకున్నా రైతు రుణమాఫీకి జీవో తీసుకువచ్చింది. రూ. లక్షా 50 వేలు రుణం ఉన్న రైతుకు రూ. 90 వేలు, రూ. లక్ష రుణం ఉన్న రైతుకు రూ. 60 వేలు చొప్పున మూడు విడతలుగా రుణాన్ని రద్దు చేసింది. అయితే, ఎన్నికలకు ముందు రైతులకు చెందాల్సిన చివరి రెండు విడతల రూ. 8,000 కోట్ల డబ్బును విడుదల చేస్తూ జీవో జారీ చేస్తే, ఎన్నికల కోడ్ అడ్డు పెట్టుకొని ఆపేశారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఆ జీవోను రద్దు చేసి, రైతుకు చెందాల్సిన డబ్బును రైతుకు అందకుండా చేసిన వ్యక్తిగా 'రైతు ద్రోహి'గా ముద్రపడిన ఇంకా మార్పు రాలేదు. ముందు ఆ రూ. 8 వేల కోట్ల రూపాయల గురించి క్షమాపణ చెప్పి, అప్పుడు రైతుల గురించి మాట్లాడాలని మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

వ్యవసాయానికి నీరే ప్రాణాధారం. గోదావరి, కృష్ణా బేసిన్ జిల్లాలకు ఉన్న సౌలభ్యం రాయలసీమకు, ప్రకాశం జిల్లాకు లేదనే విషయం జగన్ రెడ్డికి తెలియదా... 2014-19 మధ్య చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం రూ. 63 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను చేపట్టి, 23 ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసింది. కానీ, జగన్ హయాంలో ఒక్క ఎకరాకు కూడా నీటి వసతి కల్పించిన దాఖలాలు లేవు. కనీసం ఒక్క ప్రాజెక్టుపై కూడా సమీక్ష చేయలేదు, తట్ట మట్టి తీయలేదు. అన్నమయ్య డ్యామ్, పులిచింతల, గుండకమ్మ డ్యామ్‌లు కొట్టుకుపోతుంటే కనీస నిర్వహణ (గ్రీస్ పెట్టడం వంటివి) కూడా చేయకుండా వదిలేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరితాళ్లు బిగించింది జగన్ రెడ్డి కాదా? జగన్ హయాంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేశారు. నాణ్యమైన వంగడాలు ఉత్పత్తి చేయలేదు. తన పార్టీ ప్రజాప్రతినిధులు



పెట్టిన పత్తి విత్తనాల కంపెనీలు మోసపూరిత విత్తనాలు ఇచ్చి పంట నష్టపోతే, తప్పుడు రిపోర్ట్ ఇప్పించిన వ్యక్తి జగన్ రెడ్డి. దేశంలో అగ్రగామిగా ఉన్న బిందు తుంపర సేద్యాన్ని (తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణం) అటకెక్కించారు. ధాన్యం సేకరణ అనేది జగన్ పాలనలో 'పెద్ద డ్రామా', 'ప్రహసనం'. చిరిగిపోయిన గోనెసంచుల్లో ధాన్యం కొనుగోలు చేసి, రూ. 1,660 గ్రేడ్-1 ధరకు బదులు, దళారులు రూ. 1,000 నుంచి రూ. 1,500కి కొనుగోలు చేశారు. ఈ దళారుల ఇళ్లల్లో ధాన్యం పోగేసి, ఆర్బీకేల ద్వారా డబ్బులు నేరుగా దళారుల చేతిలో వేశారు. ధాన్యం సేకరణకు ఖర్చుపెట్టామన్న రూ. 80 వేల కోట్లలో సుమారు రూ. 20 వేల కోట్లు వైసీపీ నాయకులు (ద్వారంపూడి, కొడాలి నాని, కారుమూరి వంటివారు) దోచుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. ధాన్యం సేకరణ డబ్బులు రెండు నుంచి నాలుగు నెలలు ఆలస్యం చేసి, చివర్లో రూ. 1,674 కోట్లు ఆరు నెలలైనా ఇవ్వకుండానే ఎగొట్టాడు.

# రైతన్నా మేమున్నాం..

**మొదటి పేజీ తరువాత..**

పంట నష్టపోయిన రైతులకు పరిహారం తదితర కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న మేలును వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం రైతన్నల కోసం ఇప్పటివరకు ఏం చేసింది, భవిష్యత్ లో చేయనుందో తెలిపేలా సీఎం రాసిన లేఖను కరపత్రాల రూపంలో పంపిణీ చేశారు. అన్నదాతల సంక్షేమం కోసం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ క్రమంలో ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులున్నా రైతు సంక్షేమం అందిస్తామని తెలిపారు.రైతుకు భరోసా ఇచ్చే శాశ్వత పరిష్కారం కోసం సీఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి రైతు కుటుంబం అభివృద్ధి చెందడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

అనంతరం మంత్రి కందుల దుర్గేష్ తాడిపర్రులో శివాలయం ప్రారంభోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదొక శుభ సందర్భంగా అభివర్ణించారు. గ్రామస్థులంతా కలిసి ప్రధాన శివాలయంతో పాటు మొత్తం 9 ఉపాలయాల్లో 7 ఉపాలయాలు నిర్మించడం, నేడు గ్రామస్థులతో కలిసి ఆలయం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఇలాంటి అధ్యాత్మిక కార్యక్రమాల వల్ల ఐకమత్యం, భక్తి భావం పెరుగుతుందన్నారు. అంతేగాక మనస్సులు పునీతమవుతాయన్నారు. గ్రామంలోని ప్రజలందరూ కలిసి ఒకే మాట మీద ఉంటూ ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామంలో నిర్వహిస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. తద్వారా మహాత్ముడు కలలుకన్న గ్రామ స్వరాజ్యం సాధించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల వినతి మేరకు రూ.15 లక్షల గోదావరి పుష్కర నిధులతో తాడిపర్రు గ్రామ శివాలయానికి అప్రోచ్ రోడ్డు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.






# యూరియా కోసం రైతులు ఆందోళన

**ఓజిలి, వుదయం ప్రతినిధి:**

ప్రభుత్వం రైతులకు పంపిణీ చేసే యూరియాను వ్యవసాయ శాఖ సక్రమంగా పంపిణీ చేయడం లేదని రైతులు ఆందోళన చేపట్టిన సంఘటన తిరుపతి జిల్లా ఓజిలి మండలం కర్రబల్లవోలు సచివాలయం పరిధిలో గురువారం చోటుచేసుకుంది. రైతుల సమాచారం మేరకు భోజిలి మండలం కరబల్లవోలు సచివాలయం పరిధిలో గురువారం రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈ క్రమంలో గ్రామంలోని కొంతమంది భూస్వాములకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ శాఖ అధికారులు పరపతితో యూరియాను అదనంగా పంపిణీ చేసినట్లు రైతులు ఆరోపించారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ అధికారులు ప్రశ్నిస్తే మండల వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు యూరియా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నట్లు రైతులు తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వివాదాస్పద నిర్ణయాలతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా పంపిణీలో భూస్వాములకు ఓ రకంగా చిన్న సన్నకారు రైతులకు మరో రకంగా వ్యవసాయ శాఖ అధికారులు పంపిణీ చేయడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై వ్యవసాయ శాఖ సహాయ అధికారిని వివరణ కోరగా మండల వ్యవసాయ శాఖ అధికారి ఆదేశాల మేరకు యూరియా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూస్వాములకు యూరియా పంపిణీ చేసే విషయమై సమాధానం దాటవేస్తూ రైతులపై ఆక్రోషం వెలిబుచ్చారని రైతులు వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చిన్న సన్నకారు రైతులకు యూరియా పంపిణీలో పారదర్శకత పాటించాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ నిందితులకు సుప్రీంలో ఊరట

**మొదటి పేజీ తరువాత..**



రద్దు చేస్తూ, ఈ నెల 26లోపు లొంగిపోవాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి ఆదేశాలు వెలువడేంత వరకు నిందితులు లొంగిపోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తూ, హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో విచారణ వేగవంతం అవుతుందని తెలిపారు. ఈ కేసులో 400 మంది సాక్షులు ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, ప్రాసిక్యూషన్ ఎంతమంది సాక్షులను చూపినా, విచారణ క్రమంలో ఆ జాబితా సగానికి తగ్గిపోవచ్చని అభిప్రాయపడ్డారు. "వారిని కస్టడీలో ఉంచడం ద్వారా ఏ ప్రయోజనం సాధిస్తారు? నిందితుల్లో ఒకరు సీనియర్ ఆఫీసర్. ఒకవేళ వాళ్లు సాక్షులను ప్రభావితం చేస్తారని భావిస్తే, మేము కొన్ని షరతులు విధిస్తాం" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్లపై పది రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్రప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈలోగా పిటిషనర్లకు లొంగుబాటు నుంచి మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. అయితే, ట్రయల్ కోర్టు విధించిన షరతులు యథాతథంగా వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును తాము తప్పుపట్టడం లేదని, కేవలం మధ్యంతర రక్షణ మాత్రమే కల్పిస్తున్నామని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు.

# అంది వచ్చిన అవకాశాలతో అభివృద్ధి దిశగా దివ్యాంగులు

**కలెక్టర్ చడలవాడ నాగరాణి**

**భీమవరం, ఉదయం ప్రతినిధి :**

దివ్యాంగులు అవకాశాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందుకు రావాలని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి తెలిపారు. డిసెంబర్ 3న జరగనున్న అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా, జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో డిఎన్ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో గురువారం పారా క్రీడల పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ అవగాహన నడకను ప్రారంభించి, బధిర విద్యార్థులతో కలిసి ముందుకు సాగారు. అనంతరం క్రికెట్ ఆడుతూ విద్యార్థులను ప్రోత్సహించారు. బ్యాటింగ్, బౌలింగ్ చేసారు. నాగరాణి మాట్లాడుతూ దివ్యాంగులు ఏ రంగంలోనైనా తక్కువతనంగా భావించకూడదన్నారు. మీరు ఇతరుల కంటే ఎక్కువ సామర్థ్యం కలిగివుంటారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాల ద్వారా దివ్యాంగుల అభివృద్ధికి సహాయం చేస్తున్నాయని తెలిపారు. పారా క్రీడల లక్ష్యం దివ్యాంగుల హక్కులు, శ్రేయస్సును ప్రచారం చేయడం, సమాజంలో సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడం కాగా పోటీలలో బ్యాడ్మింటన్ సింగిల్స్, డబుల్స్, క్రికెట్, 100 మీటర్ల పరుగు, షాట్ పుట్ ఉన్నాయి. వివిధ బధిర పాఠశాలల నుండి సుమారు 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎం.మోహన్ దాస్, డిఎన్ఆర్ కళాశాల విసీ గోకరాజు పాండురంగరాజు, సెక్రటరీ గాదిరాజు సత్యనారాయణ, రామకృష్ణంరాజు, పిడి బి.వి నరసింహారాజు, పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.



# ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలి

- ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా
- సైబర్ మోసాలపై జేఎంజే కళాశాలలో అవగాహన సదస్సు



**వుదయం, తెనాలి :**

ఆధునిక యుగంలో డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగం పెరగడంతోపాటు సైబర్ నేరాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రతి విద్యార్థి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని గుంటూరు జిల్లా ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా సూచించారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు, విద్యార్థుల్లో సైబర్ భద్రతపై అవగాహన పెంపొందించే కార్యక్రమం భాగంగా గురువారం తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేఎంజే కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు జిల్లా ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా విద్యార్థులను ఉద్దేశించి కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా మాట్లాడుతూ.. విద్యార్థుల వంటి యువతరం ఎక్కువగా సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీలు, డిజిటల్ సేవలకు ఆధారపడుతున్నందున, సైబర్ మోసాల బారిన పడే అవకాశం అధికంగా ఉందని తెలిపారు. సోషల్ మీడియా అకౌంట్లు హ్యాక్ కాకుండా ఉండేందుకు బలమైన పాస్‌వర్డ్స్, ఓటీపీలను పంచుకోకపోవడం, సందేహాస్పద లింకులు క్లిక్ చేయకపోవడం వంటి చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అలాగే, ఇటీవలి కాలంలో విస్తృతంగా జరుగుతున్న ఫైనాన్షియల్ ఫ్రాడ్స్ – ఫోన్ పెయ్/గూగుల్ పే స్కామ్‌లు, ఫేక్ కస్టమర్ కేర్ నంబర్లు, ఫిషింగ్ లింకులు వంటి వాటి గురించి సమగ్రంగా వివరిస్తూ, వాటిని గుర్తించే మార్గాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు, యువత ఎప్పుడైనా ఇలా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా లేదా 1930 నెంబర్‌కు కాల్ చేసి తక్షణమే ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అత్యవసరం అని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటే ఇలాంటి నేరాలను గణనీయంగా తగ్గించగలమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐటీ కోర్ హెడ్ కానిస్టేబుల్ కిషోర్, జేఎంజే కళాశాల డా. పి. శాంతా, ప్రిన్సిపాల్, డా. సిస్టర్ రోజీ, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక వర్గం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైల్వే స్టేషన్ అభివృద్ధికీ కృషి చేస్తా

- తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి
- శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు సమీక్ష



**వుదయం, శ్రీకాళహస్తి**

శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్‌లో రూ.50 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి గురువారం పరిశీలించారు. స్టేషన్‌లో మొదటి దశలో జరుగుతున్న పనుల పురోగతిని ఆయన తనిఖీ చేశారు. పాత ఎల్‌సీ గేట్ నెం. 28 వద్ద అండర్‌పాస్ మూసివేయడంతో అక్కడ అండర్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరగా, వారి అభ్యర్థనను రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. స్టేషన్‌లో తాగునీటి వసతి, సైన్‌బోర్డులు, ఇతర మౌలిక వసతులపై ఎంపీ ప్రత్యేకంగా ఆరాతీశారు. తాగునీరు సక్రమంగా అందుబాటులో ఉండేలా చూడాలని, స్టేషన్‌లో సైన్‌బోర్డులు సరిగా లేవని గమనించి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తి ఆలయ ఈఓతో మాట్లాడిన ఎంపీ, రైల్వే స్టేషన్‌లో ఉన్న సమాచార కేంద్రంలో భక్తులకు 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఆలయ సేవలకు సంబంధించిన వివరాలను రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక డిజిటల్ బోర్డు ద్వారా ప్రదర్శించేలా వెంటనే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ ద్వారా గతంలో నడుస్తున్న గుంటూరు-తిరుపతి ప్యాసింజర్, గూడూరు-తిరుపతి ప్యాసింజర్, చెన్నై-రేణిగుంట-నెల్లూరు మెమూ ప్యాసింజర్ వంటి రైళ్లు కోవిడ్ అనంతరం నిలిపివేశారని స్థానిక నాయకులు, ప్రయాణికులు ఎంపీకి విన్నవించారు. ప్రస్తుతం రేణిగుంట-గూడూరు, గూడూరు-రేణిగుంట ప్యాసింజర్ రైళ్లు మాత్రమే నడుస్తున్నందున నిలిపివేసిన ప్యాసింజర్ రైళ్ల పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకోవాలని వారు కోరారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ మొదటి దశ అభివృద్ధి పనులు మే 26 నాటికి పూర్తికానున్నాయని స్టేషన్ మాస్టర్ ఎంపీకి తెలిపారు. శ్రీకాళహస్తి రైల్వే స్టేషన్ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.